TIGHT BINDING BOOK

సరస్వతీగ్రంథమండలి అనుబంధమాలిక

సంపాదకుడు: శ్రీ శివశంకరశాస్త్రి

౪


విదురుని యుపదేశములు

అడ్డేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచేఁ
ప్రకటితము: రాజమహేంద్రవరము

దీని వెల
౧-౦-౦

విదురునియుపదేశములు

శ్రీ కేతవరపు వేంకటశాస్త్రి



సరస్వతీగ్రంథమండలి
రాజమహేంద్రవరము

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
1 St Edition—1924

ఉపోద్ఘాతము.

శ్రీమహాభారతమున సుప్రసిద్ధిఁ గాంచినమహావీరులలో విదురుఁ డొక్కఁడని చెప్పవలసి యున్నది. అతఁడు బాహుబలమున భీష్మునికెన యగును; వింట ద్రోణాచార్యునకీడగును, ధర్మగుణమున ధర్మరాజున కద్ది యగును; దైవభక్తిఁ బ్రహ్లాదాదులకు తుల యగును; జ్ఞానమున వ్యాసాదిఋషులకు సాటి యగును. ఇట్టియసాధారణగుణముల కతఁడాధారుఁ డనుటకు సందియ మింతయును లేదు. మఱియు నతఁడు సాధుస్వభావము గలవాఁడు, న్యాయమార్గమునం దాసక్తి గలవాఁడు, సత్యప్రియుఁడు, పెద్దలయెడ నధికాదరము గలవాఁడు; ధర్మనిర్ణయముచేయునెడ మోమోట మింతయును లేక పలుకువాఁడు; మిక్కిలిదూరాలోచనపరుఁడు. పరులకు హితము నుపదేశించుపట్టున జంకునుగొంకును లేనివాఁడు.

పైని చెప్పఁబడినయుత్తమగుణములు విదురునిచరిత్రము నందంతటను నెలకొని యున్నవి. ఆయుత్తమునిచరిత్రము సామాన్యముగా నందఱకును నాదర్శప్రాయ మన్న నతిశయోక్తి కాదు. పంచమవేద మని ప్రసిద్ధి గాంచినభారతమునం దీ మహామహునిచరిత్ర మచ్చటచ్చట వర్ణింపఁబడుటచే నంతయు నొక్కమాఱు చదువుకొని యానందించుభాగ్యము మనకు లేక పోయినది. చదువరుల కట్టిసౌలభ్యము గల్గించుటకై నే నావిదురునిచరిత్రమును నాబుద్ధి కలవడినంతవఱకు నిటఁ బొందుపఱుచు చున్నాను.

మొదటి ప్రకరణము.

విదురునిజననము

భారతవంశవర్ధనుఁడగువ్యాసునియంశమువలన విదురుఁడు జన్మించెను. ధృతరాష్ట్రపాండురాజులవలె నితఁడును వ్యాసమహర్షికుమారుఁడు. ఇతఁడు దాసియం దుద్భవించినను దక్కినరాజకుమారులవలె నాహారవిహారములందు సమాదరింపఁబడు చుండెను. భీష్మాదికులవృద్ధులును, సత్యవతి మొదలగుసంతఃపురస్త్రీలును విదురుని నధికప్రేమతోఁ జూచి పోషించు చుండిరి. చిన్నతనమునుండియు నితనిసద్గుణములు దక్కినవారిమానసముల నాకర్షించు చుండెను. ఇతఁడు కులవృద్ధులయొద్దను, దనసహోదరులగుధృతరాష్ట్రపాండురాజులయొద్దను, మిక్కిలివినయముతోను, భక్తితోను వర్తించి వారిని గౌరవించి వారివలన గౌరవ మందు చుండెను. ఇతఁడు ధృతరాష్ట్రపాండురాజులకంటెఁ జిన్న యయ్యు, బుద్ధియందును, సుగుణములందును జ్యేష్ఠుఁడై కులవృద్ధుఁడయినభీష్మునకుఁగూడఁ గార్యాలోచనముఁ జెప్పుచుండెను. భీష్ముఁడుఁగూడ సర్వకార్యములందు నితనియాలోచనమును గైకొను చుండెను. భీష్మునివంటిమహనీయుఁడుఁ గూడ గార్యములపట్ల విదురునితో నాలోచించు చుండునని చెప్పుటవలననే యితని మహాత్మ్యము లోకమునకు వెల్లడి కాక మానదు. చిన్నవాఁడయ్యును విదురుఁ డింతటియుత్తమపురుషుఁడని యాశ్చర్యపడ నవసరము లేదు. ఇతఁడు కేవలము యమధర్మరాజు.

ఆధర్మరాజే శాపవశమున భూమిలో శూద్రస్త్రీయం దుద యించెను. అట్టిధర్మావతార మగుట విదురుం డంతటిగుణ వంతుఁ డయ్యెను. యమధర్మరా యట్లుభూమిపై నవతరిం పుట కేమికారణమో యిటఁ గొంచెము వివరించెదను.

మాండవ్యుఁడు యముని శపించుట

పూర్వము మాండవ్యుఁ డనుబ్రహ్మర్షి గలఁడు. అతఁడు సదాచారసంపన్నుఁ డయి మిక్కిలివాసి గాంచెను. అతఁడు తీర్థయాత్రాపరుఁ డయి శ్రమయనక శీతాతపములను వెను దీయక భూవలయంబునఁ గలసకలతీర్థములను సేవించి మిక్కిలి పుణ్య మార్జించికొనెను. పిమ్మట నతఁడు సర్వసంగములను బరి త్యజించి యొకానొకనగరమునకుఁ గొంతదూరమం దున్న యడవిలోఁ బ్రవేశించి యచ్చట నొకయాశ్రమమును గల్పిం చి కొనెను. పిమ్మట నతఁడు తనయాశ్రమద్వారంబున నున్న వృక్షమూలమునఁ గూర్చుండి యూర్ధ్వబాహుఁ డై మౌన వ్రత మవలంబించి తపము సేయ నారంభించెను.

ఇట్లుండ నొకనాఁడు కొందఱుదొంగలు రాజుగారిధన మపహరించి పలాయితు లగు చుండిరి. రాజభటులు జరిగిన ప్రమాదమును వెంటనే తెలిసికొని దొంగలజాడ నరయు చులుదెసలఁ గలయ వెదకి తుద కాదొంగలను వెంబడించిరి. ఆతస్కరులు తమ్ము వెనుకొని వచ్చు చున్నరాజభటులను గాంచిభయభ్రాంతు లయి తమ్ము రక్షించికొనునుపాయాం తరము గానక యమ్మాండవ్యునియాశ్రమమును బ్రవేశించి

యుందుదాఁగొనిరి. అంత రాజభటు లట్లు వచ్చి తప మొన ర్చుచున్న యమ్మునిం గాంచి "మునీంద్రా! ధన మపహరించి దొంగలు నీవైపునకుఁ బర్వెత్తుకొని వచ్చిరి. వా రెటుపో యిరో తెల్పు" మని యడిగిరి. అమ్ముని మౌనవ్రతుఁ డగు టచే వారికిఁ బ్రత్యుత్తర మీయక యెప్పటియట్లు తప మా చరించు చుండెను. రాజభటు లతని సరకుగొనక యాశ్రమ మును బ్రవేశించి ధనముతోఁగూడ దొంగలను బట్టుకొని మునిచెంతకు వచ్చి ఓహో! ఈముని కపటవేషధారి. వీఁడు దొంగలకెల్ల మొనగాఁడు. ధనముతోఁగూడ దొంగలను నిజయాశ్రమమున దాఁచి యేమియు నెఱుఁగనట్లు తపముఁ జేయుచున్నాఁడు. వీనినిగూడ బంధించి కొనిపోవుద మని తమలోఁదా రాలోచించికొని నీతివిహీను లై యమ్మునిచ్చు లతోఁబాటు మునీంద్రునిఁగూడ బంధించి,కొనివచ్చి రాజున కప్పగించిరి. రాజాదొంగలను వెంటనే చంపించి యితఁడును తపోవేషంబున నున్నదొంగయే యని భావించి మాండవ్యుని పురమువెలుపల శూలారోపణము చేయించెను.

అట్లు రాజుచే సపకృతుఁ డయ్యును, మాండవ్యుఁడు మన స్సున నతిశాంతుఁ డయి శూలబాధను సహించి యెప్పటి యట్లు తపము చేసికొను చుండెను. అతఁడు నిరాహారి యయ్యు బహుకాలము జీవించెను. శరీరదుఃఖమును దలం పక దృఢమనస్కుఁ డై నిర్మలాత్మతోఁ దప మొనరించు నమ్మునీంద్రునితపస్సునకు మెచ్చి మహర్షులు కొందఱు

పక్షిరూపములతో రాత్రిసమయమున వచ్చి "మునిశ్రేష్ఠా యిట్టి మహాతపశ్శాలి వగు నీకీ దుఃఖము గల్గించినవా రెవ్వ?" రని యడిగిన వారికి మాండవ్యుఁ డిట్లనియెను.

ఎఱిఁగియెఱిఁగి నన్నడుగఁగ నేల మీరు
సుఖము దుఃఖంబు ప్రాప్తించుకో నరుండు
తగిలి తనకర్మవశమునఁ దనకుఁదాన
కర్త గా కన్యులకు నేమి కారణంబు?

"మునీంద్రులారా! సర్వము దెలిసియు మీ రీవిషయము నన్నడుగనేల? మానవుఁడు తనకర్మను లోఁబడి సుఖమును గాని దుఃఖమును గాని పొందుటలోఁ దానే కర్త యగును. అతఁడు కాని పరు లెవ్వరు నందులకు హేతువు గా" రని పలికెను.

మునులతో నామాండవ్యుఁడు పలికినవాక్యములను నన్నగరరక్షకభటులు విని పోయి రాజునకు విన్నవించిరి. రాజు తనతప్పును వెంటనే గ్రహించి పర్వుపర్వున వచ్చి శూలప్రోతుఁ డయ్యు నిశ్చలమనస్సుతోఁ దప మొనర్చు చున్న మాండవ్యునిఁ గాంచి నమస్కరించి యజ్ఞానవశమున నే నొనర్చినయపరాధమును క్షమించి నాయెడఁ బ్రసన్నుఁడవు క"మ్మని ప్రార్థించెను. మునియు నతనియెడఁ గరుణించెను. రాజు శూలమునుండి మునిని దొలఁగింప యత్నించెను. కాని యాశూల మతనినుండి యూడి రాదయ్యెను. అంతట

రాజు దానిని మెల్లఁగాఁ దునియించి యూడదీయించెను. కాని తత్కంఠపార్శ్వమున నొకతునుక మిగిలిపోయెను. దానిని దీయ నెవ్వరికిని శక్తి లేక పోయెను. శూలపుఁదునుక శరీరమున నుండుటం జేసి యమ్ముని యణిమాండవ్యుఁ డని పిలువఁబడియెను. పిమ్మట నమ్ముని విముక్తుఁ డయి ఘోర తపంబుఁ జేసి మహామహిమను సంపాదించికొని లోకము లందుఁ దిరుగుచు నొకనాఁడు యమలోకమున కరిగి "దండధరా! నీవు సర్వమును దెలిసినవాఁడవు. నేను దారుణ దండనమునకుఁ బాల్పడితిని. అట్లగుటకు నే నేమిదుష్కృత మొనర్చితినో చెప్పుము. నేను బ్రాహ్మణుఁడను. తపశ్శాలిని. నే నట్టిదండనమునకుఁ దగుదునా?" యని పలుకు మాండవ్యునకు యముఁ డి ట్లనెను. "మునీంద్రా! నీవు చిన్నతనమునఁ దూనీఁగలను బట్టికొని కొఱ్ఱులఁ బెట్టి బాధించితివి. తత్ఫలము నీ విప్పు డనుభవింపవలసి వచ్చినది. హింసాపరు లగుమానవులు దుఃఖము లొందకుండ నుండఁగలరా?" అని పలికినయమునిఁ జూచి మాండవ్యుఁ డతికుపితుఁడై "ఓయీ! ఏమను చున్నావు? నేను జిన్నతనమునఁ బాప మొనర్చితి ననియా? అది సరి కాదు. పుట్టినది మొదలుకొని పదినాల్గువత్సరములదనుకఁ బురుషుఁడు బాలుఁ డనిపించికొనును. అట్టివాఁ డెద్ది చేసినను బాపములను బొరయఁడు. వాని కొఱు లెగ్గు చేసినేని పాతకు లగుదురు. ఇది ధర్మశాస్త్రమర్యాద. ఇట్లుండఁ దెలియక బ్రా

హ్మణుఁడ నగునాకుఁ దగనిదండమును విధింపఁజేసి నాయెడ నపరాధి వయితివి. కావునఁ దత్ఫల మిప్పు డందుము. నీ వీవైభవమును విడిచి భూతలమున శూద్రస్త్రీయందు జనింపు" మని శపించెను. ఆశాపమువలననే ధర్మరాజు విదురుఁడై జన్మించెను. కావుననే విదురుఁ డుత్తమోత్తముఁ డయి ధర్మాధర్మపరిశీలననిపుణుఁ డయి లోకమున మిక్కిలి వాసి గాంచెను.

విదురుఁడు ధృతరాష్ట్రపాండురాజులతోఁ గూడి చిన్నతనమంతయును బుచ్చెను. అతఁడు యౌవనవంతుఁ డయ్యును విషయసుఖవిముఖుఁడై బ్రహ్మచారి యై వర్తించెను. అతఁ డన్నికార్యములందును భీష్మునకుఁ దోడ్పడుచుఁ గారవమంత్రి యని పేరొందెను. ఏకార్య మైనను భీష్ముఁడు విదురునితో నాలోచింపకుండఁ జేయ లేదు. ఈమహానుభావుఁడు వయస్సునఁ బాండునికంటెఁ జిన్నవాఁ డయ్యును గురుకులవృద్ధు లగుభీష్మాదులతో సమముగా గౌరవింపఁబడుచుండెను. పాండుఁడు దిగ్విజయ మొనర్చి తెచ్చిన ధనంబులు ధృతరాష్ట్రు ననుమతి వడసి భీష్మునకును, సత్యవతికిని, దల్లులకు నిచ్చుచున్నట్లు విదురునకుఁ గూడ నిచ్చుచుండె నని భారతమువలనఁ దెలియుచున్నది.

విదురుఁడు దూరదృష్టి గలవాఁడు. హితము నుపదేశించు నెడ జంకు లేనివాఁడు. ధృతరాష్ట్రునకు గాంధారీదేవియందు దుర్యోధనుఁ డుదయించెను. ఆసమయమునఁ బెక్కుదు'

ర్నిమిత్తంబులు పొడమెను. పుత్త్రాభ్యుదయసంతోషముచే ధృతరాష్ట్రుఁ డుప్పొంగుచుండ విదురుఁడు భీష్మాదులతో నతని సమీపించి " సోదరా ఈపుత్త్రజననమున కానందించుచుంటివి. కాని యిది యానందింపఁదగినసమయముకాదు. ఈపిల్లవాఁడు పుట్టినసమయమునఁ బెక్కు లుత్పాతములు పొడమినవి.

సునసదుర్యోధనుజన్మం
బునఁ బెక్కులు దుర్నిమిత్తములు పుట్టె జగ
జ్జనసంక్షయజననం బగు
నని పలికెద రెఱుకగలమహాత్ములు వానిన్

కులమునకు నఖిలలోకం
బులకు నపాయంబు సేయు పురుషాధము ని
మ్ముల దూషించి విడఁగఁ బుము
కులమును రక్షింపు మిటుగ కురుకులనాథా!

" కావున నిప్పుడు దుర్యోధనును దూషించి విడిచిపుచ్చుము. అంతమాత్రమున నీకు నష్టములేదు. ఇంకను నీకు నూఱుగురుపుత్త్రులు సంపూర్తిగాఁ బెరుఁగుచున్నవారు. ఇతఁడు లేనంతమాత్రమునఁ గొఱంత రాదు. నాచెప్పినట్లు నడతువేని కులంబును, దేశంబును, బ్రజలను, రక్షించినవాఁడ వగుదువు" అని యుపదేశించెను.

పుత్త్రవ్యామోహముచేతధృతరాష్ట్రుఁడు పుత్త్రుని విడిచిపెట్ట లేకపోయినను విదురుఁడుమాత్రము తనవిధాయక

మొదటిప్రకరణము

కృత్యము నెఱవేర్పక పోలేదు. పుత్త్రజననోత్సాహభరితుఁ డగుమహారాజుతో నట్లు నిర్భయముగా లోకక్షేమార్థి యై పుత్త్రత్యాగమునుగుఱించి విదురుఁ డొనర్చినహితోపదేశ మే యతనిదూరదర్శిత్వమును గర్తవ్యానురక్తిని బ్రజారక్షణాసక్తిని, వెల్లడి చేయుచున్నది.

మొదల నప్రియ మయ్యును తుద హితంబు
పథ్య మగుపల్కు ప్రియములఁగు బలిమినైనఁ
బలుకఁ దలయు మోమోటకు నులుకనట్టి
వాఁడు ప్రభుసహాయుండు భూవల్లభునకు

ఈపద్యమునందు జెప్పఁబడినయుత్తమగుణము విదురుని యందు నెలకొని యున్న దనుటకు సందియములేదు. హితోపదేశమునందును దూరదృష్టియందును గార్యాలోచనమునందును రాజభక్తియందును న్యాయాన్యాయపరిశీలనమందును ధృతరాష్ట్రునకు విదురునివంటిమంత్రి వేఱొకఁడు లేఁడు. విదురునివంటిమంత్రిసత్తముఁడు గల్గినందులకుఁ దగినఫలమును ధృతరాష్ట్రుఁ డనుభవింపలేక తనవంశనాశ మొనర్చుకొనెను. అదిధృతరాష్ట్రునిలోపమే. అంధుని యందున్నదివ్వెవలె పుత్త్రవ్యామోహాంధుఁ డగుధృతరాష్ట్రునిచెంత విదురునిబుద్ధియు, నాలోచనమును వ్యర్థము లయ్యెను.

రెండవప్రకరణము.

విదురునికిఁబాండవులందుఁగల్గినయాదరము

లోకములో ధర్మాత్ములు సాధుశీలురు నగునుత్తమపురుషులు తమకన్నులయెదుట సధర్మ ముప్పతిల్లినను, క్రూరకార్యము లాచరింపఁబడినను జూచి సహింపలేరు. సహింపలేకపోవుటయే కాదు; అధర్మపరులను, క్రూరులను జూచి వారు ద్వేషించి వారిని దమచెంతకైనను జేరనీయరు. ఆ దుష్టులతో వారు శత్రుభావమును వహించి సాధుపక్షావలంబులయి వర్తింతురు. ఇది యుత్తమపురుషస్వభావము. ఆలోచింప, విదురుఁడట్టియుత్తమపురుషుఁడనుటకు సందియము లేదు. పాండవధార్తరాష్ట్రులు విదురునకు సమానులయినను బాండవులసద్గుణము లతనిచిత్తము నాకర్షించినట్లు దుర్యోధనాదులగుణము లాకర్షింపలేకపోయినవి. ధార్తరాష్ట్రులందు హేయభావమును, బాండవులందు సమాదరమును, విదురునకుఁ గల్గుటకుఁ గారణము వారివారిదుర్గుణసద్గుణములే కాని వేఱు కాదు. ఇది తెలియక విదురుఁడు పాండవపక్షపాతి యనుచుందురు. ఆపక్షపాతము సద్గుణజన్యము కాని స్వభావజన్యము కాదు.

పాండురాజుమరణానంతరమునఁ గుంతీదేవి ధర్మజభీమార్జుననకులసహదేవులతోఁ గూడ హస్తినాపురికి వచ్చెను. అట్లు వచ్చినపాండుకుమారులను జూచి భీష్మవిదురాదులే కాక పురప్రజ లందఱును మిక్కిలియానందించిరి. ఆపిల్లలు

మిగులసుందరులై దేవతాకుమారులను మించు తేజమున నొప్పుచుండిరి. తాదృశసౌందర్యదివ్యతేజములకు దోడు ధర్మరాజాదులకు వినయసౌజన్యాదు లలవడి యుండుటచే వారు సులభముగానే లోకుల చిత్తముల నాకర్షించికొనఁ గల్గిరి. సింగపుఁగొదమలభంగి వర్తించునాపాండుకుమారులను జూడఁగా ధార్తరాష్ట్రుల కసూయయు దక్కినవారికి సమాదరమును గల్గెను. ఇట్లుండ సుచరిత్రపురుషుఁడైన విదురునికిఁ బాండవులందు సమాదరము గల్గుట వింత కాదు. పాండవులు దివ్యతేజోవిలసితు లగుటచేతనే విదురాదులకుఁ బ్రేమాస్పదు లైరి. అప్పటికిఁ బితృవిహీను లగుబాలకు లగుటచే వారియందు మఱింత ప్రేమ ముదయించుట కవకాశము గల్గెను. అదిగాక వారిసద్గుణపుంజములవలన నాప్రేమ మఱింత వర్ధిల్లెను. పాండవులసుగుణములు లోకులచిత్తములవలెనే విదురునిచిత్తమునుగూడ నాకర్షించి యుండును. పాండవులు తమసత్ప్రవర్తనముచే విదురునిఁ దమవంక కాకర్షించికొనుచుండ సుయోధనాదులు తమదుష్ప్రవర్తనముచే నాతని దమకు విముఖుని గావించికొనిరి. పాండవులు దివ్యమూర్తులై యున్నను, పితృహీను లై యున్నను, వారివలె దుర్యోధనాదులుగూడ సద్గుణవంతు లై వర్తించినచో సహజముగ విదురునిచిత్త మిరువాగులవారియందును సమభావము గల్గి యుండు ననుటకు సందియ ముండదు; కాని దుర్యోధనాదులు పాండవులను సత్ప్రవర్తనముచే జయింపవలె నని

సహింపక కపటముచేతను గాంభీర్యముచేతను జయింపఁ బ్రయత్నించిరి. అందుచే విదురునకు దుర్యోధనాదులందు ద్వేషబుద్ధి ప్రబలము కాఁ జొచ్చెను.

పాండవధార్తరాష్ట్రులు కొంతకాలము కలిసిమెలసి వర్తించిరి. ఆయుధవిద్యల నభ్యసించిరి. అశ్వాదివాహనారోహణనిపుణు లైరి. ప్రవర్తనమందును విద్యాభ్యాసమునందును పాండవులు ధార్తరాష్ట్రులనుమించి ప్రజలమెప్పును బడయుచుండిరి. అది దుర్యోధనాదులకు మిగులఁగష్ట మనిపించెను. దుర్యోధనునియసూయానలము క్రమక్రమముగాఁ బ్రజ్వరిల్లెను. అది పాండవులనాశనముతోఁ గాని చల్లారునట్లు లేదు. అందుచే దుర్యోధనుఁడు రహస్యముగా తండ్రితో నాలోచించి యతనికి నచ్చఁజెప్పి ముందుముందు పాండవులవలనఁ దమకు సంభవించునాపదలను వర్ణించి పాండవులు హస్తిపురి విడిచి వారణావతమునకుఁ బోయి నివసించునట్లాజ్ఞాపింపఁ బ్రార్థించెను. దానికి ధృతరాష్ట్రుఁ డతికష్టమున నంగీకరించి పాండవులను వారణావతమునకుఁ బంపెను. ఈలోపున దుర్యోధనుఁడు పురోచనుఁడనువానితో నాలోచించి పాండవులు నివసింప లక్కయిల్లును నిర్మింపఁ జేసెను. సమయము చూచి పాండవులతోఁగూడ లక్కయిల్లు దహించి చంపుమని యతని కాజ్ఞాపించెను. పాండవులసద్గుణములను జూచి సహింపలేక దుర్యోధనుఁడు చేసినదుస్తంత్ర మిది. ఈరహస్యమును విదురుఁ డెట్లో తెలిసికొని పాండవు

లు వారణావతమునకు బోవుచున్న సమయమున వారిని వెంబడించి కొంతదూరము మరిగి ధర్మరాజును జూచి యిట్లనెను.

ఎల్లకార్యగతుల నెఱుఁగుము ధైర్యము
నెఱుఁగఁ జెప్ప దలయు నెఱిఁగినాఁడ
పనియు లేక యెఱ్ఱఁ బండినకుంపటి
పీఁకుచు పోలె నెఱుఁగ నగ్నిభయము

అని చెప్పుటచే ధర్మరాజాదులు జాగరూకులై యాపాయమును దప్పించుకొనఁగల్గిరి. విదురుఁడు రహస్యమును బాండవులకు తెలియఁజేయనిచో వారు లక్కయింట్లలో దగ్ధులై యుండుట మొదలవలసినవారే. విదురుఁడు ధృతరాష్ట్రుని తమ్ముఁడు గనుకనే సాధుశీలురగు పాండవులకు దుష్టాత్ము లగు దుర్యోధనాదులవలన గల్గునాపదలను జూచి సహింపలేక తద్రహస్యమును వారి కెఱింగించెను. విదురునిచే నిట్లు చేయఁబడిన యతని యుత్తమస్వభావమే కాని బంధుత్వము కాదు. సాధుస్వభావము గలవారు పాండవేతరు లయినను విదురుఁడు వారి ప్రాణరక్షణమునకు బద్ధకంకణుఁ డగువాఁడే కాని యూరకుండువాఁడు కాఁడని చెప్పవలసియున్నది.

భీష్మాదికురువృద్ధులు నిజముగాఁ బాండవులు లక్కయిండ్లలో దగ్ధులైరని నమ్మి మిక్కిలి దుఃఖించి వారికి బారలౌకికక్రియ లొనర్చిరి. పాండవులకుశలగమనము నెఱిఁగి విదురుఁడు లోలోన సంతసించుచు నూరకుండె కాని యెవ్వరికిని జెప్ప లేదు. ఆవిషయమును భీష్మునకై

నను దెలియఁజేసినట్లు గన్పట్టదు. ఒకవేళ తా నాపాండ వులకుశలవార్త తెలియఁజేసిన నది క్రమముగా దుర్యోధ నాదులకర్ణపథమునఁ బడక మాన దనియు సుయోధనుఁడు విఫలప్రయత్నుఁ డగుటంజేసి మిక్కిలి కుపితుఁ డయి పాం డవులఁజాడ లెట్లయిన నరసి వారిని సంహరింపక మానఁ డనియు విదురుఁ డెఱుఁగును. అందుచేత తద్వార్తవాండవ హితు లగువారిచెవినైనఁ బడకుండునట్లు చేసి యున్నాఁడు. ఈయంశమే పాండవులందు విదురునికిఁ గలయవ్యాజకృపా రసమును వెల్లడించు చున్నది.

మూఁడవప్రకరణము

పాండుపుత్త్రులు ద్రౌపదీస్వయంవరమునఁ దమభుజబలమును బ్రకటించి బయలుపడిరి. ధృతరాష్ట్రాదులు పక్కనలోను లందఱుఁ బాండవులు బ్రదికి యున్నందులకుఁ బరమానంద భరితు లయిరి. పాండవులు సజీవులై యుండుటయే కాక ద్రౌపదీదేవితోఁగూడఁ గీర్తికాంతను జేకొనుట గన్నులారాఁ గాంచినప్పుడు దుర్యోధనుఁడు పొందినదుఃఖమునకుఁ బారము లేదు. పాండవులశ్రేయస్సు దుర్యోధనుని హృదయమునకు శల్యతుల్యమై యనుక్షణమును బాధింపఁ దొడఁగెను. దుర్యోధనుఁడు రారాజయినను విదురునికి భయపడుచుండు వాఁడు. విదురుఁడు ధృతరాష్ట్రునిచెంత నున్నపుడు తనయాటలు సాగవని తెలిసికొని సుయోధనుఁ డట్టిసమయము నకుఁ బ్రతీక్షించుచుండెను. ఈయంశము దుర్యోధనుఁడు

చెప్పినమాటలవలనఁ దెలియవచ్చు చున్నది. "ఓజనకా! విదురుఁడు పాండవపక్షపాతి. ఎల్లప్పుడు నతఁడు వారిహితము నే కోరు చుండును. నీవు మూఢబుద్ధితో నావిదురుని వచనములనే పాటింతువు. ఆవిదురుఁడే మా కాప్తమిత్రుండు అందువలన మన కనేకానర్థములు సంభవించు చున్నవి. మఱియును,

[illegible] [illegible]
నీయుద్దెస యునికిఁ జేసి నేరము గలిగెన్,
మాయిష్టం బెఱిఁగి నడఁగ
నీయుం, [illegible] మిన్నది [illegible] లకున్

"అనేకరాత్రములు దెప్పుడును విదురుఁడు మిమ్మెడఁ బాయక యుండుటచే మాయభిప్రాయంబు నీ కెఱిఁగింప నవకాశ మొకప్పుడును లభించినది కాదు. దైవవశమున నిన్నిదినములకు మా కట్టిసమయము లభించిన" దని సంతసించెను. ఈవిషయ మాలోచింప విదురుఁడు దుర్యోధనాదులకుఁ బ్రక్కలోనిబల్లెమువలె బాధించు చున్నట్లు తెలియవచ్చు చున్నది. కౌరవులదుర్న్యయసముద్రమునకు విదురుఁడు చెలియలికట్ట యని చెప్పవలసియున్నది. ఎప్పటికప్పుడు విదురుఁడు దుర్యోధనాదుల దుష్కార్యముల కడ్డుపడక యుండిన వా రింతకింకను హెచ్చిపోవుదు రనుటకు సందియము లేదు.

ధర్మమును న్యాయమును, హితమును నుపదేశించునెడ భీష్మద్రోణులకంటె నితఁ డుత్కృష్టుఁ డని చెప్పవలసియున్న

ది. ఇతనివలె నిర్భయముగా నిస్సందేహముగా హితోపదే
శముఁ జేయువా రరుదు. పాండవులు ద్రౌపదిని వివాహ
మై పాంచాలదేశమునం దున్నప్పుడు వారిని హస్తిపురికిఁ
గొనివచ్చుటయా, మానుటయా, యని యాలోచించుసమ
యమున భీష్మద్రోణులు తగువిధమునఁ జెప్పి యూరకుండిరి.
ఆసమయమున విదురుఁడు ధృతరాష్ట్రున కిట్లు బోధించెను.

విదురునిహితోపదేశము

మహారాజా! భీష్మద్రోణులు ధర్మార్థములు చక్కఁగఁ
దెలిసినవారు. తథ్యవాదులు వయోవృద్ధులు, మధ్యస్థులు,
నిర్మలమనస్కులు. వారు నీ కేది బోధించినారో నీవు దానినే
యొనర్చుట ధర్మము. ఆలోచింప నీకు వారలకంటె హితు
లెవ్వరును లేరు. దుర్యోధనుఁడును వానిసహచరు లగుకర్ణ
శకునిదుశ్శాసనులును మిక్కిలిబాలురు. ఇది ధర్మ మనియు
నిది యధర్మ మనియు వారి కేమిదెలియును? అట్టివారిమా
టలు నమ్మి నీవు వర్తించుట తగదు. కావునఁ బాండురాజ
కుమారులను వేగముగా రప్పించి వారి కర్ధరాజ్యము నిచ్చి
గౌరవించుట ధర్మము. పాండవులు దమంత తామె దేవత
లకును దుర్జయులు. ఆపై శాత్రవగర్వనిర్వాపకుఁడు ద్రుపద
రాజు వారికిఁ జుట్ట మయ్యెను. వారిబావమఱఁది యగుధృ
ష్టద్యుమ్నుఁడు వారివలెనే నిరుపమానపరాక్రమశాలి ఇం
తే కాక వారికి బలరాముఁడును, గృష్ణుఁడును సాత్యకియు
నాప్తమిత్రులు. హిత మువదేశించుమంత్రులు. ఇంతియ

కాని పాండవులకు దైవపౌరుషములు రెండును గలవు. ఆరాజసుతులు నీకు దుర్యోధనాదులకంటెను నెక్కుడు భక్తులు నీ కెప్పుడును విధేయులై వర్తించువారు, మహాధీరులు. అప్పాండుపుత్త్రులు నీపుత్త్రులు గారా? వారిని దూరస్థులను జేయుట నీకుం దగునా?

ఆహవభూమిలోనం బరమార్థము పార్థుండు వైరివాహినీ
వ్యూహము చిచ్చురేఁగ మధువైరి మహానుభావుఁ డెక్క మహోగ్రునరంగ ను
త్సాహము సేయ నెన్న లఘుసాహసు లల్పబలుల్ నిరు
త్సాహులు ద్రోహులై యెదిరి తత్తరపాటున నెట్లు వాఁగ వచ్చెదరో!

ఆయుధపాణియై యతఁడు యుద్ధరంగమున నొద్దికఁ బోరులఁ గుల్కనా
గాయములొత్తఁ బార్థయుగాంతకృతాంతయుఁ బోలు భీముఁడే
వాయువెగుండు దుస్సహగదాహవలీలఁ జెలంగుమన్న వా
రాయలు లెక్కయే తృణకణంబులె నిర్జరరాజు లోకమునన్.

మహారాజా? యుద్ధభూమియందు పార్థుండు నిజముగా శత్రుసంహారము జేయఁ దలంచినయెడల దేవేంద్రుండైనను వచ్చి యతని మార్కొనలేఁడు. అట్టివి చెప్పవలసి యుండఁగా నల్పబలులు నధములు సాహసహీనులు నిరుత్సాహులు నగుదుర్యోధనాదు లార్జునుని నెదురించి చత్తురో చంపుదురో యోజింపుమా! అర్జునునకు గ్రజుఁడగు భీముఁడు దృఢబాహువు. యుద్ధములందుఁ బార్థుని మించినవాఁడు. పదివేలయేనుఁగులబలము గలవాఁడు. యుగాంతయమున కీడువచ్చువాఁడు. అట్టిభీమార్జునులకు బాహుబలంబున నకులసహ

దేవు లెంతమాత్రమును దీసిపోవువారు కారు. వారట్టివారి కిని దుర్జయులు. రణాంగణమున వారు దేవతలకేనవచ్చువా రు. భీమార్జుననకులసహదేవు లెట్లు వశ్యులో యట్లే ధర్మ రాజునకుధర్మమును ధైర్యమును, సత్యమును, కృపయు, ననునీనాల్గుగుణంబులును వశ్యము లయి యొప్పు చుండును. ఆధ ర్మరాజు వైభవ మే మన వచ్చును? అతని లోకములం దిసాక్ష్య మగున దే దైన నుండునా? ఆమహాత్ముల బలపరాం క్రమంబు లెల్లవారికి దృష్టపూర్వంబులు. అట్టివారితోఁ గల హించునవివేకు లుందురా? ఆయుత్తములు నీపుణ్యావశంబున జననీసమేతముగా లక్కయింట్లలోఁ బడి మ్రిందకుండఁ దప్పి పోయినారు. వా రిప్పుడు సజీవు లయి యుండుటచే లోకాప వాదము గొంత నశింప వచ్చును. అయినను గుటిలాత్ముఁ డగుపురోచనుఁ డమ్మహానీయులయెడ మహాపరాధము గావిం చి నీకుదుర్యశఃపంకము గల్గించినాఁడు. ఆయపకీర్తిపంకమును బాండవానుగ్రహ మనుజలంబులఁ గడిగికొనుము. అంతకం టె నీకును త్తమమార్గములేదు. దుర్యోధనుఁ డొనరించునప రాధమువలనమహీప్రజకుఁ దప్పక ముప్పు వాటిల్లు నని యిది వఱకే చెప్పియున్నాను. అది నీవు చెవిని బెట్టితివి. కావున నీవిప్పు డయిన నావచనము లిమ్ముగ విని పాండవు ల రప్పించి యర్ధరాజ్యం బిచ్చి యాదరింపు మని నిర్భయ ముగా నుపదేశించెను.

ఇట్లు విదురుఁ డొనర్చినదీర్ఘోపన్యాసంబు విని ధృతరా

ష్ట్రుఁడు సంతుష్టుఁడై మర్యాదనాదులు పలుమారు పని నిర్బంధించు చున్నను వారిమాటలను సరకుగొనక సభ్యుల సమక్షమునఁ బాండవుల కర్ధరాజ్య మిచ్చుటకు నిశ్చయించె ను. పుత్త్రవ్యామోహవశుఁడయి పెడదారిని బట్టినధృతరా ష్ట్రుని యుక్తిమార్గమునఁ బెట్టిన దావిదురునియుపదేశమే యనుటకు సందియము లేదు.

అనంతరము ధృతరాష్ట్రుఁడు ద్రుపదునిపురంబున నున్న పాండవులను దోడ్కొని వచ్చుటకు యత్నించెను. కాని యది యతనికి సులభముగాఁ దోఁప లేదు. పాండవులచిత్తంబు లెట్లుపెట్టున్నవో యతని కేమి తెలియును? తనపంపున వార్త విని పాండవులు కుపితులై తొంటియపకారంబుల నుద్ఘాటించి తిరస్కరించినచో ధృతరాష్ట్రుని కంతకంటెఁ బరాభవ ముండదుగదా? మఱియు నాపన్నులయిన పాండ వులను జేరఁదీసి పిల్ల నిచ్చి మహైశ్వర్యాదియోగపెతులఁ గావిం చినద్రుపదుఁడు తనసందేశమును నిరసించి పంపివేయు నేమో యన్నసందియ మూరాజేంద్రుని బాధింప సమకట్టెను. కావున నట్టిసమయమునఁ బాండవులను గొనివచ్చుట కరుగు వాఁడు మహాబుద్ధిమంతుఁడై కార్యజ్ఞుఁడై యుక్తాయుక్త వివేకి యై యుండ వలయును. అట్టివాఁడు కౌరవసభలో విదు రునికంటె నితరుఁడెవ్వఁడుగలఁడు? అందుచే ధృతరాష్ట్రుఁడు పాండవులకు వేఱువేఱ రత్నభూషణాంబరాదులను బహుమా నముగా నిచ్చిశీఘ్రముగా వారిని గొని తేరవిదురుని బంపెను.

మహామతిమంతుఁ డగువిదురుఁడు ద్రుపదుపురంబున కరిగి ద్రుపదరాజును శ్రీకృష్ణసహితు లగుపాండవులనుజూచి ధృతరాష్ట్రుఁడు పంపినకానుక లర్పించి వారిచేతఁ బ్రతిపూజితుఁ డయి పాండవులు వినుచుండ ద్రుపదరాజుతో నిట్లనెను. "ద్రుపదరాజా! నీ వున్నతవంశసంభూతుఁడవు, ధర్మశీలుఁడవు, మహానుభావుఁడవు. అట్టినీతోడిచుట్టరికము మిక్కిలి శ్లాఘనీయ మైనది. మిగులననుమోప మైనది. ఇట్టిదితమకురువంశమునకు సంభవించుటచే ధృతరాష్ట్రుఁడును, భీష్మాదికురువృద్ధులును, ద్రోణాదిగురుజనంబును, మిక్కిలిసంతోషించు చున్నవారు. అత్యుదారస్వభావు లగుపాండవులును ౧* మహాపతివ్రత యగువారితల్లియు మమ్ము నెడఁబాసి పోవుటచే హస్తిపురవాసుల మగుమే మందఱమును మిక్కిలి దుఃఖించు చుంటిమి. ౨ ఇప్పుడు నీయల్లు రగుపాండుపుత్త్రులను జూచి యానందింపఁ గురుకులేశ్వరుఁడు మొదలగుబంధువర్గమును, దక్కినపౌరులును మిక్కిలివేఁడుకపడు చున్నారు.

౧. అభిజాతుండవు ధర్మశీలుఁడవు నీయందైనసంబంధము
దభిరమ్యం బనుపమ మిష్ట మని సౌహార్దమునన్ జాహ్నవీ
ప్రభవుండున్ ధృతరాష్ట్రుఁడుం గృపుఁడుఁ గుంభప్రోద్భవుండును యశో
విభవాలంకృత సంతసంబు వడి వర్ణింపం దమ్మ లిష్టంబునన్.

౨. తల్లియుఁ బుత్త్రు లేవురు నుదారమతుల్ తమయొద్ద బాసినన్
దల్లడ మొంది యందఱును దద్దయు దుఃఖితచిత్తులైరి నీ
యల్లురఁ బాండుపుత్త్రులఁ బ్రియంబునఁ జూడఁగఁ గోరు చున్నవా
రెల్లజనంబులుం గురుకులేశ్వరుఁ డాదిగ బంధువర్గమున్.

"కావున సద్గుణపూజితు లగుపాండవులను గురువంశమునకు మణిదీపమువంటికోడలిని, బరమపతివ్రత యగు కుంతీదేవిని హస్తినాపురమునకుఁ గొనిరా వలయు నని ధృతరాష్ట్రమహారాజు నన్నంపినాఁడు. నీ వాజ్ఞాపించినఁ గాని వీరు వచ్చుటకు రాఁ జాలరు. దయయుంచి వీరిని బంపు" మని పలికెను. ఇట్లు విదురుఁడు యుక్తాయుక్తముగను వినయోపేతముగను సంభాషించి ద్రుపదరాజును సంతుష్టునిఁ గావించి కుంతీపాండవులమనంబులలోని కళంకంబుఁ దొలంచి వారి నానందమగ్నుల నొసగించెను. ఈసృశోష్ట్రగుణవచనాద నాథాశేయుని కోర్కె నెవ్వరు త్రోసివేయఁ గలరు?

విదురునివచనములు విని ద్రుపదుఁడు సంతసించి "ఓ గుణశాలీ! నీవచనముల కానందించితిని. ఘనుఁడు మాననీయుఁ డగుధృతరాష్ట్రమహారాజు పంపఁగా నుత్తమమునుపాటించు చునుసి నీకార్యభారము వహించి రాఁగా నీపాండవుల కిష్టసిద్ధి గలుగుట కాటంక మేమి? శ్రీకృష్ణుఁడును, నేనును నిరంతరమును శుభములను సమకూర్చ సమకట్టి యుండ వీరి కాపద లెట్లు సంభవించును? నీవును, ధృతరాష్ట్రుఁడును, భీష్ముఁడును, వాసుదేవుఁడును దేనిని హిత మని తలంతురో యది యె నాకును బ్రియము. పాండవులను దప్పక తీసికొని పొ" మ్మని పలికెను. మహానుభావుఁ డగువిదురుఁడు పాండవులహితము గోరుచుండ నెవ్వ రేమి చేయఁ గలరు? పాండవుల కిట నపాయము సంభవించు నని శంకింపఁ బని లే

డని కృష్ణుఁడు పలికెను. కురుముఖ్యు లగుభీష్మవిదురధృత రాష్ట్రాదు లుండ మా కేమియు దొసంగు వొసంగ నేరదని ధర్మరాజు వచించెను. సర్వజనాదరణపాత్రుఁడును, ధర్మ వర్తనుఁడును నగువిదురుఁడు తమ కాదరువుగా నుండఁబట్టి యే పాండవులు మగుడ హస్తిపురికి రా నుద్యమించిరి. కాని వేఱొక రెవ్వరు పిలువవచ్చినచోఁ బాండవు లంతనిర్భయము గాఁ గరినగరమున కరుగఁ జాల రని చెప్పవలసి యున్నది.

పాండవులు ద్రుపదునసుమతి వడసి విదురుని బురస్క-రించికొని హస్తినాపురంబుఁ బ్రవేశించిరి. ధృతరాష్ట్రుఁడు నుఁ దక్కినవారును బాండవుల నెదుర్కొని యాదరించి గౌరవించిరి. పురజను లందఱును వారిని దీవించిరి. పాండవులును గులవృద్ధు లగుభీష్మాదులకు నమస్కరించి దీవన లందిరి. పాండవులును గౌరవులును దొంటివిధంబునఁ బరస్పరము గలిసి వినోదములఁ బ్రొద్దులు పుచ్చుచుండిరి. అనంతర మొకనాఁడు ధృతరాష్ట్రుఁడు భీష్మవిదురాదులును, దుర్యోధనాదులును జూచుచుండ ధర్మరాజున కర్ధరాజ్య మిచ్చి యాదరించెను. పాండవులు మరల నిట్టిసమున్నతస్థితికి వచ్చుటకుఁ గారణము విదురుఁడే యని నొక్కి వక్కా-ణింపవలసి యున్నది. విదురుఁ డట్లు నిర్భయముగా ధర్మ యుక్తముగా ధృతరాష్ట్రునికి బోధింపనియెడల నతఁడు పాండవులను రప్పించుటయు, రాజ్యమిచ్చి యాదరించుట యుఁ బొసఁగి యుండదు. మహానుభావుఁ డగువిదురుఁడు

పాండవులను లాక్షాగృహమునుండి తొలఁగించి రక్షించుట యేకాక వారి నిట్టిమహోన్నతదశకుఁ గూడ దెచ్చియున్నాఁడు. అప్పుఁ డనఁగా నిట్టివాఁడేకదా!

నాల్గవప్రకరణము

పాండవులు ధృతరాష్ట్రుననుగ్రహమున నర్ధరాజ్యంబు వడసి భీష్మవిదురాదులయనుమతిఁ జెంది ఖాండవప్రస్థమును రాజధానిగాఁ జేసికొని రాజ్యపరిపాలనం బొనరించుచుండిరి. అది మొదలు పాండవులయభ్యుదయ మత్యున్నతి వహించెను. విశ్వకర్మ యింద్రప్రస్థనగరంబును నిర్మించి పాండవుల కిచ్చెను. మయుఁడు లోకపాలురసభలను మించినసభామందిరమును నిర్మించెను. నారదోపదేశంబున ధర్మరాజు రాజసూయం బొనరించెను. భీమాదులు నలుదిక్కుల జయించి రాజులవలన ధనరాసులను, రత్నరాసులను గొని వచ్చి యింద్రప్రస్థమును నిండించిరి. రాజసూయముతో ధర్మరాజు కీర్తియే కాక ధనసంపదలు గూడ మిన్ను ముట్టెను. ఇప్పు డతఁడు భూలోకవాసులచేతనే కాక సురలోకవాసులచేతఁ గూడ మెప్పు వడయుచుండెను.

పాండవులమహావైభవమును గాంచి దుర్యోధనుఁడు మచ్చరపడి కర్ణాదులతో నాలోచించి కపటద్యూతమునఁ బాండవలక్ష్మిని హరింప నిశ్చయించికొనెను. అనంతర మతఁడు ధృతరాష్ట్రునితో దనకష్టసుఖములు చెప్పికొని ధర్మరాజుతో సుహృద్ద్యూతము నాడ ననుజ్ఞ వేఁడెను. కాని

యతఁ డందుల కంగీకరింపఁ డయ్యెను. తనయభిలషితమునకు సమ్మతింపనిచో మేను దొఱఁగెద నని సుయోధనుఁడు తండ్రితో ఖండితముగాఁ జెప్పఁగా నతఁ డుపాయాంతరంబు గానక కుమారునియిష్టమున కనుమతించి యొకనాఁడు రహస్యముగా విదురునిఁ బిలిపించి శకునిదుర్యోధనులయభిప్రాయం బెఱిఁగింప నతఁడు విస్మితుఁడై రాజున కిట్లనియెను.

విదురుఁడు [illegible] ధృతరాష్ట్రునితోఁ జెప్పుట.

"మహారాజా! మీయాలోచనమునకు నేను మిక్కిలి దుఃఖించు చున్నాను. కలిద్వాపరములసంధికాల మగుటచే నీసమయ మఖిలప్రజాక్షయకర మని పెద్ద లందురు. అందులకుఁ దగినసన్నాహములే మీ రొనర్చు చున్నట్లున్నవి. రాజేంద్రా! జూద మెట్టిశాంతచిత్తులకుఁగూడఁ గలహాభివృద్ధి నొందింపక మానదు. నీ వీజూదమునకు సమ్మతించుట నీసుతులకును బాండుసుతులకును వైరము పుట్టింప సమ్మతించుటయే. ఇది యంతమాత్రమును దగదు. ఇట్టిదుష్కార్యమునకు నే నంగీకరింపఁ జాలను. నీవు నాహితవచనములు విని శకునిదుర్యోధనులదుర్వ్యవసాయము మాన్పి కురువంశము నుద్ధరింపుము" అని హితము నుపదేశించెను. ధృతరాష్ట్రుఁ డది వినక యింద్రప్రస్థమున కరిగి ధర్మరాజును దోడ్తెమ్మని పలుక రాజమూర్తిత్వమునకు విచారించుచు నాసమాచారము భీష్మునితోఁ జెప్పి యాదుప్ర

యత్నమునుండి దుర్యోధనాదులను మరలింప యత్నింపం దొడంగెను.

సామాన్యముగా హితులు తమమిత్రులు తమబోధనలను విననప్పుడు మరలమరలఁ జెప్పిన వారి కెక్కడఁ గోపము వచ్చునో యని యూరకుందురు. విదురుఁ డట్టివాఁడు కాఁడు. ఎవ్వరికిఁ గోపము వచ్చిన నెవ్వరు దన్ను నిదించిన సతఁడు మాటిమాటికిని హిత ముపదేశించుచునే యుండును, కాని వెనుదీయువాఁడు కాఁడు.

ధృతరాష్ట్రుఁడు తనహితవచనములను బెడచెవిని బెట్టి ధర్మరాజాదులను దోడ్కొని రమ్మని విదురునితో ననఁగా నతఁ డెప్పుడును మిగులవిషణ్ణహృదయుఁ డై "అయ్యా! మాయాద్యూతము వలదు, వలదు! నీనిని మానుట యుభయపక్షములకు శ్రేయస్కరము. నామాట వినుఁడు, నామాట వినుఁ!" డని మఱిమఱి ధృతరాష్ట్రున కుపదేశించెను. అప్పటికి నతఁడు తనవచనములుబెడచెవిని బెట్టఁగా విదురుఁడు మిక్కిలివిచారించి తనలో "ఓహో! ఈదుర్వ్యవసాయము దాఁటరానిది. కురువంశమున కేదో గొప్ప చేట్టును సమకూర్ప దైవము నిశ్చయించి కొన్న ట్టున్నది. ఇట్టిదానిని దప్పింప నునకశక్య" మనితలపోసి పోయెను నాజ్ఞ ననుగమించెను.

అనంతరము ధర్మరాజాదులు హస్తిపురి కరుదెంచి ధృతరాష్ట్రునకును, భీష్మాదికురువృద్ధులకును నమస్కరించి ధృత

రాష్ట్రుఁడు కట్టించిననూతనసభాభవనమును వీక్షించి సంత సించిరి. దుర్యోధనుఁడు తమతో నందు జూదమాడవలయు నని కోరఁగా ధర్మరాజు మొదట నిరాకరించియుఁ దుద కంగీకరించెను. ఆదివ్యమందిరమున ధృతరాష్ట్రవిదురభీష్మా దులయెదుటనే ధర్మరాజు శకునితో జూదమాడ నారం భించెను. శకుని తనమాయాప్రభావమున ధర్మరా జొడ్డిన వానినెల్లను గెలుచుచుండెను. ధర్మరా జోడిపోవుచుం డెను. అది చూచి విదురుఁడు ధృతరాష్ట్రుని సమీపించి రహస్యముగా నిట్లనియెను.

విదురుఁడు జూదము నివారింపు మని ధృతరాష్ట్రుని గోరుట

"మహారాజా! దుర్యోధనుఁడు నీచాత్ముఁడు. వీఁడు నక్క యలతోఁగూడ నుద్భవిల్లెను. వీఁడు పుట్టినప్పుడు పెక్కు దుర్నిమిత్తంబులు పొడమెను. ఇతనివలనఁ గురుకులమున కాపద సంభవించు నని నేను మొదటినుండియుఁ జెప్పుచునే యున్నాను. కాని నీవు నామాటలను వినవైతివి. మనకురు వంశము లోకములో మిక్కిలివాసిగాంచినది. మహాభిషుఁడు, భీమసేనుఁడు, ప్రతీపుఁడు, శంతనుఁడు మొదలగుమహామహు లుదయించుటచే నీకుల మతిపవిత్రమై మహోన్నతిఁ గాంచి నది. అట్టిదానికిఁ బాపకళంకి మాపాదించుట తగదు. ఇది నఁడు చెప్పుడు నది పాప దూషితము కాలేదు. పాలసంద్ర మునవలె నతినిర్మల మగుకురుకులమున కిక్కాలమున దుర్యో ధనునిమూలమున దుష్కీర్తికళంకము సంభవించుచుండఁ

జూచి మనవంటివా రూరకుండుట తగదు. ఒక్కనికారణం బున కులము దూషితం బగునేని వానిని దొలఁగించి కులం బు రక్షించుట ధర్మ మని పెద్దలందురు. తమకులమును రక్షించుకొనుటకే కాదా యాదవవృష్ణివీరులు శ్రీకృష్ణుని నియోగించి కంసునిఁ జంపించిరి? దానివలన వారివంశము నిష్కళంక మై యొప్పుచున్నది. నీవుగూడ నిప్పట్టున న ట్లొనరించుటయే యుక్తము. అర్జునుఁడు ధర్మవిదుఁడు. నీ వాజ్ఞాపించినచో సత్యుఁడు విచారదూరుఁ డగుసుయోధనుని సమయింపఁ గలఁడు. దానంజేసి నీకులము సుఖింపఁ గలదు. నీప్రజలుగూడ నిర్భయులై సుఖింపఁ గలరు. కావున నట్లు చేయుము. ఈవిరోధమును మాన్పింపుము.

మానవనాథ యర్జునుఁడు ధర్మవిదుండు నీ
శాసనమున నిగ్రహించు విచారదూరు సుయోధనున్
భూతలేశ్వర చేసి నీకులమున్ మహిం బ్రియయుక్తిగా
నాతఁ డిచ్చు సుఖంబుఁ బొందక యింత నిగ్రహ మేటికన్ ?

“మానవేశ్వరా! ఈసుయోధనుఁడు మానవాధముఁడు, గుణహీనుఁడు. వానిని బహిష్కరించి ధర్మమార్గమునఁ గౌ రవవంశమును పాలింపుము. మహాప్రతాపవంతులును, సద్గు ణవంతులును నగుపాండవులు నిన్నుఁ గొల్చుచుండ నీ రాజ్యము నేలుము. ఇదినీకు మిక్కిలిపథ్యము. ఒకనక్కనిచ్చి సింహములను బుచ్చుకొన నెవ్వఁడైనను సందేహింతురా? అట్టి నీచాత్ముఁ డగుసుయోధనుని బహిష్కరించి మహా

మహాబలగు పాండవులను జేకొన వెనుదీయుట యేల? ఇంత కును బాండవులు నీకుం బరులు కారుగదా? నామాట విని కులమును రక్షింపుము.

‘‘ఇమ్ముల వ్యాఘ్రమున్ గుహవిహారము [illegible] చేసి [illegible]
గ్యమ్మునం గౌరవాన్వయము గావుము పాండుతనూజుల [illegible]
పస్సంగదం [illegible] పక్షమును [illegible]
హమ్ముల [illegible] యిట్లు [illegible] ।

‘‘సోదరా! నీకుమారుడు దురాలోచనము చేసినాడు. యుక్తాయుక్త కార్యము తెలియడు. పుష్పఫలభరితములును సుందరములును, సత్యాసన్నములు నగు [illegible] మాలి బాగులకై పెరుగుచు మన్నయుండగా కాపాడినట్లె నీకుమారుడు తుచ్ఛ మగుధనమును కాపించి యుక్తాయాన మగు కురుకులమును నశింపజేయు చున్నాడు. ఇట్టి నిన్నుపేక్షింపం జనదు. అధికదర్పము గల బలిష్ఠములగు చెట్లెల్ల గాలి నధిపోవునట్లె నీకుమారుడు మహాబలాఢ్యులగు పాండవులతో సర్పించి విరోధించు చున్నాడు.

‘‘అధికదర్పయుత మగు బలోద్ధతు
నాగరికముతో [illegible] సేయం
గాలి దరి పృథ్వీశ్వర గుణబలాఢ్యులతో
సేసి పోదు విగ్రహము కౌరవా.

‘‘నీ వించుకయైన నాలస్య మొనర్పక యీదుర్యోధను ను వారింపుము? అని పలు తెలుగుల హితము నుపదేశించెను. రాజు విన్నను వినకున్నను సంతోషింపక యుండగాను [illegible]

యుక్తముగాను, సంతోషహర్షోపేతముగాను మాటలాడువాఁడు విదురుఁడు ఒక్కఁడే యొక్కఁడు దేవుఁడు గలఁడు?

తననీతివచనములు విని ధృతరాష్ట్రుఁడు మిన్నకుండుటఁ జూచి విదురుఁడు మిక్కిలి సంతాపించుచు దుర్యోధనునిఁ గాంచి యిట్లు పల్కెను. "ఓరీ! దుర్యోధనా! నీవు పాపమతి వయి న్యాయమార్గమును విడిచి శకునిచే మాయాద్యూత మాడించి భరతవంశాలంకారు లగుపాండుకుమారుల రాజ్యలక్ష్మిని హరించుచున్నావు. ఇట్లు దుర్నీతిపరుఁడ వయి రాజ్య మపహరించిన జనులు నిన్ను ఛీ యని నిందింపరా?

.. న్యాయ [illegible]
మాయాద్యూతమునఁ [illegible]
[illegible] యము [illegible] వేయుల
[illegible] యత్నాయి [illegible] యము కల్,

మఱియుఁ బాండవులు మిక్కిలి ధైర్యవంతులు, శత్రువులను మడియింపఁ జాలినశౌర్యబలము గలవారు. సింహపరాక్రమవంతులగు నప్పాండవులతో నకారణముగా విరోధించి గర్వాతిశయంబున వారిని బరాజితులఁ గావించితివి. ఇట్టి బలవద్విరోధము నీకుఁ దగదు. ఇది నీ కెంతమాత్రమును శ్రేయస్కరముగాదు., అని యింకను గొంకును లేకుండ హితము బోధించెను.

నీటిబిందువులు తప్తతైలంబునకువలె నవ్విదురునినీతివచనములు సుయోధనుకోపానలంబున కుద్దీపనంబులు కాఁ గా

నతఁ డోర్వఁజాలక నానావిధముల విదురుని నిందించెను. ఉత్సంగతలమునఁ గూర్చుండఁ బెట్టుకొన్న క్రూరసర్పమువలెఁ గుడిచిన చోటికే యాపద గలిగింతు వని ధిక్కరించి పల్కెను. నీవు మాకు బుద్ధి చెప్ప వల దని నిషేధించెను. ఈవిధమున దుర్యోధనుఁడు తన్ను దిరస్కరించినను విదురుఁడు భయభ్రాంతుఁడు కా లేదు. అతనికి హితోపదేశ మొనర్ప వెనుదీయ లేదు. అతని కాఱుమాటలను సరకుగొన లేదు. అప్పుడు విదురుఁడా సుయోధనున కిట్లనియెను:—

దుర్యోధనా! నీవు దురాత్ముఁడవు. నీకు దురాత్ములే మిత్రులు. వారు నీకుఁ జెడ్డబుద్ధులు గఱపు చుందురు, అట్టివారే నీకుఁ గార్యాలోచనముఁ జెప్పువారు. వారిమాటలే నీకుఁ బ్రియ మగును గాని మావంటివారిమాటలు నీకుఁ బ్రియములగునా? మీవంటివారు ప్రియవాక్యములు చెప్పువారినే యాదరింతురు. అంతియ కాని ప్రస్తుత మప్రియ మయినను ముందు ముందు మేలు గలిగించుపలుకుల నుడువువారి నాదరింపరు. అందుచే నుత్తమప్రభువుల కయిన నట్టిపథ్యవాక్కులను నుడువరు. మొదట నప్రియ మైనను బిమ్మట మేలు గల్గించు మాటలలను మోమోట మాని పలుక వలయును. అట్టి పలుకువాఁడే . రాజులకు ముఖ్యమిత్రుఁడనఁ దగినవాఁడు. నేను దాదృశవచనములు పలుక విసకున్నావు.

“ ప్రియము పలికెడువారిన పెద్ద మెత్తు
నప్రియంబును బథ్యంబు నైనపలుకు

జగతి వినవొల్ల రటు గాన దాని బ్రీతిఁ
బలుక రెవ్వారు నృపప్రభులకైన,

"నేను ధృతరాష్ట్రునకుఁ గార్యములందు సహాయుఁడను అట్టినావచనములు వినక చెడుబుద్ధితో వర్తించుచున్నావు. పాండవులతోడి విగ్రహము నీ కెంతమాత్రమును లగ్గుగాదు" అని మోమోటము మాని నీతి నుపదేశించెను. దుర్మదంబున దుర్యోధనుఁడు తన్నుఁ దూలనాడినను సరకుగొనక తాను జెప్పవలసిన దంతయును జెప్పి విదురుఁడు తనయుత్తమత్వమును నిష్కల్మషత్వభావమును వెల్లడించెను. మంత్రులం దిట్టి సద్గుణుఁ డుండుట యరుదుగదా!

అయిదవప్రకరణము.

ఏపగిది కంతరాయము లేదుగదా! ద్యూతమును వారించుటకై విదురుఁ డెంతప్రయత్నించినను నెంతబోధించినను లాభము లేక పోయెను. అందుచే ఖిన్నుఁడై విదురుఁడు సభాభవనము మానియై యుండెను. ఇంతలో ధర్మరాజు జూదమున రాజ్యసంపదలనే కాక తన్నును, తనతమ్ములను, దనభార్యను గూడఁ బణముగా నొడ్డి యోడిపోయెను. పాండవులను బత్నీసహితంబుగా గెలిచికొని దుర్యోధనుఁడు గర్వంబున మిన్నందుచు, సందులో ద్రౌపదీదేవిచేఁ దన యింటిపనులు చేయింపఁ దలఁచి యామెను గొనితేవలయు నని విదురు నాజ్ఞాపించెను. విదురుఁ డావాక్యములను విని సహింపలేక యత్యంతము క్రుద్ధుఁడై "ఓయీ దుర్యోధనా!

లోకములో నిన్నుఁ బోలినయవివేకులు లేరు, దుష్టహృదయుఁడ వగుచు నీచకృత్య మాచరించుటయే కాక నన్నుఁ గూడ నాపనియందు నియోగించుట తగునా? కండకావరము మలిన మగుచిత్తము గలవాఁడై పురుషుఁ డమితముగా ధూర్తకృత్యము లొనరించునేని, నాతనిసంపద యిక్కడి పెద్ద దయ్యును సంపదలన స్వార్జితమే కాక మొదలింటిసంపదకూడఁ దప్పకుండ నశించి పోవును.

మదమలినమనస్కుఁ డయి
తుదిలేకవినయము చేయుమనుజునకు స
పద పెద్ద దయ్యు నాతని
మొదలింటిసంపదయుఁ జెడు నమోఘము దీనన్

ఓయీ! నీవు ద్రౌపది నవమానింపఁ జూచుచున్నావు. అది నీకుఁ దగదు. పాంచాలి సాధ్వీమణి పరాక్రమశాలు రగుపాండవులధర్మపత్ని; సకలసామ్రాజ్యమునకును బట్ట మహిషి యై యొప్పుచున్నది. ఆమె నీచే నవమానము నొందుట కంతదిక్కులేనిది కాదు.

అవనీతలసామ్రాజ్య
త్వమునకును యోగ్యయైనసతి ద్రౌపది పాం
డవధర్మపత్ని నీచే
నవమానము నొంద నింత యనహ్యాశ్రయయే!

మఱియు నీవు పాండవులబలవిక్రమాదుల నెఱిఁగియు మూర్ఖుఁడ వయి వారి కేల కోపము గల్గించెదవు? వారిని

గుపితుల జేయుట కాలసర్పముల నలిగించుటయే కాదా? నీ పాపని విసమింపుము. మాయచే నితరుల ధన మపహరించుట ధర్మము గాదు. నీవు కుటిలాత్ముండగు శకునిమతము నవలంబించి యిట్టిపాప మొనర్చుట తగవు కాదు.

ఏలయా కీవిషా ముల నెఱిఁగి యెఱిఁగి
మాఱాడ కుండె యలిగించిన మొనసి యొకల
ధనము నెక్కు గైకొన నౌనె తరని ధర్మ మగునె?
శకుని మాటలు వినకు మానవ నే చేయు!

“నూదంబువలన నెగ్గు పుట్టు నని మొదటినుండియుఁ జెప్పుచున్నాను. నీవు వినవయితివి. దీనివలనఁ గల్గుఫలము వేణుఫలంబువలె సమూలనాశము గావింపక మానదు. కావున నిప్పుడైనను నామత మవలంబింపుమని మఱిమఱి బోధించెను. ఇట్లు విదురుఁడు ప్రతిదుష్కార్యారంభమునందును దుర్యోధనునకును, ధృతరాష్ట్రునకును, హితోపదేశ మొనర్చుచునే యుండెను, కాని యవి వారితల కెక్కలేదు. అతనిహితవచనములు విని సంతసించుటకు బదులుగా నతనిని బలువిధములఁ నిందించి సుయోధనుఁడు తనతలంచునది పూర్తి చేయుచుండెను.

అనంతరము దుర్యోధనుఁడు ప్రాతిగామిచే ద్రౌపదిని సభకు రప్పించెను. ఆసాధ్వి దుఃఖితస్వాంతయై సభలోని కరువెంచి సభ్యులను గాంచి “అయ్యా! ధర్మరాజుజూదమున ముందుగా నన్నోడి పిమ్మటఁ దన్నోడెనా; లేక ముందుగాఁ

దన్నోడి యే నన్నోడెనా; ఇందులకు బదులు చెప్పఁదగి ప్రశ్నించెను, అందులకు సభ్యులందఱు నూరకుండ వికర్ణుఁడు తనబుద్ధికొలఁదిని దగువిధమున ధర్మనిర్ణయంబు చేయ నది తగదని కర్ణుఁడు నిరాకరించెను. అంత సుయోధనుననుమతం బున దుశ్శాసనుఁడు ద్రౌపది కట్టువస్త్రముల హరింప బోవఁ గెను. దుశ్శాసనుదుష్టకృత్యము చూచి సహింపనోపక భీము సేనుఁడు భయంకరాకారుఁడై సమయోచితముగాఁ బ్రతిన యొనర్చెను. మనుష్యమాత్రులెవ్వరుఁ జాలనియామహాకా-ర్యమును గాంచి సభ్యులద్భుతపడుచు దుర్యోధనుభయంబున ద్రౌపదివాక్యంబులు విచారింప కుపేక్షించిరి. కురువృద్ధు లందఱు నూరకుండుటఁ జూచి విదురుఁడు సహింపలేక కన్ను లనుండి యవిరళబాష్పబిందువులు కురియుచు సభ్యులఁ గాం చి యిట్లనియెను. సభ్యులారా! మీరందఱును బుద్ధిమంతులు రు. ద్రౌపది యడిగినప్రశ్నమున కర్థమును విచారింపుఁడు. ధర్మసందేహమును దీర్పనివాఁడు సభ్యులుపాపమును బొంద క మానరు. ఈవికర్ణుఁడు మనకంటె చిన్నవాఁడయ్యును బృహస్పతివలె ధర్మమును యథావిధిగా నేర్పఱచి చెప్ప యున్నాఁడు. మీ రేవగింపక యీతనివచనములు గైకొను ట యుక్తము. మీరును నాలోచించి చూడుఁడు. బ్రహ్మ దేవునంతటివాఁడైన నొక్కఁడుఁడు ధర్మనిర్ణయమును జేయఁ జాలఁడు.

జనకుండు బాలుఁ బియ్యమున నేర్పఱించి యథావిధోక్త
మార్గమునఁ బ్రియుండొకనికి నమ్మిన పెండ్లి విభునియందిమా
గాగింపక నేర్పుగ నియ్యఁగ బెల్లగును ధర్మ
ద్రోహి మొక్కలపు కీర్తిరాపగ బ్రహ్మహత్యనపాలునే।

“మఱియు నెవ్వఁడైనను సభకు వచ్చి ధర్మసందేహ మడిగి
నచో సభ్యులెఱిఁగియుఁ జెప్పనివారైన వారసత్యదోషఫలము
నందుదురని ధర్మవిదులగు మునులు నిర్వ
చించిరి. అంతియకాక ధర్మమును దెలిసియు సభ్యులు స్వార్థా
పేక్షతో పక్షపాతబుద్ధితో నాధర్మమును ధర్మమని వివరము
గాఁ జెప్పినను వారసత్యదోషఫలము ననుభవింతురు.

నరుఁడు వచ్చి ధర్మసందేహ మడిగిన
నెఱిఁగి చెప్పకుండిన సభ్యు
లసత్యదోషఫలమునం బొందుదురు
అట్లే ధర్మవేత్తలైనయును
ధర్మమెఱిఁగి దాని దాఁచి యథర్మ
మార్గపక్షపాతబుద్ధి
నపల్కిరేని సభ్యులైనవారు
సత్యదోషఫలము ననుభవింతురు,

“ఈయర్థ మితిహాసములందును వినఁబడు చున్నది.

ప్రహ్లాదుఁడు ధర్మనిర్ణయము చేసినట్లు.

“పూర్వము ప్రహ్లాదుని కుమారుఁడగు విరోచనుఁడును
అంగిరసుని పుత్త్రుఁడగు సుధన్వుఁడును నొక్కకన్యను ప్రేమిం
చిరి. దానివలన వారికి విరోధ ముత్పత్తియైను. వారిలో నెవ్వఁ
డధిక గుణసంతుఁడో వాఁడా కన్యను జేపట్టుటకు వారిద్దరు

సంగీకరించిరి. కాని నేనే గుణవంతుడ నని యొకఁడును నేనే గుణవంతుఁడ నని రెండవవాఁడును మరలఁ గలహింపఁ జొచ్చిరి. తుదకు వారొక నిర్ణయమునకు వచ్చిరి. నేనే సుగుణవంతుఁడను. అట్లుకాని యెడఁ బ్రాణత్యాగము చేసెద ననియొకఁడనెను. రెండవవాఁడును నట్లేపలికెను. ఇట్లు వారు ప్రాణములు పణంబుగా నొడ్డి తమతమ గుణశ్రేష్ఠత్వమును నిర్ణయించుకొనఁ బ్రహ్లాదునికడ కేగిరి. అప్పుడు సుధన్వుఁడు ప్రహ్లాదునిఁ గాంచి "మహానీయా! నీవు ధర్మవిదుఁడవు. మా వివాదమును దీర్ప నీవే సమర్థుఁడవు. నీకుమారుఁడే గుణశ్రేష్ఠుఁడో నేనే గుణశ్రేష్ఠుఁడనో యోజించి చెప్పుము. నీవు పక్షపాతమునఁ ధర్మనిర్ణయ మొనర్తు వేని యింద్రునివజ్రముచే నీశీర్షము శతథా భిన్న మగు గాకయని పలికెను. అందులకుఁ బ్రహ్లాదుఁడు భయపడి తాను సరిగా ధర్మనిర్ణయముఁ జేయఁగల్గుదునో లేదో యని సందేహించి కశ్యపమహర్షిని సమీపించి విరోచనసుధన్వుల వివాదకారణమును వారిపన్నిదంబులను దెలియఁ బఱచినఁ గశ్యపుఁ డిట్లు చెప్పెను. "మహానీయా! సాక్షియును ధర్మదర్శియును సభలం దెప్పుడు నసత్య మాడరాదు. అట్లధర్మ మాచరించిరేని వరుణపాశసహస్రము వానిని గట్టి ప్రతివత్సరంబును బాధించును. కావున బాగుగ నాలోచించి ధర్మాధర్మముల నిర్ణయింపవలయును. ధర్మాధర్మములకు విరోధము సంభవించినపుడు సభ్యులు దానిని దీర్పనిచో ధర్మవిరుద్ధులగుదురు. కామక్రో

భయపీడితులై సభ్యులు పక్షపాతంబున సధర్మము నిగూహించి యెచో నాయధర్మమునం దొక్కపాదంబు సభ్యులను బొందును మఱియొకపాదము సభాధిపతిని బొందును. తక్కిన రెండుపాదములును గర్తను బొందును. కావున ధర్మంబును నిష్పక్ష చెప్పవలయు” అని పల్కెను. అదివిని ప్రహ్లాదుండు విశ్వాసబద్ధుఁడై ధర్మము విచారించి తనకొడుకుకంటె సుధన్వుఁడే గొప్పవాఁడని నిర్ణయించి చెప్పెను. అది విని సుధన్వుఁడు పుత్త్రస్నేహము విడిచి నిష్పక్షపాతముగా ధర్మనిర్ణయము గావించినందుల కానందించి ప్రహ్లాదుని నుతించి యతనిపుత్త్రునికిఁ బ్రాణదానం బొసఁగి స్వనివేశమున కరిగెను. ప్రహ్లాదుం డెట్లు నిష్పక్షపాతబుద్ధితో ధర్మసందేహమును దీర్చెనో యట్లే మీరును ద్రౌపది యడిగిన ధర్మసందేహమును ధర్మమార్గము ననుసరింపుఁడు” అని విదురుండు సభ్యులను హెచ్చరించెను. కాని యేమియును బ్రయోజనము లేకపోయెను. దుర్యోధనుభయంబున సభ్యులెవ్వరును మాటాడలేకపోయిరి. తనయత్నమునకు ఫలము గలిగినను [illegible] [illegible] విదురుఁడు సభలో వర్తిల్లుచున్న యధర్మమును చూచి సహింపలేక తనవిహితకృత్యము నాచరించెను.

అనంతరమున భీముఁడు ఘోరప్రతిజ్ఞ లొనర్చెను. [illegible] భయపడి గాంధారీధృతరాష్ట్రులు ద్రౌపదిని బిలిచి వరములిచ్చి తమమూలంబునఁ బాండవులసకలసంపదలను [illegible] [illegible]ంపఁ జేసిరి. పిమ్మటఁ బునర్ద్యూతంబు [illegible]

సం దోర్హాకాన్నపణంబుప్రకారము పాండవులు రాజ్యసంప
దలను విడిచి వనవాసంబున కరుగుటయు సంభవించెను.
తా నెంతవారించుచున్నను నిరర్గళం బై వచ్చునాపదకు
మిక్కిలికుందుచు విదురుఁడుపాండవుల నోదార్చి యిట్లని
యెను. "ధర్మరాజా! నీతల్లి కుంతీదేవి పెద్దది మిక్కిలిసుకు
మారి, వనవాసక్లేశ మామెయోర్వలేదు. ఎల్లప్పుడును భక్తి
పూర్వకముగా బూజితురాలగుచు నాయింట నుండును. నీ
వందుల కంగీకరింపుము. నీవుధర్మజ్ఞుఁడవు. భీముఁడు మిక్కిలి
పరాక్రమశాలి అర్జునుఁడుమహాతేజశ్శాలి, యుద్ధవిశారదుఁ
డు నకులుఁడు ధర్మజ్ఞుఁడును బుద్ధిశాలియు నని చెప్ప నొప్పును.
సహదేవుఁ డెంతయును సంయమనుండు. ఆలోచింప నీ
సోదరులందఱును నిర్దోషసద్గుణాఢ్యులు, మీప్రియుగా
లగునాప్రిఁడె ధర్మములందును, కార్యములందును నిపుణు
రాలు. మీపురోహితుఁ డగు ధౌమ్యుఁ డధ్యాత్మవిద్యయం
దు సుప్రసిద్ధుఁడు. ఇట్టిమీకు లోప మెట్లు సంభవించును?
మీ రందఱును బరస్పరము హితు లగుటచే మిమ్ములను
లోకు లాదరించి గౌరవింతురు, కాని భేదింప సమర్థులు
కాఁజాలరు. ఇంతకును ధైర్యవంతు లగు మిమ్మెవ్వరు నిర్జిం
పఁ గలరు? మీరు కృష్ణద్వైపాయనునిచే శిక్షితులరు. శ్రీ
కృష్ణభగవానునిచే రక్షితులరు. ధౌమ్యమహర్షి మీకుఁ
బురోహితుఁ డయి మిమ్ముల సన్మార్గమున నడిపించుచున్నాఁ
డు. దైవపౌరుషములందు మీ రసమానులు. మీరు పరా

క్రమమున రాజులను జయించినారు; ధర్మప్రవర్తనముచే ఋషుల నతిక్రమింపఁ జాలినవారు. మహామహిమచేఁ గుబేరాదులను ధిక్కరించినవారు. ఇట్టి మీకు సహాయము గల్గింప నెవ్వరు సమర్థులు? ఇఁక మీరు విచారవిముఖులై ధైర్య మవలంబించి యుండుఁడు. మీ మహాప్రభావమును భూమియును వనమాలికయును, చంద్రాదిత్యులును రక్షించుచుండుఁగాక! ఎల్లకార్యములందును జాగరూకులై మీరు వర్తించుచుండుఁగాక! మీకుఁ బరస్పరమును బుద్ధైర్యన మగుఁగాక! ఇఁక నరుగుఁ" డని హితోపదేశము చేసి పాండవులను సాగనంపెను. విదురుఁడు పల్కిన శుభవచనములు విన్నంతనే దుఃఖ మిఁక నెవ్వరిహృదయములందుఁ గాన్పింపకుండెను. ఆపన్నులు రాజ్యభ్రష్టులు నగు పాండవు లవ్వచనములు విని దుఃఖము నుపశమించుకొని ధైర్యవంతులై ప్రవాసమునకుఁ బోయిరి. కష్టసుఖములందు సమముగా నుపదేశించువాఁడే నిజమైన హితుఁ డనఁ దగువాఁడు? అట్టి సుగుణము విదురునకుఁ దోఁచుబుద్ధికలదని చెప్పుటకు సందేహము లేదు.

విదురుఁడు ధృతరాష్ట్రునకుఁ దగు హితవు లనేకములు చెప్పుట

విదురుఁడు సమయోచితబుద్ధిగలవాఁడు. అపమార్గమున నడచువారిని మంచిత్రోవకుఁ గొనిరా సయత్నించున భయంబునఁ బ్రయత్నించును. పాండవుల కపకారంబు చేయవలదని యతఁ డనేకవిధముల వినయపూర్వకముగా ధృతరాష్ట్రున కుపదేశించెను. ఇప్పు డతఁ డా రాజునకు భయము జనించు

న ట్లుపదేశింపనెంచెను. పాండవు లడవి కేగినపిమ్మట ధృత
రాష్ట్రుఁడు విదురునిఁ బిలిచి పాండవు లెట్లేగిరో చెప్పు
మని యడిగిన నిగతి విన్నవించెను. "రాజేంద్రా! ధర్మ
రాజు వస్త్రాంచలమున ముఖము గప్పుకొని యూరనుండి కద
లి పోయెను. భీముఁడు భయంకరము లగుతనబాహువులను
రెండింటిని పెద్దలుగాఁ జేయుచు నరిగెను. అర్జునుఁ డిసుము
చల్లుచుఁ బోయెను. ధూళిపరాగమును శరీరమునకుఁ బూసి
కొనుచు నకులుఁ డరిగెను. సిగ్గునఁ దలవంచికొనుచు సహ
దేవుఁడు పోయెను. ద్రౌపదీదేవి దుశ్శాసనునిచే బట్టఁ
బడి విస్తృతము లగు కేశములను [illegible] జేయుచుఁ బోయె
ను. ధౌమ్యుఁడు భయంకరము లైన యమపితృదేవతగాఁ గల
సామమంత్రములను జదువుచుఁ బోయెను. ఇదిచూచి పుర
ప్రజ లందఱు నాశ్చర్యనిమగ్నమానసు లైరి. నానావి
ధంబున నగుటకుఁ గారణ మేమని యడుగుదేని వినుము.
ధర్మరాజు నీకొడుకులవలనఁ బరాభవమును, రాజ్యభ్రంశ
మును బొందినాఁడు. దానివలన నతనికిఁ గోపము మిక్కిలి
యయ్యెను. క్రోధానలపూరితము లగుతనచూపులను బడిన
నచోఁ బ్రజలు దగ్ధు లై పోవుదు రేమో యని భయమునఁ
దన కన్నులు గప్పఁబడునంత వస్త్రాంతరితముఖుఁ డయ్యెను.
శత్రుభయంకరుఁ డగుభీముఁడు యుద్ధములోఁ దనబాహు
దర్పము చూపఁ దగినయవకాశము లభించిన దని బాహు
వులు విస్తృతములు గావించుచుఁ బోయెను. ఇసుమునకంటె

ను దఱుచుగా బాణములను బ్రయోగించి శత్రుసంహారము ను గావించెద నన్నయభిప్రాయమును సూచించుచు నర్జునుఁ డరిగెను. దుఃఖానుభవంబున కెంతమాత్రమును దగని తనసుందరరూపమును జూచి ప్రజలు దుఃఖింపకుండుటకై నకులుఁడు ధూళిధూసరితశరీరుఁడై పోయెను. కడుదీనమైన ననముఖంబు గాంచినవారి కెగ్గు సంభవించు నని యూహించి సహదేవుఁ డొరులకుఁ దనవదనమును జూపకుండ నధోముఖుఁడై యరిగెను. ద్రౌపదీదేవి తడిసిన యేకవస్త్రము ను దాల్చి ముడువని కేశపాశముతో దుఃఖాతిశయమున గోసలుచు బోవుటలో నభిప్రాయ మే మందువా? ముందు జరుగ నున్న మహాయుద్ధమున నిజబంధువులను బోఁగొట్టు కొని శోకముతోఁ గౌరవభార్యలు నిట్లే పోవుదురని సూచించుటయే.

[illegible]తడిసినయేకవస్త్రపరిధానముతోఁ [illegible] ముక్తకేశ యై
తోడ[illegible] దుఃఖభావమున ద్రోవది వోయె మహా[illegible]
[illegible]డినని జే మిత్రసు[illegible] బంధుజనంబు లశోకి వేదనన్
గడుకొని యిట్లు తేగుదురు కౌరవభామిను ల[illegible]ల్పముల్.

ఘోరతరణమునఁ గూలినకౌరవశూరులకుఁ బరలోకవిధు లను సూచించుటకై ధౌమ్యుఁడు రౌద్రయామ్యసామమంత్రము ల నుచ్చరించుచుఁ బోయెను; వారివారియభిప్రాయంబు లెట్లున్నవో చూడుము."

అది విని ధృతరాష్ట్రుఁడు దుఃఖింపఁ దొడఁగెను. పాండ

వులయథార్థవృత్తాంతమును దెలిపి ధృతరాష్ట్రునకు దుఃఖము గల్పించుటలో విదురునియభిప్రాయము వేఱు. మహాబలశాలు లగుపాండవులవలనఁ దనకుమారులకుఁ గీడు మూడు నేమో యన్నభయమున ధృతరాష్ట్రుఁడు పాండవులను వనమునుండి రప్పించి వారిరాజ్యమును వారి కొసఁగక పోవునా యని విదురునితలంపు. అందులకే పాండవులయభిప్రాయం బు లిట్టి వని తెలిపెను. కాని ధృతరాష్ట్రుఁ డట్టివివేకసంపద గలవాఁడు కాఁడు. పుత్రవ్యామోహమునఁ గర్తవ్యమును మఱచి వర్తించువాఁడు.

విదురునిమాటలు విని ధృతరాష్ట్రుఁడు "మహాశూరు లగుపాండవులతో వైరము బెట్టికొనుట మిక్కిలి యనర్థము. అది పరిహాసంతుయకాదు కానిమాట" యని మిక్కిలిభయమునొంది వేడినిట్టూర్పు పుచ్చుచు సంతాపపడఁ జొచ్చెనే కాని పాండవుల నడవులనుండి రప్పింప యత్నింపఁ డయ్యెను. అప్పటికి విదురుఁ డూరకుండక "రాజేంద్రా! ఇట్లు దుఃఖించు చుండుటవలనఁ బ్రయోజనము లేదు. వెంటనే పాండవులను బిలిపించి వారిరాజ్యము వారి కొసఁగుము. మీరు కపటముచే వారిరాజ్య మపహరించినారు. ఇట్లు చేయుట మీవంటివారికిఁ దగునా? పరులసంపదల నిట్లు మోసముచేఁ గొన్నచో నుత్తము లెవ్వరయినను మెచ్చుకొందురా.

[illegible]నేటికి [illegible]నైనను వారల బిలిపించి యీ
[illegible] నెప్పటియట్లు యేలుచు [illegible] మ[illegible]డగా

గాండీవ్వెం పార్థుడు నకుల సన్న యుద్ధ్యాల నాడన్
మిగిలి యెక్కొన నిల్చు చేసిన మోత్తునె మగిడి సురముల్.

కావున నిట్టి డయినను నా చెప్పినదానిని నమ్ముము. సంధిమాత్రమునం గాలాతిపాతము కాలేదు." అని బోధించెను. ఇట్లు విదురుండు ప్రతిదినము మందును ధృతరాష్ట్రుని కావి నిల్చు కట్టికొని హితము నుపదేశించెను. మంత్రిసత్తముం డెంతచెప్పి నేమి చేయం గలండు? కౌరవపాండవులకు ద్వేషము కలిగినప్పటి విదురుండు మొదటినుండియు జేసిన యత్నము వ్యర్థ మయ్యెను. కాని బాధ మంతేనియు లేకపోయెను. ప్రాణ్యప్రత్యక్షమును మించినదైవము ధృతరాష్ట్రుని కింక నేట్టి కష్టము చూడం దెప్పుగా నెవ్వరు సమర్థులు? ఎట్టి మహానుభావులకును గర్మపాశము నతిక్రమింపం గలరా? అట్టి సమయములు వినియు వినకుండ నటించి ధృతరాష్ట్రుం డంతయు వినాశమునకు చేయూత నిచ్చుచు వర్తించెను.

ఉజనప్రకరణము.

పాండవులు పంపిన సందేశము విన్నపిమ్మట ధృతరాష్ట్రుండు విదురుని రప్పించి యతని గాంచి "విదురా! నీవు ధర్మవిదుడవు మంత్రవిశారదుడవు. పాండవకౌరవులయందు సమానాదరము గలవాడవు. బాగుగ నాలోచించి పాండవులిప్పు డేమిచేయుదురో వివరించి చెప్పుము" మని యడిగిన విదురుం డిట్లు చెప్పెను:—

"మహారాజా! పాండవులు దేవబ్రాహ్మణహితము గలవారు,

నిశ్చల మనస్కులు. వారి గొప్పతనము నీకుఁ దెలియనిది కాదు. వారిలో భీమార్జునులు ఘనకార్యము లాచరించి తమ బాహుపరాక్రమమును వెల్లడించినారు. వారు నానావిధా స్త్రవిద్యలందుఁ బారంగతులు. యుద్ధములందు శత్రువీరులను సామాన్యముగా వారు మిగులనిత్తురా ?

దేవమార్గులు పాండుపుత్రులు ధీరచిత్తులు వారిపై
ప వెలుంగ నివారణచే దర్పరులు వాయుసూనుఁడు గాం
డీవియున్ భుజవిక్రమప్రతిభాసితుల్ దివ్యాస్త్రవి
ద్యావిశేషులు వైరివీరులఁ జక్కఁజేయఁగఁ జాలరే!

“ ద్యూత మెంతమాత్రము నాడరాదు. అది యధర్మ మునకుఁ గారణ మైనది. దానివలనఁ బ్రాణస్నేహితులకును నీకు మాకులకును వైరము పుట్టక మానదు. నలుఁడు నలుఁడు, ద్యూతము వల దని యెంతబోధించినను నామాటలు వినక నీకొడుకుమాటలు విని యధర్మమార్గమునఁ బ్రవర్తించెను. దాని వలన మనకు మేలు కలుగనేరదు. కావున శీఘ్రముగనే పాండవుల రప్పించి తొల్లి నీవానఁగిన రాజ్యము వారి కిచ్చి సమాధానపడుము. దానివలనఁ గీర్తియును ధర్మంబును నెగడును. రాజ్యమునకును నీప్రాణమునకును ధర్మమే హేతు భూతము. కాన రాజ్యాధిపతి ధర్మమార్గమున నడపింపవలెను. ఇట్టిపట్టున నీకొడుకు కర్ణశకునిదుశ్శాసనబోధితుఁడై యధ ర్మమార్గమునఁ బ్రవర్తించుచున్నాఁడు. తద్వచనమును స్వీ కరింపఁ గాదు. నీవిజనసమయమునఁ బెద్దలు బలుకావలెఁ

బులు నాశకారులనియు వీనివలనఁ గౌరవుల కెగ్గు జనించు ననియు నే నిదివఱకు పలుమాఱు చెప్పియున్నాను. కులదూషకుఁడగు దుర్యోధనునిఁ బరిహరించి కులమును రక్షించికొమ్ము. ధర్మరాజును రప్పించి సకలమహారాజ్యంబునకుఁ బట్టముగట్టి భ్రాతృపౌత్రాదిబంధువర్గంబులనెల్ల రక్షింపుము. సభామధ్యమునందు శాత్రవభీమసేనులఁ బాధింప దుశ్శాసనునిఁ బంపుము. దానివలన వారి కోపము మడిఁగి మనవారి నాదరింతురు. ధర్మరాజు మహాత్మవంటివాఁడు, పరమశాంతుఁడు! అజాతశత్రుఁడని సార్థకనామధేయముగలవాఁడు; భానుసంకాశతేజుఁడు. నీ విట్లనుసరించితివేని ధర్మరాజు నీకుమారుల లోపమ్ముల యెగ్గులను దలంపఁడు. ఇందువలన వైరము నశించును. నీవలనఁ గౌరవవంశము భూమిపై నిలిచి మిక్కిలి కీర్తితోఁ బ్రకాశించును.

* ఆ మహాపాపాత్ముని [illegible]
[illegible] యెగ్గు [illegible]
ధర్మ [illegible] యట్లయైన నీ
క్తియమునఁ గౌరవాన్వయము మిక్కిలి పవిత్రమై ప్రకాశించుచుండు

ఆవాక్యములకు ధృతరాష్ట్రుఁడు కినసి విదురునిఁ గాంచి “విదురా! మాటిమాటికిని దుర్యోధనుని విడిచిపుచ్చు మని చెప్పెదవు! నాకుమారులయందు వాఁడే జ్యేష్ఠుఁడు, వానినే నెట్లు విడువఁగలను? కన్నకుమారులను గాదని బహిష్కరించుకఠినహృదయులు లోకమున నుందురా? నీవు యుక్తా

యుక్తము లరయక యిట్లనుచుంట యుచితమా? నీవు నా కొడుకులయున్నతి నోర్వఁజాలవు. నీసహాయత నింక నిష్టపడను. నీవు పాండవులకడకైన, కాక మఱియొకచోటికైనను బొమ్ము. ఇఁక నాయొద్ద నుండకు" మని నిందించి పలికెను.

విదురుఁడు ధృతరాష్ట్రుని విడిచి పాండవులకడ కేగుట.

అది విని విదురుఁ డాపరాభవమును సహింపఁ జాలక యాక్షణమే రథారూఢుఁడై కామ్యకవనమం దున్నపాండవులచెంత కరిగెను. అట్లు వచ్చుచున్నవిదురునిఁ గాంచి పాండవులు తమలో "ఓహో! అదె వచ్చునది విదురుఁడు. అతఁ డిట్లు వచ్చుటకుఁ గారణ మేమై యుండును? గాండీవాదు లగుమనయాయుధముల నప్పుడు దుర్యోధనుఁడు పుచ్చుకొన మఱచి యితనిని బంపెను గాఁబోలు లేనిచో నితఁ డేల వచ్చు" నని తలపోయుచుఁ బోయి విదురు నెదుర్కొని యతనిని బ్రియసత్కారంబుల సంతుష్టుని గావించి తదాగమనకారణం బడిగిరి. అప్పుడు విదురుఁ డిట్లనియె ధర్మరాజా! ధృతరాష్ట్రుఁడు నన్నుఁ గార్యస్థితిని జెప్పవలయు నని కోరెను. అందులకు నేను హిత ముపదేశించితిని. సర్వజనరుచింపబగు నాహారము రోగాతురునకుఁ బోలె నాహితవచనము లతనికి రుచింప వయ్యెను. కార్యపరిస్థితులను గుఱించి యున్న దున్నట్లు వచించినచో నధికమతులు దాని నాదరింతురు, అల్పబుద్ధులు నిరసింతురు. అది వారికి విషమువలె నప్రియ మగును.

కార్యగతుల తెలుఁగు నిలరూపు చెప్పిన
సద్ధితమతులు దాని నాదరింత్రు
అల్పభాగ్యబుద్ధు లగువారలకు నది
హీనకారణంబు విషముఁబోలె.

నా వచనములు వినకపోవుటయే కాక ధృతరాష్ట్రుఁడు నన్ను నిందించి పొ మ్మనిన మీచెంతకు వచ్చితిని. వృద్ధ శ్రోత్రియవివాహితయుఁ రూపలావణ్యవతియు నగుతరుణి వోలె రాజ్యలక్ష్మి దురాత్ముఁ డగుదుర్యోధనునియం దను రక్త గాఁ జాలదు! ధర్మహీను లగుధార్తరాష్ట్రులకు రాజ్యలక్ష్మి యొంతమాత్రమును దక్కదు. తద్రాజ్యసంపదలు మిమ్ముఁ బ్రేమించి తమంతతామే వచ్చిచేరును. సందియము లే" దని పల్కినఁ బాండవులు సంతసించిరి. విదురుఁ డచ్చటనే నివసించెను.

శాస్త్రధర్మవిదుఁడును, హితవాదియు, సహాయుఁడును నగువిదురుని విడిచి ధృతరాష్ట్రుఁ డొక్కక్షణ మైనను మనఁ గలఁడా? మఱియుఁ జెంత నున్నప్పుడు వస్తువువిలువ తెలియదు. అది దూరస్థ మగునేని మిక్కిలిప్రియ మగును. అట్లె ధృతరాష్ట్రుఁడు చెంత నున్నంతకాలము విదురునిగొప్పతనము గ్రహింపలేక తద్వియోగమునందు సులభముగాఁ గ్రహింపఁగల్గెను. అనంతరము ధృతరాష్ట్రుఁడు సంజయునిఁ బంపి విదురుని రప్పించికొని వినయవినమితోత్తమాంగుఁడై యతనిఁ గౌఁగిలించికొని యాదరించి "విదురా! నీవు నిత్య

క్షమావంతుఁడవు. నీహితమును వినక నిన్ను నిందించి యప
రాధము గావించితిని. క్షమింపు మని వేఁడుకొనియెను.

"విదురుఁ డు సంతుష్టుఁ డై ధృతరాష్ట్రునితో మహా
రాజా! మీనిందావాక్యములకు నేను దుఃఖితుఁడను గాను.
మీహితమును గోరువాఁడను. నీవును నీకుమారుఁడును న్యా
యరహితు లై యోజనాదూరు లై న న్నెంతనిందించినను
నేను మీకుఁ బథ్యవచనములనుమాత్రమే యుపదేశించె
దను. పాండవేయులతో విగ్రహంబు మీ కెంతమాత్రము
ను దగదు.

నీవు నీసుతుండు నెఱిఁదప్పి పలికినఁ
బథ్య మైనపలుకుఁ బలుకి పలయు
వీరు లైనపాండవేయులతో విగ్ర
హంబు సేయు టెది నయంబు గాదు

అనిబోధించెను. ప్రభువున కెక్కడ కోపము వచ్చునో
యని సంకోచింపక యథార్థము లగునీతివచనముల నుపదే
శించుటలో విదురునిఁబోలినయుత్తమపురుషుఁ డింకొకఁ
డుండఁ డని చెప్పవచ్చును.

అనంతరము విదురుఁడు తొంటియట్ల కార్యసహాయుఁ డై
ధృతరాష్ట్రునియొద్దనే నివసింపఁ జొచ్చెను.

పదవ ప్రకరణము.

బుద్ధిమంతులు తమ చెప్పవలసిన దంతయును జెప్పి యెదుటి
వారలప్పటికిని సన్మార్గావలంబులు కానిచో నిఁక వారలచే

గొప్పటు దైవనిశ్చిత మనియు, దానిం దొలఁగింప మనుష్యమాత్రుల కశక్య మనియుఁ దలంచి యూరకుందురు. ఇప్పట్టు విదురుఁ డదేవిధముగ నడచెను. ధృతరాష్ట్రదుర్యోధనులకుఁ జెప్పఁదగినంతవట్టు హితమును జెప్పెను. వారిరువురును నతనిమాటను పాటింపక పోవుటయేకాక మీఁదుమిక్కిలి తన్ను నిందించి పలికిరి. ఇంకఁ దనయుపదేశము నిరర్థక మని తలఁచి యతఁడు మొదలనుండి వారడిగినఁ దప్పఁ దనకుఁ దానుపదేశింప మానివేసెను. అయినను వారియెడఁ గనికరముండుటచే వారడిగినప్పుడు నిర్మలచిత్తముతో సదుత్తరము లిచ్చుచుండక పోలేదు. విదురుఁడు పాండవపక్షపాతి యని నమ్మియుండుటచే దుర్యోధనుఁ డతనియాలోచనము గైకొనలేదు. కాని ధృతరాష్ట్రుఁడు మాత్రము విదురునితో నాలోచింపకుండ నేకార్యము నాచరింపలేదు.

సంజయుఁడు రాయబారము నడపి వచ్చి ధృతరాష్ట్రునిఁ గాంచి యతని దుష్ప్రవర్తనమును గుఱించి కొంత నిందించి మఱునాఁడు సభయందు వచ్చి రాయబారపు వృత్తాంతము చెప్పెద నని పలికి వెడలిపోయెను. అనంతరము ధృతరాష్ట్రున కేమియును దోఁచదాయెను. రాత్రి నిద్రపట్టలేదు. అందుచే నతఁడు విదురునిఁ బిలిపించి సంజయుని రాకఁ దెలిపి "విదురా! ఎందుచేతనో నాచిత్తము కలఁగి పోవుచున్నది, నాశరీరము నిప్పులలోఁ బొరలుచున్నట్టున్నది. కంటికి నిద్ర రాకున్న" దని పలికెను. విని విదురుఁ డతని కిట్లని

మె." ఓమహారాజా ! బలవద్విరోధము గల్గించికొన్న బలహీనునకును, ధనము గోలుపోయినవానికిని, పరద్రవ్యము హరింప వేచియున్నవానికిని, కామాంధునకును నిద్రపట్టదు. ఈయాపదలలో నేదోయొక్కటి నీచిత్తమునకుఁ దగిలియుండనోపు లేక పరులసొమ్ము హరింపఁ దలఁచియుండవలెను. కానిచో నీ కేల నిద్ర రాదు? నీలోనితలంపు వెల్లడింపు" మని పలికెను.

బలవంతుఁడు పై నెత్తిన,
బలహీనుఁడు ధనము గోలుపడిన యతఁడు మ్రు
చ్చిల వేచువాఁడు గామా
కులచిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా!
ఇక్కట్టి గాములలోపల
నొక్కటి నీచిత్తవృత్తి నొదవెను పరసొ
మ్మెక్కటిఁ గుడువఁ దలంచితొ
నిక్కము గతమేమి చెప్పు నిద్దురచెడుటకున్.

ధృతరాష్ట్రుఁ డది విని "ధర్మరాజుసంజయునితో నేమి పల్కెనో తెలియక యిట్లయితిని. నీ వాలోచించి యావిషయమును జెప్పి నాచింతను బాపు" మని పలికెను. అందులకు విదురుఁ డిట్లనియెను.

విదురుఁడు ధృతరాష్ట్రునకు ధర్మరాజుమతమును జెప్పుట.

"రాజేంద్రా! ధర్మరాజు సత్యవంతుఁడు, శాంతమూర్తి. వినయమునందు వివేకమునందు సుశీలమునందు నాతఁడు సుప్రసిద్ధుఁడు. అతఁడు నీకుఁ జుట్టము, తగిన సేవకుఁడు, మం

త్రి కాఁదగినవాఁ డనుటకు సందియము లేదు. అట్టివాఁడు నీకుఁ గీ డెన్నఁడును దలంపఁడు. నీవును నీకొడుకును న్యాయమును విడిచి యతనిఁ బరాభవించితిరి. ఇప్పు డయి నను వారి కుచిత మగు రాజ్యభాగమును బంచి యిండు. పిల్లి పట్టినమాంసమువలె మీరు రాజ్య మంతయు నొడిసి పట్టి కొన్న నెట్లు చెల్లును ?

„ నీవు గొడుకు వారి నెఱి లేక పఱచితి
గదియు చాలు మిదిఁ, మైనపాలు
పంచి యిండు, పిల్లి పట్టిన యారువు
చేసి యున్న నేల చెల్ల నేర్చు ?”

“మఱియు మీరు కర్ణశకునిదుశ్శాసనులకు రాజ్యభా గము మోపి తదిష్టానుసారముగఁ బ్రవర్తించు చున్నారు. కాని వారివలనఁ గార్యభారము కొనసాగ నేరదు. తమ్ముఁ దాము దెలిసికొనుటయు, వేగపడకుండుటయు, నోర్పును, బట్టినపట్టును సమయానుగుణముగ విడిచిపుచ్చుటయు, సను నిగుణము లమానుషములు. వీనిలో నొక్కటి యైనను వారి యం దున్నదా?

తముఁ దా రెఱుఁగుట వేగప
డమి తాలిమి విడుపు గలుగుటయు లే క్షిప్రభు
త్వము గలవా వారియం దీ
సుమానుషము లొకఁడు పట్టి చూడం గలమే ?

అట్టివారివలన రాజ్యకార్యములు తీఱునా ? ధర్మరాజు నిన్ను నిక్కపుజనకునిగా భావించును. కనుకనే మీ రన్యా

య మొనర్చినను సహించి యున్నవాఁడు. ఈయంశము నీవును నెఱుఁగుదు" వని పలికెను.

అది విని ధృతరాష్ట్రుఁడు సంజయునివలన రాయబార ప్రవృత్తాంతమును దెలిసికొని చేయ వలసినకార్యమును నిర్ణయించి హితభాషణములచే నాహృదయసంతాపమును బాపు మని ప్రార్థించెను. అదివిని విదురుఁ డి ట్లనెను

విదురుఁడు ధృతరాష్ట్రునకు నీతు లుపదేశించుట

రాజులోకులకు కనుకూల మగువిధమున నడచుచు లోక గర్హితములగువానిని విడిచి పరుల కలిమికి మత్సరపడక మంచి జాలతోఁగలసి మిత్రభావమున వర్తించుట మిక్కిలిమంచిది. క్రోధమును, సంతోషమును, గర్వంబును, నసంతృప్తియు, దురభిమానంబును, నిర్వ్యాపారతయునను నవి దుర్గుణంబులు. ఇవికాపురుషులం దుండఁదగినవి కాని యుత్తమపురుషులకుఁ దగవు.

"జనులకు నొప్పెడుబాగునవిధ
మున నడచుచు లోకనింద్యముల నుడుగుచు వి
త్తినరయొక నికలిమి కులుకక
మనుజులతోఁ బొంది పొసఁగి మనుటొప్పునృపా!
.. క్రోపము నుబ్బును గర్వము
నాపోపనియునికియును దురభిమానము ని
ర్వ్యాప పారత్వము ననునవి
కాపురుషగుణంబు లండ్రు కౌరవనాథా!

తమప్రభువును, దైవమును, భార్యను బంధుగులను దగిన

ప్రజలచే సంతసింపఁ జేయని యవివేకు లందునకుఁ దగిన దు
ష్ఫలము నే చెందుదురు లోకములో సుఖ మెఱుంగని వారు దమ్ము
ప్రేమించువారిని ప్రేమింపరు, తమ్ము ప్రేమింపనివారి నాశ్ర
యించి వారి వెంటఁ దిరుగుదురు. ఇతరుల గొప్పతనమును గాం
చి యసూయాగ్రస్తు లగుచుందురు. ధనమును విద్యయు,
వంశంబును, దుష్టులకు మదంబు గలిగించును అవియే సజ్జ
నులకు వినయమును నమ్రతను గల్గించును.

ధనమును విద్యయు వంశం
బును దుర్మార్గులకు మదము బొనరించు సు
జను లైన వారికడ నవి
యణఁకువ వినయము నిపుడు తెచ్చు సర్వేశా!

విలుకాని తీవ్రబాణ మొకప్పుడు లక్ష్యమునుండి తొలఁగిపో
యినఁ బోవచ్చు. కాని నేర్పరి యగు నీతిజ్ఞుని నీతి ప్రయోగము
తప్పకుండఁ బగరాజును రాజ్యముతోఁ గూడ నశింపఁ జేయును.
వివేకవంతుఁడగు రాజొకటి యగు బుద్ధిని జేకొని కార్యాకా
ర్యముల రెంటిని నిశ్చయించి మిత్రులను ఉదాసీనులను శత్రు
వులను మువ్వురను సామదానభేదదండోపాయము లనెడి నా
ల్గింటిచే వశపఱచుకొని త్వక్కు, చక్షుస్సు, శ్రోత్రము జిహ్వా
ఘ్రాణము లనెడి జ్ఞానేంద్రియము లైదింటిని జయించి సంధి
విగ్రహము యానము ఆసనము ద్వైధీభావము, సమాశ్రయణ
ము లనునాఱింటిని దెలిసికొని వెలఁది, జూదము పానము,
వేఁట, వాక్పారుష్యము దండపారుష్యము వృథావ్యయము
లనెడి వ్యసనముల నేడింటిని విడిచి వర్తింప వలయును.

¶ ఒకటిఁ గాని రెంటి నిశ్చలయుక్తిఁ జేసి
మూఁటి నాల్గింట గడువశ్యములుగఁ జేసి,
యేనిఁటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు
విడిచి వర్తించువాఁడు వివేకధనుఁడు!

రాజేంద్రా! మధురాహారముల నెప్పుడు నొక్కఁడే దినరాదు. అందఱును నిద్రించినప్పుడొక్కఁడు మేల్కొని యుండరాదు. ఒక్కఁ డెప్పుడును గార్యాలోచనము సేయరాదు. మార్గమున నొంటిగాఁ బోరాదు.

సత్యము తనపవిత్రవర్తన మనెడిసముద్రము గడచుటకు నోడవంటిది. అట్టిసత్యగుణమును మించినది మఱొకటి లోకమునఁ గానరాదు. క్షమ గలవానిని లోకు లశక్తులనుగా భావింతురు. ఐనను క్షమ యలంకారమువంటి దనక తీఱదు. అట్టి క్షమాలంకారమును ధరించువాఁడే యుత్తముఁ డనఁ దగినవాఁడు. లోకములోఁ బురుషుఁడు పరుషవచనములు పల్కకున్న వాఁ డుత్తముఁ డనిపించుకొనును, దురితములాచరింపనివాఁడు నుత్తముఁ డనఁదగినవాఁడే! కురురాజా!

¶ దేహసంబంధపక్షమున బుద్ధియను యొక్కటియు గలదు. ఒకటియగుబుద్ధి చేసికొని సత్యాసత్యములు అనెడి రెంటిని నిశ్చయించి కామక్రోధలోభము లనుమూఁటిని, శమదమదానము లనెడు నాల్గింటిని వశపఱచు కొని పంచేంద్రియములను జయించి యాహారము. దప్పి శోకము, మోహము. ముసలితనము మృత్యువు ననెడిదేహధర్మముల నాఱింటి నెఱిఁగి పంచేంద్రియము లతోఁ గూడినమనోబుద్ధుల నేడింటిని జయించి వర్తించువాఁడే వివేకసంపన్నుఁ డనఁబడును.

పురుషుఁడు రెండు కేలుంగుల
ధరణి నుత్తముఁ డనఁగఁ బరఁగు దానయోగ్యములన్
బహుసమ్ముల బలుకపనికిన్
దరిసెంబులు వారయుపనులు దోడుగుటాలసన్

తనకుఁ దగినంతయధికార ముండియు సైరణచేయువాఁడును, బేదవాఁడయ్యు సద్భక్తిఁ బ్రియముతో ధనమిచ్చువాఁడును బుణ్యపురుషు లని చెప్పఁదగిన వారు. ధర్మము తప్పకుండఁ దా నార్జించినధనమును సపాత్రముల కిచ్చినను బాత్రముల కీయకున్నను బురుషుఁడు రెండువిధములగు నపాయములను బొందును.

పాత్రాపాత్రవివేకంబు యుపాత్రులకు న
పాత్రులకు నిచ్చి పాత్రములకుఁ
బెట్టకుండు యనఁగ నెట్టన రెండువి
ధములఁ గీడు దానిదానినాశ

వెలఁదియును జూదంబును వేఁటయును, పానంబును, వాక్పారుష్యంబును, దండపారుష్యమును, వృథావ్యయమును ననెడి సప్తవ్యసనములందును నాసక్తివిడువవలయును, తనపవిత్రవర్తనమునకుఁ దగినవేషము

వెలఁది జూదంబు పానంబు వేఁట పలుకు
ప్రల్లదంబును దండంబు బహుళధనము
సొమ్ము నపహరించుట ముమ్మనెడి
యనెడి సప్తవ్యసనములఁ జనఁగవలె

నవలంబింపవలయును. ఆత్మస్తుతి విడువవలెను. ఇతరులవలనదానము దాను భిక్షింపఁబడియు నప్రియములు పలుక

రాదు. పశుల కేదయిన నిచ్చి దాని కై విచారింపఁ గూడదు. తా నెంతదరిద్రుఁడయినను దారితప్పి వర్తింపఁ గూడదు. ఈగుణము లే మానవుని పవిత్రతనమును బ్రకాశింపఁ జేయును. చెలిమియును, సంభాషణమును, వివాదము ను వివాహమును, వ్యవహారమును సమతో సమానులగు వారితోనే చేయవలెను గాని హీనులతోఁ జేయ రాదు. రాజేంద్రా! కొంచె మైనను బరులకుఁ బంచి యిచ్చి తక్కినది తా ననుభవించుట యుత్తమము. పను లొనర్చి మిగుల శ్రమపడుచు నల్పసుఖ మనుభవించుట హితము. అడిగినచో శత్రువునకు నైన నిచ్చుట మంచిది. తన్ను లోకము పొగడు చున్నను విని సజ్జనుఁడు పొంగి పోఁడు లోకమునకుఁ దనవలన నొకించుకయును గీడు గలుగకుండ వర్తించుచు నెప్పుడును మేలే యొనరించు చుండును.

కొంచె మైనను దగఁ బంచి కుడుచు టెల్ల
పనులయెడ నెక్కు సౌఖ్యంబు లల్పసుఖము
ననుభవించుట హితము శత్రునకు నైన
నిచ్చుటయు నెన్న యడిగినయెడ నృపాల!
తను లోకము గొనియాడంగ
విని యుబ్బఁడు సజ్జనుండు వేయును దానే
లోనరింపఁ గీడొకించుక
యును దనవలనం బోవనీక యుండుచు నెప్పున్.

"మహేంద్రా! ధర్మనందనునొద్ద విశిష్టసద్గుణంబు లనేకములు గలవు. అతనితమ్ములును బ్రసిద్ధిగాంచిన సత్త్వసను

సరించు వారలే. తండ్రి లేనిపిల్ల లగువారిని జేరఁదీసి పెంచి పెద్దచేసి రక్షించి యిష్టము నపేక్షించితివి. వారల వెలిబుచ్చి యూరకుండుట నీకుఁ దగునా? వారిని గొనివచ్చి రాజ్య భాగమును వారి కిచ్చి నీకొమరులతోఁబాటు పోషించుట యుచితము. మీరును వారును గలిసియున్న మీదికెక్కు దేవత లయినను జూడఁగలరా! నామాట విను” మని యుపదేశించినవిదురునకు ధృతరాష్ట్రుఁ డిట్లనియె. “విదురా! నీవు హితమును గర్తవ్యము నగుకార్యము నెఱుఁగుదువు. ధర్మరాజుహృదయము నెఱుంగుదువు. కావున నాచిత్తమున కుపశాంతి గల్గునట్లు సకలకార్యజాతమును దెలుపు” మని కోరెను.

ఎనిమిదవ ప్రకరణము.

విదురుఁడు ధృతరాష్ట్రునకుఁ గర్తవ్యముపదేశించుట

విజ్ఞానశాలి యగువిదురుఁడు ధృతరాష్ట్రుని గాంచి యిట్లనియె “మహారాజా! నన్నివిధముగా నొక్కి నొక్కి యడుగుచున్నావు. కావున నీకు దాచక యున్నమాట చెప్పెదను. సావకాశముగా వినుము రాజ్యము చేఁజిక్కెను గదా యని తమ్ముని రాజ్యభాగము పంచి యియ్యకుండ నీ వొక్కఁడ వనుభవింపఁజూచుచున్నావు. అది నీ కెంతమాత్రము మఱుగదు సుమా! ఆమిష మని భ్రాంతిచెంది గాలమును మ్రింగినమీనముగతి యేమగునో నీకుఁ దెలియదా? ఇ

దంతయును నీపట్టాత్ముఁడగునీకొడుకుచిత్త ప్రకారమునడచుచున్నది. నిన్ను నిందించినఁ బ్రయోజన మేమి?

“ పెక్కేసు రాజ్య మందు మనకేటా! యిటు తమ్మునిభాగ మీక నీ
కెక్కటి మ్రింగఁ జూచె దది యెట్లగు న్వీను మీను లోలతన్
జిక్కిన నామిషంబు నని గాలము మ్రింగినచాడ్పు చూడె యి
ట్లుక్కివుఁ డైననీకొడుకునుల్లము ని న్నిటులాడఁ గూడునే? ”

అని పలుక నావాక్యంబులు విని ధృతరాష్ట్రుఁడు కొంత సేపు నిశ్చేష్టితుఁడై యుండి మరల స్మృతి వహించి విదురునిఁ గాంచి “విదురా! నీహితవచనామృతమువలన నాహృదయసంతాపము చల్లారినది. ఇఁక నీవు నయానయములను వివరించి తెల్పుము. అని కోరఁగా విదురుఁ డిట్లనియె. మహీశా! పండు రాకుండఁ గాయలు గోసి తిన్నచో రుచి చెడుటయే కాక బీజములు కూడఁ జెడి పోవును. పరిపాకావస్థఁ జెందినపుడు గోయగాఁ గాయలు పండ్లగును; రుచ్యములగా నుండును. బీజములుగూడఁ జెడిపోవు. అట్లే కార్యములు యుక్తకాలమున నడపకపోయినచో ఫలసిద్ధిఁ జెందక వ్యర్థము లగును.

“ కమియఁ బండకుండఁ గాయఁ గోసినఁ జవి
చెడుట గాక విత్తు చేయుఁ గలుగు
పక్వ మగుడుఁ గోయ ఫల మిచ్చు జెడదు బీ
జముఁ గార్యసిద్ధి నందు నిట్లు

పువ్వు లమ్మువాఁడు చెట్లనుండి పుష్పములను గోయునట్లు తుమ్మెదలు పుష్పములనుండి తేనియను గ్రోలువిధమున

వివేకవంతుఁ డెవనికి నొవ్వకుండఁ గార్యముల నెఱవేర్చు కొనవలయును. అంతియకాని యంగారకారుఁడు బొగ్గులకై వృక్షములను మొదలంట నఱికి వైచునట్లు కార్యములను మొదలంట నశింపఁజేసికొనరాదు. పరులకు ధనమును విద్యావిశేషమును, తేజమును, బలమును, గలవని యసూయతో వర్తించిన-చో నట్టిమనుష్యుఁడు రోగములేని బాధలను పొందుచుండును.

[illegible]
[illegible]
[illegible] కార్యములను
[illegible]
పరులకైనను [illegible] విద్యా
[illegible] తేజమునను [illegible]
[illegible] నసూయపడిన
[illegible] సత్యము!

“ఎవనికైనను హితములును మనోరంజకములును బ్రియములు నగువాక్యము లెన్ని చెప్పినను మంచిది. అట్టిపలుకఁ దనకు లెక్క [illegible] మొదలంటించుటయే ముక్కాలి యుక్తము. మానుష్యలోకములో మైత్రియు, విరోధమును, సంతోషమును విచారమును ధర్మమును, బాహమును, గొప్పతనమును, నీచత్వమును వచనములను బట్టియే సంభవించుచుండును. కావున నొకనితో సంభాషించునప్పుడు యుక్తాయుక్తములు సంభాషింపవలెను; కానిచో నూరకుండవలయును.

క. నేర్మియుఁ బగయును దెలివియు
గలిమియు ధర్మంబు భోగకీర్తియును జెడున్.
దొలుత దెసఁబున నమ్మను
బలుకుబడిన కోరఁ బోఁగెలఁ బడెఁ గలయున్.

“భయంకరి మృగకత్తిగాని గొడ్డలిగాని చేఁ బోని నఱికిన చెట్లయైనను మరల మొలక లెత్తును. కాని మాటలచేఁ బొర్రిగాఁ జెడిపోయినకార్యము మఱి చక్కఁబడ నేరదు. శరీరమున గ్రుచ్చుకొన్నయమ్ములను మొనలతో లాగఁదీయవచ్చును. అంతియె కాని మిక్కిలి పదునులై హృదయమున నాటినమాటల నెన్నియుపాయములచేతను వెలికుచ్చ నేరము. రాజేంద్రా!

క. తెగిపూన పిడికిసమలుఁగుల
ననువునఁ బెఱుకంగ నవ్వు నరికి శస్త్రప్రతతిన్
మనసున నాటిన మాటలు
కెన్ని యుపాయములను వెలికి రాదు నృపా.

“నీవును బాగుగ నాలోచింపుము. ధర్మజునకు నీకొల నొకనాఁడు దయిరను బరుషవాక్యమువింటిమా? ఇట్టిపరుష మాటలు లోకరీతికి వ్యతిరేకించి దుర్యోధనాదులు నచేక పరుష వచనములాడి నొప్పించిరి. నాఁడిని నీవువినియు నాదింపక యూరకుంటివి. ఇది నీకు దగునా? మాటలచేఁ బొగిలిన మనస్సు నవురటకు మందెక్కడనైనను గలదా? ఇది నీకుఁ దెలియనిదా? చేటు కాలము సమీపించినప్పుడుగాని యిట్టి చెట్టమాట లాడుదురా? అన్యాయప్రవర్తకులగునాఁడ కథ

ర్మములు ధర్మములుగాఁ బొడకట్టును. కావున నధర్మమా
ర్గానుసారు లగునీకొడుకులకు ప్రవర్తనము విపరీత మగు చున్న
ది. పుత్రమోహాంధకారాంధ మైననీబుద్ధియు నీతనయులు పట్టి
నమార్గమునుబట్టి పాండవులతోడివిరోధంబున కొడంబడి
యెను. నేనెంతబోధించుచున్నను నది మూల నయ్యెను.
నీవంటివాఁ డిట్లు ప్రవర్తించుట విచారకరము, మహాపాపము!
మనవంశంబునఁ దేజోధైర్యాదిగుణవిశిష్టుండై సుప్రసిద్ధి
గాంచినయుధిష్ఠిరునకు రాజ్యభ్రష్టత్వ మై యిట్లుండుట న్యా
యమా!" ఉత్తమశ్లోకుఁ డగునలుఁడు పుష్కరునిచే జూచి
పరాభవము చెంది యున్నవాఁడు. అంతియ కాక యు
తనుఁ విశ్వసించినవారో నీవును నీకొడుకులు నే మగుదురో
యున్నది చెప్పఁగలను. అని బోధింప ధృతరాష్ట్రుఁడు విని
సంతసించి "విదురా! నీహితవాక్యములవలనఁ నామనస్సు తృ
ప్తి గాంచినది. ఇంకను నాకు చెప్పు" మని కోరెను. అప్పు
డు విదురుఁడు మరల నతని కిట్లనియెను:—

మహారాజా! సకలమానవులకు ధర్మమాహాత్మ్యము తెలియవలెనను,
ధర్మప్రవర్తన మొకవైపునను నుంచి దానినెల్లనిర్ణయము
చేయునప్పుడు వేదములు ధర్మప్రవర్తనమునకే పెద్దఱిక మిచ్చి
నవి. జనులు ధర్మమార్గమున వర్తింతురేని యిహలోకఫల
ములనెల్లఁ బొందుటయ కాక శాశ్వత మగుముక్తినిగూడఁ
గాంచఁ గల్గుదురు. ఆకీర్తి భూతలమున నెంతకాల ముండు
నో యంతకాలమును పుణ్యలోకంబులను బొందుదురని
బుధు లందురు.

పొడిగలిగిన నిహలోకఫలము లెల్లఁ
జేరుటయు కామకీర్తియుఁ జెందు పురుషు
ధరణిఁ బరగుఁ బొగడ్త యెందాక నంత
కాలము బుణ్యలోకంబు గల్గు నన్న!

సుధన్వవిరోచనుల వృత్తాంత మిదివఱలో నీకు విన్నవించితిని. దైత్యకులసంభవుఁ డయ్యుఁ బ్రహ్లాదుఁడు ధర్మంబు పలికి సుధన్వునకు జయమిచ్చి యతనివలనఁ బుత్రుని రక్షించుకొనియెను. దానివలనఁ బ్రహ్లాదున కిహలోకమునఁ బుత్రప్రాణలాభమే కాక యిప్పటికిని నతఁడు ధర్మాత్ముఁ డను కీర్తి నిలిచి యున్నది. అట్లే నీవును బుత్రులయెడఁ బక్షపాతము విడిచి ధర్మంబు పాటింపుము. అధర్మోపహతులగు నీకొడుకులను వారింపుము. పాండవుల నాదరించి కౌరవపాండవుల నుభయుల నొక్కవిధమునఁ జూడుము. అట్లయిన వారును వీరును నొక్కటియై యాపదలఁ బొందకుండ బ్రదుకుదురు. అందువలన నీశోకము శాంతించును. నీవు సుఖింతువు. రాజా! మనప్రవర్తనమునకు మనమనస్సే మూలము. మనోవృత్తినిబట్టి మనవర్తనము మాఱుచుండును. మనము పాపకార్యముల కలవాటుపడి వానినే యొనరింతుమేని యవియే మనకింపగుచుండును. కాక ధర్మకార్యముల కలవాటుపడుదుమేని వానినొనరించుటకే యిష్టపడుచుందుము. ఇది మానవస్వభావము. కావున నీవు నీకొడుకులను జిన్నప్పటినుండియు మంచిమార్గమునఁ బ్రవేశింపఁ జేయవలసినది. వారికి ధర్మమార్గ మలవాటుచేయకపోవుట నీచే లో

నము. మఱియు దేనియం దార్యులుసంతోషముతో నిల్వ రో యది సభ యనిపించికొనదు. ఎవ్వారు మంచిధర్మమును బల్కరో వా రార్యులు కానే కారు. ఏది సత్యమార్గావలంబి కాదో యది ధర్మమే కాదు. ఏదినెపముతోఁ గూడినదో యది సత్యమే కాదు,

అది సభయే ప్రియమునఁ జెనఁగ నార్యులు నిల్వరయేని యార్యులే
మదిఁ దలఁపంగ వారలు సమంచితధర్మము పల్కరేని న
ట్టిదియును ధర్మమే తగ ఘటించిననిక్కము లేనిదేనిఁ దా
బదిలపునిక్కమే యొకనెపం బిడుచొప్పగునేని భూవరా!

రాజేంద్రా! నెపముతోఁ గూడినదిసత్యము కాదు. సత్యము కానిది ధర్మము కాదు. ధర్మము పల్కనివా రార్యులు గారు. ఆర్యులులేనిది సభ యనిపించికొనదు. ఇట్టిసభ ధర్మపరు లగుకర్తాదు లున్నది యేమనిపించికొనునో యెఱుంగుము! నీతిమార్గమున బ్రదుకుట యుత్తమపద్ధతి. శౌర్యమువలన సంపదలు పడసి జీవించుట మధ్యమము, కపటనాట్యము లగుసంపదలతో జీవించుట యధమము. మీరు పాండవులసంపదలను మాయచే నొడిచికొన్నవారు. మీది యధమజీవనము, నీతిబాహ్యమైనది! నీతిబాహ్యులగువారిని నుత్తములు మెచ్చరు.

నీతిపథంబునన్ బ్రదుకనేర్చుట యుత్తమపద్ధతి శౌర్యసం
జాతము లైన కరంబులు సంపద లొందుట మధ్యవృత్తి యు
న్వీతము లై సభాగ్యమహాశీనముల్ పలపంగ నిష్ఠముల్
నీతికి బాహ్యులైన ధరణీపతి మెత్తురె వారి నుత్తముల్.

"మహీంద్రా! నీతనయు లెల్లప్పుడును కయ్యమునకే కాలు ద్రవ్వుచుందురు. వారిమంత్రులయిన కర్ణుఁడు మొద లగువారు వారికంటెను క్రూరులు. నీవయినను వారినే యనుసరింతువు గాని నీతిమార్గము ననుసరింపవు. పాండవులు మీవలె మధ్యమమగు శౌర్యజీవనము నంగీకరింపరు. వా రెప్పుడును నీతిమార్గగాములై మెప్పు బొందుచుందురు. శత్రువు లెదిరించినప్పుడు భగ్గున మండుదురు. వారి నెవ్వ రును శాంతింపఁ జేయ లేరు. మఱియు

"కయ్యమునకు నెప్పుడు గాలు ద్రవ్వుదు రీ
పుత్త్రులెల్ల సూతపుత్త్రుఁ డాది
యగు నెడీయము త్రుల నాలకుము నీ
వినుము నీవు నీతి తెరువు చేరవు
"పాండవులు శౌర్యమొల్లర
ఖండితనీతిప్రకారకార్యము మెచ్చ
రు దుర్గతికిఁ జేరినఁ దద
ముందున రాష్ట్రంగ రాదు మఱి యెవ్వరికిన్

"పాండవులు నిన్నుఁ దమకన్నతండ్రినిగా భావించి భక్తియుక్తులై వర్తించుచున్నారు. వారిపరివర్తనములు సాధుజనగేయము లనుటకు సందియములేదు. అట్టివారిని నీవు కన్నపుత్త్రులవలెఁ జూచి యాదరించుట యుక్తము కాదా? నీ వట్లు చేరఁదీసి రక్షింపకపోయిన వారికి లోప ముండదు. లోకములో నకారణవాత్సల్యహృదయులు పెక్కుఁరు గలరు. వారలు పరోపకారపరాయణులయి పరుల

కార్యములు నెఱవేర్ప నెంతో శ్రమపడుదురు. అట్టిమహాత్ములే పాండవులకు రక్షకు లగుదురు. "ధృతరాష్ట్రుని తమ్ముని కుమారులు అన్యాయము చేసి" నన్నుయ [illegible] [illegible] [illegible] యని విచారించుచున్నను. కాని పాండవులకు రక్షకులు లేరని కాదు. రాజా! ఆ కిరీటులు రక్షణ [illegible] యుధిష్ఠిరు [illegible] లను కాని, [illegible] సహాయము [illegible] దున నప [illegible] [illegible] నోరచే నక్క [illegible] [illegible]. పాండురాజు [illegible] [illegible]. [illegible] యుగుణములవలన నీవు [illegible] [illegible] విజయమును [illegible] [illegible] రాజ్యాభివృద్ధిగాంచి తు [illegible] [illegible] మన్నావు. నీవు [illegible] [illegible] [illegible]? ఆ పాండురాజు [illegible] [illegible] వేసు. అట్లొనర్ప [illegible] [illegible] పాండురాజువలె నీ [illegible] [illegible] రప్పించి [illegible]. [illegible] శ్రేయస్కరము: [illegible] కార్యములు నెఱవేర్చి [illegible] బదులుగా దుఃఖాంతమే [illegible] ప్రాణాపాయ [illegible] యును, నిందయును, దారిద్ర్యమును, యాచనమును మొదలగుసుఖదుఃఖములు లోకములోనివారికి కలుగు అనుభవమాత్రమే వచ్చు

చుండును. లోకసామాన్యమై నచ్చువానికిఁ జింతింప నేమి యగును? దుఃఖమువలన దేహబలము తఱుగును. రూపు చెడిపోవును, మతి తప్పి పోవును, రోగములు గూడ సంప్రాప్తము లగును, ఆదుఃఖమువలనఁ గృశించి పోయిన వానిఁ జూచి శత్రువులు నవ్వుదురు. కావున సర్వనాశకమగు నీదుఃఖమును విడువుము.

పగ బలము చెఱుగు రూపఱు
నగుఁజన మతి దప్పఁ జేవులు పెచ్చుఁ బెట్టున్
బగచీ నలఁగినఁ బ్రియమగు
నగతురకును నగుచు నుండును పార్థివముఖ్యా!

ఆయుపదేశమును విని ధృతరాష్ట్రుఁడు విదురుని తో "ఓయీ! నీ వన్నదిసత్యము. నేను దుర్వృత్తుఁడనై పాండవులను దుఃఖింపఁ జేసితిని. ఇట్టిదురాత్ములకు యుద్ధమున మరణము తప్పునా? మఱియు నగిలు మిగులక యుండునా? కావున నా కీదుఃఖములు నశించుమార్గము నుపదేశింపు" మని వేడిన విదురుఁ డిట్లనియెను :—

రాజేంద్రా! తపస్సును, నింద్రియనిగ్రహంబును, విద్యయును లోభత్యాగంబును శాంతికారణములు. ఆశాంతికారణములన్నింటిలోను లోభత్యాగమే ముఖ్యమైనది. మఱియు గోవుల నాక్రమింప రాదు. బ్రాహ్మణులతోఁ జనవు చేయరాదు. స్త్రీలను బాధింప రాదు. జ్ఞాతులతోఁ గలహింప రాదు. ఇట్లెవఁడు వర్తించునో వానిసంపదలవలీల నభివృద్ధిఁ జెందును. జ్ఞాతు లొకరి కొకరు సహాయులై పరస్పర

హోను రక్షించికొనుచు సంతోషాతిశయమును బొంది తాము రకొలంకువలె లక్ష్మీకిం జోటై వర్తింతురు. రాజా! ప్రత్యేకముగా నున్న చెట్టును గరితురగాదులును ధ్వంసము గావించును, గాలియును విఱచును. అట్లు కాక చెట్లన్నియు గుంపయి యున్నచో వాని కెట్టియాపదయుం గలుగ నేరదు. అట్లే జ్ఞాతులు పరస్పరస్నేహముతో వర్తిల్లినచో నెన్నటికిని నపాయము పొరయకుండును. లేనిచో శత్రువులకు లొంగిపోయి సులభముగా నశించిపోవుదురు. కావునం గౌరవులును బాండవులును నొండొరులకు ద్రోహము చేయక మాలిన వో శత్రువులకు నజేయులయి నిస్సపత్నమగు రాజ్యము బడసి సుఖింతురు. వనవాసంబునం గుందుచు నున్న పాండవులను పడయకి రప్పించి వారికర్హ మగుపదవి యిచ్చి యాదరించుట నీవునీకొడుకు నాదరించుటయె కాదా? మఱియు లోకమునం బ్రియవాదు లుందురు. కాని యప్రియంబైనను బథ్యవచనంబు లాడువారరుదు. నేను ధర్మార్థసమయమునందే యత్నము పడి నీ కది యప్పటి కప్రియంబుగా నున్నను శపింప క పథ్యవచనం బుపదేశించితిని. కాని రోగికిం బథ్యాహారంబువలె నీకవి రుచింపక పోయెను. నీకుం గోపము వచ్చినను సరియె. మఱియొకమాఱు నొక్కి వక్కాణించుచున్నాను. కాకంబులం గైకొని మయూరంబుల విడుచునట్లు, మార్జాలంబులం జేకొని సింహంబులను దిరస్కరించువిధంబున నీవు దుర్యోధనాదులను జేపట్టి పాండవులను ద్రోహించుట తగదు,

నేఁడు కార్యంబులు ముట్టవచ్చినప్పుడు భూతము సోఁకినట్లు తల్లడిల్లుచున్నావు. కులరక్షణార్థ మొకనిఁ ద్రోసిపుచ్చుట నీతి యని పండితు లందురు. దుర్నయపరుఁ డగు దుర్యోధనుని విడిచి పుచ్చిన నష్టము లేదు. సంపదలు సహాయసాధనముల నపేక్షించును, సహాయసాధనములు సంపదల నపేక్షించును. ఈ రెంటికిని బరస్పరాశ్రయణము నియతంబు కావున నీసంపదలు పాండవులకును బాండవసహాయత నీకును బ్రియం బొనరించును. ఇట్లు చేయుట మీ యుభయులకును శ్రేయస్కరంబు. కురువంశనిస్తారకు లగు భీష్మయుధిష్ఠిరులును, నవక్రవిక్రములు లగు కర్ణార్జునులును, బ్రతాపధాము లగు భీమదుర్యోధనులును, శస్త్రాస్త్రపారగు లగు నభిమన్యులక్షణప్రభృతికుమారవర్గంబును, శాపానుగ్రహసమర్థు లగు ద్రోణద్రుపదాదిపరమాప్తులును, నొక్కటియై నీయనుమతిని వర్తింప లయవిక్రమములం దింతేని లోపము లేకుండ నీరాజ్యమును నీవు పాలించిన నెంత బాగుండునో చెప్పవలయునా? పాండవు లేకవేళ ధీరమతులై మీతో వైరము పాటింపక తొలఁగి యున్నను, నీకుమారుఁడు చీఁకాకుపడకుండ ధరాపాలనాభారము వహింపనేర్చునే? కావునఁ బాండవుల రప్పింపుము.

ధృతరాష్ట్రుఁ డతనియుపదేశము వినియుఁ బుత్రుఁ డగు దుర్యోధనుని విడిచి యుండ లేనని పలుక విదురుఁ డతని కిట్లనియె "ఓరాజా! జ్ఞాతులు గుణహీను లయినను విడువ

రా దని పెద్దలు చెప్పుచుండ సకలసద్గుణసంపన్ను లగు పాండవులను విడుచుట ధర్మమా? నేను నీకుహితంబు గోరు వాఁడ నని యోజించి నావచనములు మన్నించి పాండవుల కు జీవనార్థము చిన్నపల్లెలైనను గొన్ని యిచ్చి దుర్యోధ నుని నొడంబడఁజేసి యుభయపక్షములవారిని రక్షించుట యు క్తము. ఇప్పుడు నీ వుపేక్షించితివేని కౌరవపాండవులకు సమరము కాక తప్పదు. అప్పుడు మీకు పశ్చాత్తాప మం దవలసి వచ్చును. దాని దప్పించు ప్రతీకారంబు గన నేరము. కావున నిప్పుడే మేల్కని పాండవులతో సంధి చేసికొనుట యుచితము. రాజ్యముకై తమలోఁ దాము పోరాడి చావ ద లయునా? అట్లయినఁ గాని చావు రాదా? శరీరము గాన వ్యాధిజరాసముత్పాతము లగుటఁ జేసి కాలవశాంతమునఁ గెల్ల మ రణము సహజము. రాజ్యభోగాదిసంపదలు గల్గి సుతాదిక ముతోఁ గలిసి విహరించుచుఁ, బ్రజ లానందింప నేలుచు భూపతిపాలన మొనర్చుచు, యుద్ధములను జయములఁ జేకొనుచు, నాభరణానులేపనాదివస్త్రభవంబుల నలంకరించు మహీపతు లందఱును మరణించిరి గాదా! మరణము గోరి తెచ్చికొన నేలనా?

గజతురగాదిసంపదలు గాంచి తలంపోవిహారశీలురై
ప్రబలికయుతరాగమునఁ గలవారలు ఘోరయుక్తికమునఁ బోవలెన్
ప్రజయుముఁ బొంది పేర్చుటయు విస్మృతితాక్షరణాంతలేమ
స్త్రజాతిశస్త్రసంబు గలరాజులుఁ బోయిరి [illegible] సచ్చి[illegible]

నావుడు నీవికిం జెప్పినను నావచనమును వింటివేని యిహపర సౌఖ్యములను గాంచి కృతమాత్ముండ వగుట నిక్కము. నీలోన నాలోచించికొని ధర్మతనయుని విడువక నీకొడుకులను, నీమంత్రులను సమ్మతిపరచి సంధిగావింపుము.

అంబికేయుఁ డది విని "విదురా! నీ పలుకులవలనఁ బుద్ధికలిగినట్టి ధర్మంబును, యశంబును లాభంబును గల్గు లాగున నీవు చెప్పినదియే కర్తవ్యమని పలికిన దయ్యున్న గా సఫలంబగునట్టు విదురుఁ డానందించెను. అమ్మహానుభావుఁడు విదురుండు, జ్ఞాతికలహములవలనఁ గురుకుల మంతరించిపోవు నేమో యన్న భయమున నిట్లనేకవిధముల నీతి నిరూపణము బోధించెను. అనుమార్గమున వర్తించుచున్నట్లో నాట్యునిగా స్వార్థప్రవృత్తిగాఁ జేయుటయే గాక దుర్యోధనాదులను గూడఁ జెప్పించి యట్లొనర్పనోపదను. ధృతరాష్ట్రుండు తనకు ధ్యానాత్మతత్త్వము నుపదేశింపవలయునని కోరఁగా "రాజా! నీకా యర్థమును బోధింప సనత్సుజాతుండు సమర్థుఁడు. అతనిచే నీ కుపదేశంబు చేయించెద" నని పలికి స్మరణ మాత్రంబున నమ్మహాయోగిని రప్పించి యతనిచే నధ్యాత్మతత్త్వంబు నుపదేశింపఁ జేసెను. విదురుఁడు శూద్రకులుఁడై యయ్యును సనత్సుజాతాదియోగిపుంగవుల నాహ్వానింపఁగల శక్తిగలవాఁ డని తెలియవచ్చుటచే నతనిమహాత్మ్యము వెల్లడి యగుచున్నది.

తొమ్మిదవ ప్రకరణము.

సజ్జనులు ధర్మపక్షపాతులు పరదుఃఖాసహిష్ణువులు, అధర్మ మువలన ధర్మమునకు హాని సంభవించు చున్నప్పుడు చూచి సహింపలేరు. ధర్మపక్ష మవలంబించి శక్తి కొలఁది బాటు పడుదురు. పరులు దుఃఖపీడితులు కానున్నప్పుడు ముందు గానే దుఃఖకారణములను దెల్పి వారిని దుఃఖమునుండి తొలఁ గింపఁ బ్రయత్నించి "వారికి యుక్తముండదు తనవారి కపా యము వచ్చువేళ మున్నారించి చెప్పి తీర్పు" ననుసత్యమును సార్థకము గావించి తమయుక్తమత్త్వమును వెల్లడింతురు. విదురుఁడు ఉత్కృష్టసాధుస్వభావయుతుఁడు. పాండవులు ధర్మపక్ష మునను గౌరవులు నధర్మపక్ష మునను చేరియుండిరి. అధర్మపరు లగు కౌరవులవలన ధర్మపరు లగు పాండవులకెన్నో కష్ట్టములు సంభవించు నని విదురుఁడు ధర్మపక్షమును గూర్చి యే యధర్మమును వారిచే బద్ధకంకణుఁడై ధృతరాష్ట్రుని కనేకవిధములు బోధించెను. ధర్మపక్షమును స్థాపించవలె నని యే యత్నించుచుండెను. అతఁడు ధర్మపక్షపాతముచేతనే ధృత రాష్ట్రునకు నెన్నో హితోపదేశము చేసినాఁడు. పాండవ పక్షపాతముచేసినాఁడు.

ధృతరాష్ట్రుఁడు సంజయునివలన ధర్మరాజునిశ్చయము విని యాతఁడే విదురునిఁ జూచి "నాకుమారుఁడు కర్ణసహితముగా మృత్యుపాశబద్ధుఁడు గా నిలచినాఁడు. ఇఁక మనముచేయ వలసినపని యేమి?" యని యడిగెను. అప్పుడు విదురుఁడు

“రాజా! కురుకులపితామహుండగు హితంబుగ అడిగిన గర్వముతో రోషితుడై భీష్ముండు సింహాసనమున పట్టించుకొనక నాలుగు దినముల దాక నాయుధమును ముట్టనని ప్రతిజ్ఞ చేసి సభను విడచి పోయెను. అట్టివాడు ముందు యుద్ధరంగమున మనసారా స్థిరముగా నుండునని యేమి చెప్పగలము! [illegible] వానిని నమ్ముకొని బలవంతులైనట్టి గొప్ప [illegible] చున్నాడు. మనవారలు మొదటనే నశించుచున్నారు. అట్టి సంతోషకరములైన [illegible] లగుచున్నవి. ఇది యుద్ధమునకు [illegible] సుమా! వారిపక్షమున [illegible] అట్టివారిని నెదురించుట మా కసాధ్యము. [illegible] దుర్యోధనాదుల [illegible] గావించుకొనుట [illegible] బోధించెను.

ధృతరాష్ట్రుడు [illegible] న్యాయసూక్తులు [illegible] మరెన్నియో విదురుడు చెప్పిన నీతిసూక్తులు [illegible]. ఏమైనను [illegible] కష్టపడవలెను. అట్టివిదురుని [illegible] మాటలను ధృతరాష్ట్రుడు పుత్రమోహ [illegible] నాటిన, కాని ప్రయోజనము లేక పోయెను. [illegible] యము [illegible] విదురుని [illegible] గ్రహించ లేక పోయెను.

శ్రీకృష్ణరాయభారము

జగదీశ్వరుండును యాదవకులాలంకారభూతుండు నగు శ్రీకృష్ణుండు పాండవకార్యార్థియై సోదరుండగు సాత్యకియు, యుక్తపరివారంబును గొలువ రథారూఢుండై హస్తిపురంబున కరుదెంచెను. లోకనాయకుండగు శ్రీకృష్ణుండు వచ్చుచున్నాఁడని విని ధృతరాష్ట్రుఁడు పెద్దకానందభరితుండై తగినయుపాయనములచేతను, సత్కారములచేతను, భక్తివిశేషములచేతను పాండవపక్షపాతి యగుకృష్ణుని లోఁగొనఁ దలంచెను. ఆమహారాజు వెంటనే శిల్పులను పిలిపించి మార్గ మంతయుఁ జక్కఁగా నలంకరింపించెను. ఉదయకాలమునందలి కమలాకరమువలె నాపుర మెంతయుఁ జూచినను పరిపూర్ణశోభ వహించి కలకలలాడుచుండెను. అందుఁ గృష్ణునకు విడిదిగా నేర్పఱచిన మందిరము సర్వాలంకారశోభితమై స్వర్గసౌధమువలె నేత్రపర్వము గావించుచుండెను. మఱియుఁ గృష్ణునకు విందొసర్ప నెంచి నానావిధరుచ్యపదార్థములను నేర్పఱచి యుంచెను. ఇట్లు ధృతరాష్ట్రుండు సర్వసన్నాహములను సంపాదించి సముత్సాహభరితుండై విదురునిఁ జూచి "సోదరా! మనయదృష్టమే మన వచ్చును? శ్రీకృష్ణుఁడు మనకడకు దూతగా వచ్చుచున్నాఁడు. అతనిహృదయ మానందించునట్లు మనము ప్రవర్తింపవలెను. అట్లొనర్పఁ గలిగితిమేని సర్వకార్యములను సమకూర్చుకొన్నవార మగుదుము. కావున నమ్మహాత్మునకు నేనమూల్యపదార్థములను గానుకఁగా

నీఁ దలంచితిని. ఇంతయేల? మనయింటను దుర్యోధనునిది వ్యమందిరంబునందును, దుశ్శాసనునిసౌధంబునందును నత నికంటెకిఁ బ్రియ మగున దెట్టియమూల్యమైన దైనను నెం తటిమనోహర మయిన దైనను దప్పక యిచ్చితీరెదను. ఆ పురుషోత్తముని సంతసింపఁజేయుటకంటె మనకుఁ గావలసిన దేమి?" యని పలుక విదురుండు విని యతనియభిప్రాయ మును గ్రహించి యిట్లనియె. "ఓరాజేంద్రా! శ్రీకృష్ణభగ వానుని సంతసింపఁ జేయుటకంటె మనకు హితకార్య మేమి కలదు? అమ్మహామహునిఁ బూజించుటకంటె మనకు విహి తకృత్య మేది కలదు? యోగీశ్వరులకును మునీంద్రులకును బ్రహ్మేంద్రాదులకును నభిగమ్యుఁడగుపురుషోత్తముఁడు కా ర్యార్థియై మనయింటి కేతెంచుటఁ జూడ మనము నిజము గా మహాభాగ్యవంతులమే. కాని యట్టిగౌరవార్హుఁడు తన కుఁదా సిట్టిల్లు ద్రొక్కుకొని వచ్చినప్పు డతనిని జక్కఁగా నాదరింప లేక పోయితి మేని కరతలగత మగునైకుంఠమును ద్రోసినవార మగుదుము. కావున నీవు నిశ్చలభక్తిపూర్ణహృ దయముతో నతని నర్చించి సంతసింపఁజేయ వలయును. నీ వట్లొనర్తువేని కడుశ్లాఘనీయము. కాని నీయభిప్రాయము వేఱువిధముగా నున్నట్టు లున్నది. శ్రీకృష్ణునకు లంచమిచ్చి సంప్రీతునిఁ గావించి మనపక్షమునకుఁ ద్రిప్పఁజూచు చున్న ట్లున్నది. కావుననే మనమందిరములందుఁ గలసకలోత్కృష్ట పదార్థములను నాతని కిచ్చెద నని పల్కితివి. అర్ధరాజ్యము

న కర్తృ లగుపాండవుల కయిదూళ్లయినను నీయఁ జాలని లోభి వగునీ వా మైదూళ్ళకంటెను నెక్కుడువిలువఁ గలప దార్థముల నాతని కెట్లియ్య సాహసించితివో తెలియఁజాల కున్నాను. ఆహా! నీవెంత వెడఁగ వగుచున్నావు! శ్రీకృష్ణుఁడు భక్తిచే సంతసించునట్లు పదార్థములచే సంతసింపఁడు. మానవుఁడు భక్తిహీనుఁడై మేరుసదృశపదార్థం బిచ్చినను నతఁడు దానిని దృణప్రాయముగా నిరసించును; భక్తిపూర్వకముగా నొక పుష్ప మొసఁగినను నతఁ డత్యాదరంబునఁ గైకొనును. ఈయర్థమును నీవు తప్పక గమనింపుము. ఆ యచ్యుతుని భక్తిచే నారాధింపుము. అర్జునుఁ డాతనికిఁ బరమ భక్తుఁడు. కావుననే యతఁ డర్జునుపక్షపాతి యై వర్తించు చున్నాఁడు. నీవు శ్రీకృష్ణుని మనపక్షమునకుఁ ద్రిప్పఁ దలంచి తివేని యర్జునునికంటె నధికభక్తుఁడవు కావలయును. నీ వసదృశ మగుభక్తి చూపుదేని కృష్ణుఁడు నీపక్ష మవలంబించును. కాని మనమనస్సు భక్తిమార్గమున నెలవారలు పడి యుండ లేదు. మన మెట్లు కృష్ణుని వశ్యము గావించుకొనఁ గలము? మన మెట్టికానుక లిచ్చినను నేకాంతభక్తుఁ డగున ర్జునుని విడిచి కృష్ణుఁడు మనపక్షమునకు వచ్చునా? అ ట్లెప్పటికిని గాదు. అర్జునుని భక్తియు నచ్యుతునౌదార్యంబును నీ వెఱుంగనిది కాదు.

"నీవిలఁ జేసెడి నొకనేర్పున కౌరిక లంచ మిచ్చి స
ప్రీతునిఁజేసి కార్యగతి భేదము సేయఁగఁ జూచె దిందుచే

లైనఁగదే సుమేరుసదృశార్థము సూచియుఁ బార్థంబాయునే
యాంచను క్రీడిక్రీడియును నచ్యుతు పెంపును నీ వెఱుంగవే”

అనారాయణుఁడు కోరినదానిని మీరు మృదువుగ నెఱ వేర్చకేని యదియే యతనికి వేయుపదార్థము లొసంగుట. అంతకుఁ దెప్ప నతనికి సంతృప్తికర మగువస్తువు లేదు. ఇఁక నీదురుద్దేశమును విడిచి భక్తిపురస్సరముగ వర్తింపుము.

ఇట్లు రాజ్యలోభముచే ధృతరాష్ట్రుఁడు పలుపోకలఁ బోవు చుండ విదురుఁడది తనబుద్ధిచాతుర్యముచేఁ దెలిసికొని హితోపదేశము చేసి యతనిని యుక్తమార్గమునకుఁ ద్రిప్పు చుండెడివాఁడు.

విదురుఁడు ధర్మజ్ఞుఁడును నీతిజ్ఞుఁడును లోకవేదియు నగు టయే కాక వైష్ణవభక్తాగ్రేసరుఁ డని కూడఁ జెప్పవలసి యున్నది. ఈయంశమును నిశ్చయింప నిచ్చటఁ గొంచెము వ్రాసెదను.

ధృతరాష్ట్రుఁడు రాజ్యాధికారజ్ఞ; చంద్రవంశాలంకారాభూ తుఁడగుటచే సత్త్వమతిశ్రీయుఁ డనుటకు సందియము లేదు. అతఁడు కృష్ణునకు గొప్పవిందు చేయఁదలంచి బహు పదార్థములు సేకరించి సూపవిద్యానిపుణులచే వండింపించి యాయత్తము చేసియుండెను. బంధుకోటిలోనివాఁ డగుకృ ష్ణుఁడు తన్నుఁ గాదని వేఱొకరియింట భుజింపఁ డన్నన మ్మకము ధృతరాష్ట్రునికిఁ గలదు. కాని కృష్ణుం డట్లు చేయ క తనభక్తాగ్రేసరుఁ డగువిదురునింట విందు గుడువ నిశ్చ

యించెను. తమయింట మాని దాసీపుత్రుఁడగు విదురుని యింట భుజించుట తగదనియుఁ గుడిచి కూర్చుండినపిమ్మట రాయబారపుఁగార్యము దెలుపుట యుక్తము గాని కార్యనిర్వహణానంతరముననే భుజించెద ననుట యనాలోచిత మనియు దుర్యోధనాదులు పలికిరి. కాని నారాయణుం డామాటలను లక్ష్యము సేయ లేదు. అతఁడు దుర్యోధనునిఁ జూచి "బావా! నీపలుకు లసంగతములు. కార్యప్రధాను లగువారికి భోజనముతోఁ బని లేదు. నాకుఁ గార్యము ప్రధానము. కాని భోజనము కాదు. ఇంతకును నీయింట భుజించుట నాకుఁ దగదు. నీవు నాకుఁ బరమశత్రుడవు. శత్రునియింటఁ గుడువ రా దని నీతిజ్ఞులు చెప్పుదురు. నేను నీకు శత్రుత్వ నెట్లయితి నని యందు వేని వినుము. పాండవులు నాకుఁ బంచప్రాణంబులు. ప్రాణంబులకు ద్రోహముఁ దలంచినవారు శత్రువులు కాక మఱెవ్వరు. చిన్నప్పటినుండియు నీవు పంతమునట్టి పాండవులను జంప ననేకోపాయంబులఁ బన్నితివి. అట్టినీవు నాకు శత్రుడవు గాక మిత్రుఁడ వెట్లగుదువు? కావున మీయన్నంబు లన్నియు దుష్టంబులు. విదురునియన్నంబుమాత్రమే భోక్తవ్య మని ప్రశంసించి తానంతఁ దానే విదురునియింట విందారగింప నరిగెను. శ్రీకృష్ణునివాత్సల్యమునకు విదురుఁ డెంతముఖ్యస్థాన మయ్యెనో చూడుఁడు. మఱియు దేవదేవుఁ డగు శ్రీకృష్ణుఁడు తనయింట విందారగింప వచ్చె నని తెలిసినప్పుడు విదురునకు గల్గినయానంద

మునకు మేర లేదు. అతఁడు పరమభక్తితోఁ గృష్ణునకుఁ బూజ సల్పి యప్పటికప్పుడు సిద్ధము చేయించినహృద్యాప దార్థములచే సతనికి విం దిడి సంతృప్తి గావించి, యోగిజన హృదయగమ్యుఁ డగునద్దేవున కిట్లు ప్రత్యక్షముగా నాతిథ్య మిచ్చుభాగ్యము లభించుటచేఁ దన్నుఁ గృతకృత్యుని గా భా వించుచు భయభక్తివినయంబులు ముప్పిరిగొనఁ జేతులు ము కుళించి "ఓగోవిందా! నీవు నాయందుఁ జూపినవాత్సల్య మింత యని చెప్ప వీలు లేదు. బ్రహ్మాదాదులచేఁ గీర్త నీయుఁడ వగునీవు హీనజనుఁడ నగునాయింటి కతిథి వయితి వి. ఇదియే నాకుఁ బరమధనము. ఇదియే నాకుఁ బురుషార్థ ము. ఇదియే నాభాగ్యాతిశయమును వెల్లడించు చున్నది. ఇఁక నాకుఁ గావలసిన దేమి? నేను ధన్యుఁడ నయితిని. నా జన్మము ధన్య మైనది. నాగృహము ధన్య మైనది. నాయం తటిభాగ్యవంతుఁ డీలోకంబున నెచ్చటను లేఁ డని పలుకు చు భక్తిభావంబున నర్ధనిమీలితము లగునేత్రములనుండి యానందబాష్పములఁ గురియించుచు సకలోపచారంబులు గావించెను. ఇందువలన విదురుఁడు భక్తాగ్రేసరుం డని చె ప్పుట కెట్టిసందియమైనను గలదా?

శ్రీకృష్ణునకు విదురునియందు వాత్సల్యమే కాక యధిక గౌరవముఁగూడఁ గలదు. అతఁడు విదురుని గార్యాలోచన మడుగుటయే కాక దుర్యోధనునిసభామందిరంబు చొచ్చు నెడ భీష్మాదులును, దుర్యోధనాదులును నటుండ వారిఁ

గా దని విదురునిహస్తమొకచేతితోను తనసోదరుఁ డగుసాత్యకిహస్తమింకొకదానితోను, నవలంబించి నడిచి విదురుఁడు తన గౌరవమున కత్యంతపాత్రుఁ డన్నయంశమును సభామధ్యమున వెల్లడించెను. మఱియు ధృతరాష్ట్రునిసన్నిధానమునఁ గృష్ణుండు రాయబారవృత్తాంతము విన్నవించునప్పుడుఁగూడ విదురునిఁ దనచెంతఁ గూర్చుండఁ బెట్టుకొని గౌరవించెను. ఇట్లు శ్రీకృష్ణునిసమాదరంబునకుఁ బాత్రుండగుటకు విదురునిసత్ప్రవర్తనయు భక్తియుఁ దప్ప వేఱు కారణంబు లేదు.

ఇట్టి విదురుండు తనసత్ప్రవర్తనముచేఁ బెక్కండ్రప్రీతిగౌరవములకుఁ బాత్రుఁ డయ్యెను. కుంతీదేవి శ్రీకృష్ణునితో సంభాషించునప్పుడు "కృష్ణా! విదురుఁడు సద్గుణవంతుఁడు ధర్మపరాయణుఁడు. తనకన్నులయెదుట నధర్మము వర్తించు చేని చూచి సహింపలేక దానిని దుదముట్టింప మిక్కిలి ప్రయత్నించును. చూచితివా నాఁడు సభలో మనద్రౌపది యవమానిత యగునపుడు చూచి సైరింపలేక భీష్మాదులవైపు దిరిగి "అయ్యా! సభలో నిట్టియధర్మము వర్తిలుచుండ నవలోకించి యూరకుండుట ధర్మముకాదు. ద్రౌపది యడిగినధర్మసందేహమును దీర్పరేమి. అట్లు దీర్పరేని సభ్యులు మహాపాతకమును బొరయుదురు. కావున నుపేక్షింపక యీధర్మసంశయమును దొలఁగింపుఁ" డని సభ్యులను బ్రోత్సాహించుటయే కాక తనకుఁ దాఁ గూడ నందులకు య

త్నించెను. దుర్యోధనాదులకు జంకక యిట్లు ధైర్యముతో వర్తించువాఁడు విదురుఁడు దక్కవే ఱొకఁడు గాన రాఁడు. లోక మిట్లు నిలిచి యుండుటకుఁ విదురునిసత్ప్రవర్తనమే యాధార” మని ప్రశంసించినది.

క. విదురుం డొకరుఁడు దక్కఁగ
సదస్యు లెవ్వరును ధర్మసంక్షయ మిది గా
డను నాగ యాత్మనిశ్చలము
నను రేలోకమునకుఁ జెందుదురు దలఁపంగన్.

ఇట్లు శ్రీకృష్ణభగవానునికిని, భీష్మాదికులవృద్ధులకును, గుంతీప్రభృతు లగుసంతఃపురస్త్రీవర్గంబునకును గూడ శ్లాఘనీయుఁ డగువిదురుఁడు గుణములచే నింక నెవ్వరిస్తోత్రమునకుఁ బాత్రుఁడు గాఁడు.

పదవ ప్రకరణము.

విదురుఁడు శ్రీకృష్ణునిఁ గలుగుట.

కృష్ణునిరాయబారము ముగిసినది. కాని ఫల మేమియును లేక పోయెను. కృష్ణునిప్రయత్న మంతయును వ్యర్థమయ్యెను. మనోరంజకములు యుక్తియుక్తములు సర్వసాధనములు శ్రేయోదాయకములు నగునమ్మహానుభావునివచనంబులు కౌరవులతలల కెక్కలేదు. అతఁడు చెప్పఁ దలంచినంతయుఁ జెప్పి మూర్ఖు లగుకౌరవులయొద్దఁ దనపల్కులు నిష్ఫలంబు లని యోజించి దుర్యోధనునితో నిఁక యుద్ధమన్న

ద్ధుఁడవు కమ్మని హెచ్చరించి వెడలి పోయెను. ఇఁకఁ గురు
పాండవయుద్ధము జరుగు నని యందఱును నిశ్చయించిరి.
ప్రజ లందును సైనికులందును గలవరపాటు హెచ్చయ్యె
ను. దుర్యోధనాదులధీరవచనములు విన్నప్పుడు తప్ప దది
తరకాలముల ధృతరాష్ట్రునిహృదయము కంపించి పోవుచుం
డెను. కృష్ణుఁడు వెడలినపిమ్మట సంతతవిచారముచే నయ్యం
ధరాజునకు సరిగా నిద్రాహారంబులు లే వయ్యెను. అందుచే
నతఁడు తొంటివలె విదురునిహితోపదేశ మనెడిసుధారసధా
రాసేచనమునఁ దనహృదయసంతాపమును దీర్చుకొన నెం
చి విదురునిఁ బిలిపించి కూర్చుండు మని నియోగించి కాఁ
గలకార్యసరణినిగూర్చి యడిగెను. పరమేశ్వరుఁ డగుకృష్ణు
నిరాయబారమును నిరసించినప్పటినుండియు విదురునకుఁ
బూజ్యుఁ డయినను దనసోదరునిపై మిక్కిలికోప ముదయిం
చెను. ఇప్పు డతనికి ధృతరాష్ట్రునివచనములచే నోడ లం
తయును మండఁ వొచ్చెను. తనహితోపదేశప్రకారము నడ
వలేనప్పుడు తే న్నిట్లములు బొందుదు రని విదురునితలంపు.
వచ్చినకోపము నడంచుకొని విదురుఁడు రాజును గాంచి
యి ట్లనియె. సోదరా! కార్యగతినిగూర్చి యిదివఱ కనేక
పర్యాయంబులు నీ కుపదేశించితిని. కాని నాయుపదేశము
లు నీతల కెక్క లేదు. ఇట్టిచో నాయుపదేశములవలనఁ బ్ర
యోజన మేమి? నామాటలు వ్యర్థ మగుటయే కాక మీఁ
దు మిక్కిలి మీకుఁ గోపముగూడఁ గల్గుచున్నది. అయినను

హితోపదేశమునుండి నేను విముఖుఁడను కాను. ఉత్తమపురుషుఁడు తనవారి కాపద సంభవించునెడ ముందుగానే తెలిసికొని దానిని వారింప వలెను. అట్లొనర్చుట నాధర్మము. రాజేంద్రా! నీయుపేక్షవలనఁ గురుపాండవయుద్ధము పొసఁగినది. అది దావాగ్నివలె వంశనాశనము చేయకుండ విడిచి పోదు. సామాద్యుపాయములలో దండోపాయ మధమసాధన మని నీతిజ్ఞులు పలుకుదురు. అట్టియధమసాధనమవలంబించి ధనమానప్రాణములతోఁ గూడ వంశనాశమొనర్చుకొన నేల తలంచెదరు? పాండవులు యుద్ధమునకుఁ దరలి రాకముందే యిప్పుడైనను నీకొడుకుబుద్ధి త్రిప్పి వారితో సంధి చేసికొన యత్నింపుము. ఇంకను నిప్పటికిఁ గార్యము మించి పో లేదు. త్వరపడుము. లేనిచోఁ దరువాతఁ బశ్చాత్తాపతప్తులము కావలసి వచ్చును. యుద్ధంబున మీకు జయం బలవడుట యసంభవము. నీతనయులపేరు విన్నంత మాత్రముననే నడుమఁ ద్రొక్కఁబడిన కాలభుజంగమువలెఁ గోపంబున రోజుచున్నభీమునినుండి నీతనయులు ప్రాణసంరక్షణము గావించుకొన లేరు. నే నిట్లుమాటలాడు చున్నా నని కినియకుము. హితుఁడగువాఁడు ముఖప్రీతివచనములుగాక యదార్థము చెప్పవలయును. రాజా! లోకములోఁ గార్యసాధనమునకు దైవపౌరుషంబులు రెండును గావలయును. ఒకప్పుడు పురుషయత్నము లేకుండఁగనే దైవమువలనఁ గార్యము ఫలింప వచ్చును. గాని దైవబలశూన్య మగు

పౌరుష మెప్పుడును గార్యకారి కాదు. కావున నీకొడుకు లెంతబలవంతు లయినను నెంతటిసైన్యము గలవారైనను దైవబలంబు లేనప్పుడు వారు తృణప్రాయులనుటకు సందియ మున్నదా? మనకొక్క పౌరుషముమాత్రమే కలదు. పాండవులకు రెండునుం గలవు. పరమేశ్వరుఁ డగుశ్రీకృష్ణుఁడు సంతతమును "మమప్రాణాహిపాండవా" యని పలుకుచు వారిపక్ష మవలంబించి వారి కెట్టియిక్కట్టులు ప్రాప్తించినను నవలీలఁ దొలఁగఁద్రోయుచు నున్నాఁడు. ఆభగవంతుఁ డాదరుఁడై యుండఁ బాండవులకపజయ మెట్లు సంభవించును? వారి కిట్లు దైవబలమే కాక పౌరుషము గూడ జాలఁ గలదు. దిగ్విజేత లని ప్రసిద్ధి కెక్కినరాజులు పెక్కండ్రు ధర్మరాజునకు సహాయు లయి యున్నారు. ఇంతియ కాక యాదవులు బహుపరాక్రమశాలులు. వారికెల్లరకును గృష్ణుఁ డధినాథుఁడు. అతఁడు వారిసందఱను దనయాజ్ఞలో మెలపుకొనుచున్నాఁడు. అట్టిశ్రీకృష్ణుఁడు పాండవులకు బంధువై, హితుఁడై, సహాయుఁడై, మంత్రియై వర్తించు చున్నాఁడు. ఇట్లు దైవపౌరుషంబులు గలపాండవులు జయ మందుటకు సందియ మేమి యున్నది. నీకుమారులకు దైవబలము లేదు. వారు దైవాగ్రహమునకుఁ బాత్రు లయి యున్నారు. దైవవిరోధి యగుమానవుఁడు తాఁ జచ్చుటయే కాక కులమునుగూడ నశింపఁ జేసికొనును. కావున నీవు మునుముందుగనే కనుగలిగి పాండవులతో సంధిచేసికొనుము. నీకొడుకు కం

దుల కంగీకరింపనిచో “త్యజేదేకం కులస్యార్థే” యనునట్లు దుర్యోధనుని దూరముగాఁ ద్రోలిమి తక్కినకులమును సంరక్షించుకొనుము. కాలవిలంబము చేయకు” మని యుపదేశించెను.

ఈయుపదేశమును విని ధృతరాష్ట్రుఁ డాలోచించు చుండ దుర్యోధనుఁడు విని యాజ్యధారాప్రజ్వలితుం డగువీతిహోత్రునిచందంబున మండిపడి పండ్లు పటపటగొఱుకుచు, క్రోధాతిరేకంబునఁ బెదవు లదర తనయొద్ద నున్నకర్ణాదులు వినుచుండఁ దండ్రిసముఖమునందే సాధుశీలుఁ డయినవిదురు నిట్లు తిరస్కరించుచుఁ బలికెను. “ఓయీ! నీవుదాసీకుమారుఁడవు. అయినను సన్మానకాదులు నిన్నాదరించుటం జేసి యింతవఱకును నిన్నాదరించు చున్నాను. ఇట్లుండి నీవు నిన్ను మఱచిపోయి నోటికి వచ్చిన ట్లెల్ల నదరుచున్నావు. ఆనీదారుణవచనములను విని మూర్ఖుండ్రిసహించిన సహించుఁగాక. నేనుమాత్రము సహించువాఁడను కాను. నీవు నీటి లోతున్నఁడవు. యుక్తాయుక్తంబు లెఱుఁగనివాఁడవు. సర్వదా మాయన్నము కడుపునిండ మెక్కుచు, దిన్నయింటికే కన్నములు త్రవ్వి” నట్లు మాకే హాని గోరుచుందువు. నీవు మాశత్రువులలోఁ జేరినవాఁడ వగుటం జేసి నీవును మాకు శత్రువవే? ఇట్టి నీమాటలను గౌరవించువా రెవ్వరు నిచ్చట లేరు. నీవంటివాఁ డుండిన మా కీడుఁ జేయు మాటాట సిద్ధంబు. కావున నీ విటనుండఁ జనదు. నీయిష్టము వచ్చినచో

టికిఁ బొమ్మని యెను.

దుర్యోధనుఁ డిట్లు పలుకుచున్నప్పుడు ధృతరాష్ట్రుఁడు విని యూరకుండెను గాని కొడుకు నానంతయుఁ గోపింప లేదు.

విదురుఁడు దుర్యోధనునిపలుకులు చెవులకు ములుకులవలె నాటినఁ గటకటంబడి, తన్నుం దెగడుటచే వచ్చినకోపంబు నడంచుకొని యట్టివానితో మాటాడుట నిష్ఫలమని చేత నున్నధనుర్బాణములు విడిచిపెట్టి రాజసమ్ముఖమును బాసి వెడలి వచ్చెను.

అనంతరము విదురుఁడు మనస్సున నెంచుచుఁ గురుపాండవ యుద్ధము తప్ప దనియు, నిటనుండినఁ జిత్త సమాధానసుఖ మనుభవించుచుండుటకు భగవదుపాసనముహేతువని యెన్నుకొనుచుఁ బరమేశ్వరునకు నత్యంతప్రియంబులును విహారభూములు లగు పుణ్యక్షేత్రముల సేవించుకొనుట యుక్తమని మనసునఁ దలపోసి యెవ్వరికిని జెప్పకుండ హస్తినాపురంబు వెడలె.

విదురుఁ డిట్లు దేశాటనంబునకు దొరకొని పరిశుద్ధచిత్తవృత్తియై, మనోహరము లగుదివ్యమందిరములతోను, సకలకుసుమఫలభరితతరునికరమ్ము లగునుద్యానములతోను, సమున్నతము లగుక్రీడాపర్వతములతోను, నానావిధపుష్పలతావృతంబు లగుపొదరిండ్లతోను, నొప్పుచున్నపురంబులఁ జూచుచు నిర్మలోదకప్రవాహశోభిత లగునదులందుఁ గ్రుంకు లిడుచు, బరమేశ్వరుని నానావిధదివ్యరూపంబులతో వి-

రాజిల్లుపుణ్యక్షేత్రములఁ దిలకించుచుఁ నవ్యభిచరిత యగుభ క్తిగలవాఁడయి, పవిత్ర మగుజీవనముగలవాఁడై కటికినేలఁ బండుకొనుచు, జటావల్కలాంబరములఁ దాల్చి యెవ్వరికిని దెలియఁబడకుండ వర్తించు చున్నవాఁడై, సంతతమును హరిసంప్రీతిదాయకము లగువ్రతముల నాచరించుచు భరత వర్షమునం దంతటను గ్రిమ్మరెను. ఆసమయమున విదురుఁ డొకచోట రెండువెదుళ్ళవలన జనించినయగ్ని సమస్తవనం బును దహించినచందమునఁ గురుపాండవవిరోధము సమ స్తరాజక్షయమును గావించె ననియు, నిట్లు యుద్ధంబున జ యింపఁబడినభూమండలమును ధర్మరాజేకాతపత్రముగా నే లుచుండె ననియు విని మిగులవిచారించుచు జ్ఞానాతిశయము న బంధునాశనజనితదుఃఖమును దొలగించుకొనితీర్థయాత్రా పరాయణుండై, పశ్చిమాభిముఖముగాఁ బోయి సరస్వతీన దీనిర్మలోదకంబునఁ గ్రుంకు లిడి యచ్చట నున్నపదునొకం డుతీర్థంబులను సేవించెను. మఱియు ఋషినిర్మితములు దేవ నిర్మితములు శంఖచక్రాదిహరిచిహ్నవిరాజితములు నగుదేవ మందిరములఁ బ్రవేశించి యాయాదేవతల భక్తియుక్తుఁడై పూజించి విదురుఁ డటఁగడలి సకలసంపదలతోఁ దులదూఁ గు చున్నసౌరాష్ట్రమును జేరి యచ్చటివిశేషము లరసి సం తుష్టహృదయుఁ డయ్యెను. పిమ్మట నతఁడు మత్స్యదేశంబు న కరిగి యందలి పుణ్యతీర్థములను సేవించుచు, నిక్షేపకురు జాంగలాదిదేశములఁ గ్రిమ్మరి కొంతకాలమునకు యమునా తీరమును జేరెను.

పదునొకండవ ప్రకరణము.

అనంతరము విదురుఁడు లోకపావనియు, మహానదులలో నొకటియు నగుయమునలో యథావిధిస్నాన మాచరించి నిరస్తసమస్తసంతాపుఁడై క్షౌమవస్త్రంబుభాతి నతిధవళంబును, నతివిమలంబును, సికతిలంబును నగుతదీయతీరంబున నుపవిష్టుండయి యీశ్వరారాధనమును గావించుచున్నసమయంబున, శ్రీకృష్ణానుచరుండును, బుద్ధిమంతుఁడు, బృహస్పతిశిష్యుఁడు, పరమభాగవతోత్తముఁడు నగునుద్ధవుఁ డచ్చటి కరుదెంచెను. విదురుం డమ్మహామహునిఁ గాంచి సంతసముతో డాయం జని కౌఁగిలించుకొని యుచితమర్యాదలాచరించి యొక్కచోఁ గూర్చుండి యతనితో నిట్లనియె.

విదురుఁడు కృష్ణాదులకుశలం బడుగుట.

ఓమిత్రమా! చిరకాలంబునకు నిన్నుఁ జూడఁ గంటిని. భవదీయదర్శనలాభంబున నే నమితానందము నొందుచున్నాను. ద్వారకానగరంబున మనబంధువు లందఱును సుఖులే కదా? బలరామకృష్ణులు పురాణపురుషులు. వారు బ్రహ్మప్రార్థన మంగీకరించి భూభారమును దీర్ప నవతరించిన మహానుభావులుకదా! వారు సమస్తదుష్టసంహారంబు గావించి తా మవతరించినకార్యమును సంపూర్తి గావించుకొని యున్నారు. ఆమహాత్ములకు క్షేమమేకదా? వారిజనకుండగు వాసుదేవుండు కురువంశసంభూతుల మగువారికి మిత్రుండే కాక బాంధవుఁడు. అతనికిఁ గలసోదరప్రేమ లోకములో

వే లోకరికి లేదు. అట్టివసుదేవుడు సుఖియై యున్నాఁడా, మఱియు నుగ్రసేనుఁడు, యదు, వృష్ణిభోజాంధకు లనుప్రజల కధిపతి యై వర్ణాశ్రమధర్మములు చెడకుండ వారిని దన శేముషీవిశేషమునఁ బాలించుచుఁ బరమేశ్వరుఁడగుకృష్ణునియనుగ్రహంబునకుఁ బాత్రుఁ డయినవాఁడు. ఆయుగ్రసేనుఁడు సుఖియేకదా? కృష్ణుని పెద్దకుమారుఁ డగుప్రద్యుమ్నుఁడు పూర్వభవంబున మన్మథుఁడేకదా! రుక్మిణీదేవి యెన్ని నోనోములు నోఁచి దైవానుగ్రహమువలన నామన్మథునిఁ గుమారునిగాఁ గాంచినది. అట్టిప్రద్యుమ్నుఁడు సుఖియేకదా? సాంబుఁడు జాంబవతీదేవిముద్దుకుమారుఁడు అతఁడు కుమారస్వామియవతారమని చెప్పుదురు. జాంబవతి శివపూర్వపుణ్యవిశేషమువలన నట్టిసుపుత్రునిఁ గాంచఁ గల్గినది. ఆసాంబుఁడు క్షేమముతో వర్ధిల్లు చున్నాఁడా? శ్రీకృష్ణునిసహోదరుఁడును సవామాస్యవిదుఁడును, నర్జునునివలని సకలధనుర్వేదారహస్యములఁ గాంచి యున్నవాఁడు నగుసాత్యకి కుశలియేకదా? విష్ణుభక్తాగ్రేసరుండును, వివేకసంపన్నుఁడును, బాపరహితుఁడు నగునక్రూరునకు క్షేమమేకదా? దేవకీదేవి పరమపతివ్రతలలో మూర్ధన్యురాలు. ఆమె మహాభాగ్యవతులలో భాగ్యవతి యాగరూపార్థమును దాల్చినశ్రుతివలె నామె భగవంతునిగర్భంబున దాల్చినది. ఆయుత్తమ బాలికిఁగుశల మేకదా? అనిరుద్ధుఁడు మొదలగు యాదవకుమారు లందఱును సుఖవంతులే కదా? ఓమహాత్మా! ఇఁక హస్తినాపుర

వృత్తాంతము లేమి? తనకు భుజసమానులగు కృష్ణార్జునులచే
సంపాదింపఁబడిన రాజ్యమును ధర్మయుక్తముగా ధర్మరాజు
పాలించుచున్నాఁడా? కృతాపరాధులు కౌరవుల పేరు విన్నం
తనే నల్లత్రాఁచువలె మహాకోపముతో బుసకొట్టుచుఁ దనపా
దతాడనములచే భూమి యల్లలనాడ నతివిచిత్రగతి గదాయు
ద్ధము చేసి కురుకుమారులనందఱను సంహరించిన మహాభుజ
శాలి యగు భీమునకు క్షేమమే కదా? తనధనుర్విద్యాపాండి
త్యముచే మాయాకిరాతుఁడగు నీశ్వరుని మెప్పించి పాశుపత
గొన్న యర్జునుండు తనశత్రువులనందఱను జయించి సుఖము
గావర్తించుచున్నాఁడు కదా? కుంతీదేవికి ముద్దుకుమారులగు న
కులసహదేవులు స్వర్గమునుండి యమృతముఁగొని తెచ్చిన గ
రుత్మంతునివలె శత్రుపురములనుండి ధనంబులఁ గొనివచ్చు
చుఁ గుశలులై యున్నారు కదా? అతిరథశ్రేష్ఠుఁడును దనకుఁ
బ్రాణపదంబునగు పాండురాజు మునిశప్తుఁడై పరలోకమునకుఁ
బోవుచుండఁ బుత్రసంరక్షణార్థమై సహగమనము మాని ప్రా
ణములు నిలువఁబెట్టుకొన్న యుత్తమురాలగు కుంతీదేవికిఁ గు
శలమే కదా? ఓయుద్ధవా! తండ్రి లేని పాండవులను జక్కని
ప్రేమతోఁ జేరదీసి పెంచుట ధృతరాష్ట్రునికి కర్తవ్యమై యుండ
నాతఁడు న్యాయాన్యాయంబులను గుణావగుణంబులను బాటిం
పక దుష్టబుద్ధి యగు కొడుకు ననుసరించి ధర్మరాజాదులకు
ద్రోహము చేసి యున్నాఁడు. మావంటి హితులు చెప్పు హి
తోపదేశ మతని చెవి కెక్కలేదు. నాహితవచనములు వినక

పోవుటయేకాక నన్ను నాదుర్యోధనుండు నానాదుర్భాషలా డి పురమునుండి పొమ్మనుచుండ నిది తెలిసియునామహారా జూరకుండెను. కులనాశనమున కతనియుపేక్షయే కారణముసు మా? నే నట్లు తిరస్కృతుండనై హస్తిపురివెడలి ప్రచ్ఛన్నవేషధారినై తీర్థముల సేవించుకొనుచు, నత్యాశ్చర్యాకరంబగుజగంబును వీక్షించుచు సంచారమొనర్చుచున్నాను. అందువలన నామనంబునిర్మలమై నిశ్చలమై శ్రీకృష్ణునియందుఁ బొందుపడియున్నది. ఆహా! శ్రీకృష్ణునిచర్యలు వర్ణనాతీతములు గదా? అభిజాత్యాదులవలన మదాంధు లయి వర్తించుదుష్టక్షత్రియులను బరిమార్చి భూభారమును దీర్ప నెంచియే భగవంతుఁ డగుకృష్ణుఁడు భారతయుద్ధకారణంబున వారినందఱ నొక్కచోఁ జేర్చి చంప నిశ్చయించుకొనెను. కావున నే రాయబారమునాఁడు సభలోదుర్యోధనుఁడు తన్నుదుర్భాష లాడినను సహించి యూరకుండెను. లేనిచో దుష్టాత్ముఁ డగుదుర్యోధనుని సంహరింపలేకపోవునా? నాటికృష్ణుని క్షమాగుణమునకు మేమందఱ మాశ్చర్యచకితుల మయితిమి. ఆహా! పరమేశ్వరుని సంకల్పము దెలిసికొన దురవగాహము కదా! లోకములోఁ జనభక్తుల నుద్ధరింపనవతరించిన యాకృష్ణునిక్షేమోదంతమును దెలుపుమా! నామనసు మిగులఁ గుతూహలపడు చున్నది. అని యత్యాదరంబున నడుగుచున్న విదురునిఁ గాంచి యుద్ధవుండు సంభవించినయాపద నెట్టు లితనికి దెల్పుదు నని విచారించుచుఁ గన్నుగవనుండి పొడము

జలధారలను దుడిచికొని యొక్కపరి శ్రీకృష్ణభగవానుని స్మరించుకొనుచు నెలుంగు రాల్పడ మెల్లమెల్లన విదురున కిట్లనియె.

ఉద్ధవుఁడు విదురునికిఁ గృష్ణనిర్యాణమును జెప్పుట.

ఓవిదురా! మాకుశల మేల యడిగెదవు? దాని నే నేమని చెప్పఁగలను? కృష్ణుం డనుచండభాను వస్తమించుటం జేసి కాలమనెడిమహాసర్పము నిరర్గళముగా మాగృహములందు సంచరించుచు మాయాదవు లందఱ ప్రాణవాయువుల నపహరించినది. అక్కటా! భూలోక మిఁక దురదృష్టమయినది. అందులో యాదవులు మిక్కిలి దురదృష్టవంతులని చెప్పవలయును. సముద్రమందు జరించుజలచరములు మహానావనుజూచి దానిని దమవంటిజంతువును గానే భావించును గాని సాగరతరణసాధన మని భావింప లేవు. అట్లే యజ్ఞానాంధకారమున మునిఁగినయాదవులు తమతో వసించి యున్నకృష్ణునిఁ దమబోటియొకసామాన్యమానవునిగా నే భావించిరి. కాని భీకరసంసారసాగరతారకుం డగుపరమేశ్వరుఁడని గ్రహింప లేక పోయిరి. ఓవిదురా! ఆకృష్ణుఁడొనర్చిన చర్య లత్యద్భుతములుగదా? అతఁడవతరింపఁగానే వసుదేవుఁడు కంసభయంబున నతని నందునియింటఁ జేర్చెను. అతఁడచ్చట దినదినప్రవర్ధమానుఁ డగుచుండెను. అది తెలిసికొని కంసుఁడాత్మమృత్యుకారకుం డగు కృష్ణునిఁ జంప నెన్నియోమారణతంత్రములుపన్నెను. వానినెల్ల మాయామా

నుష వేషధారి యగుకృష్ణుఁడే స్వయముగా నడఁగించెను. ఇంతయేల? అతఁడు శిశు వయి యుండగనే పూతన యను రక్కసి పాలిచ్చునెపమున నతనిఁ జంప యత్నించి యతని చేతనే సంహరింపఁబడియె. పిమ్మట శకటాసురుఁడు వత్సా సురుఁడు ధేనుకాసురుఁడు మొద లగువా రెందఱో యత నిఁ జంపఁ వచ్చిరి. భయంకర మగు రాక్షససమూహములతోవ చ్చిన యాదురాత్ములను బాలుఁ డగునాకృష్ణుఁడే యాయా యుపాయములచే నుక్కడించెను. దేవేంద్రుని ధిక్కరించి గోవర్ధనగిరిని ఛత్రముగా బట్టి గోగోపాలురనెల్ల సంరక్షించె ను. ఇట్టికృత్యములు మానవమాత్రు లొనర్పఁ గలరా! ఆ హా! అతఁ డొనర్చిన వన్నియు నమానుషకృత్యము లేగదా! ఇంద్రాదులను జయించి పారిజాతంబును గొని వచ్చెను. వి షానలజ్వాలాభయంకరుఁ డగుకాళియుఁ డనునాగరాజును మర్దించి కాళిందీనదిని నిష్కంటకంబు గావించెను.

మదమత్తము లై భయంకరము లయినవృషభంబుల నే డింటిని మర్దించి నగ్నజిత్తొసర్చినప్రతిజ్ఞ నెఱవేర్చి తదీయ పుత్రికను బెండ్లియాడెను. శిశుపాలజరాసంధాదిరాజలోక మును జయించి తన్నుఁ బ్రేమించినరుక్మిణిని రాక్షసవివాహ మునఁ బరిణయ మాడెను. ఇంతయేల? చిన్నతనంబున సాం దీపనివలన విద్యాభ్యాసమొనర్చుచు మృతుఁ డయినతదీయ పుత్త్రకుని గొని తెచ్చి బ్రతికించి యతనికర్పించుకొనెను. ఓ విదురా! శ్రీకృష్ణునియద్భుతకృత్యముల నిట్లింతని వర్ణింపఁ

గలను? ఆపరమేశ్వరుఁ డి ట్లవతరించి దుష్టరాజలోకంబును రాక్షసలోకంబును సంహరించి భూభారమును దీర్చెను. కురుపాండవ యుద్ధమును గల్పించి దానివలన భూభారమునుబూర్తిగాఁ దొలఁగించెను. అనన్యహతు లగు యాదవులనందఱను దుదముట్టించిన గాని తనసంకల్పము నెఱవేఱ దని యెంచి వారినందఱను బ్రభాసతీర్థమునకు గొంపోయి వారిచే స్నానాదులను జేయించి దేవపితృతర్పణంబులు గావింప నాజ్ఞాపించి యనంతరము వారిచే షోడశమహాదానంబులను జేయించెను. ఆపిమ్మటవాసుదేవుఁడు వారితోఁ గూడ నట భుజించి యాయాదవులచే మద్యపానము చేయించెను. దానివలన వా రుచితజ్ఞానశూన్యులై యొకరినొక రధిక్షేపించు కొనుచు మద్యదోషమువలన విపరీతచిత్తు లయి రెండుపక్షము లయి సంకులసమరముగావించి పరస్పరహతు లయి సాయంసమయమునకుఁ బూర్తిగా నశించిరి. వేణుమ స్తనజనిత మగు దావాగ్నివలన వనమంతయును భస్మీభూతమై నట్లు యాదవులలో నొకరిద్దఱకు సంభవించిన విరోధము సకలయాదవ సంక్షయకారి యయ్యెను. భగవంతుఁడు యాదవనాశమును జూచి దానితోఁ దనయవతారకృత్యము పూర్తిగా నెఱవేఱినదని గ్రహించియచ్చటనుండి సరస్వతీనదికరిగియందు మునుక లిడి తత్తీరంబుననున్న యశ్వత్థపాదపమూలమున నుపవిష్టుఁడయ్యెను. ఓవిదురా ఆభగవంతుఁడు మునుముందె తపంబొనర్చుకొన బదరికావనంబునకుఁ బొ

మ్మని నా కాజ్ఞాపించెను. అయినను నేను దదీయవియోగ మును భరింపఁ జాలక యతనివెనువెంటనే పోసాగితిని. త త్తరుమూలంబున ససహాయుఁడయి కూర్చుండినవాసుదేవుని గాంచిమెల్లమెల్లన వినయావనతుఁడనయి తదీయసన్నిధిని జే రియుపవిష్టుండనైతిని. ఆసమయంబున వ్యాసమహర్షిమిత్రుఁ డును భాగవతాగ్రగణ్యుఁడును నగు మైత్రేయమహాముని లోకసంచారమొనర్చుచు దైవికముగా నచ్చటికి కరుదెంచె ను. మైత్రేయుఁ డుచితమర్యాద లంది కూర్చున్నపిమ్మట భ గవంతుఁడు నన్నుఁగాంచి ఓయుద్ధవా! నీవు పూర్వజన్మమం దును నీజన్మమందును నాకుఁ గూర్చినభక్తుండవు. నాయను గ్రహంబునకు బాత్రుండ వయితివి. నీకర్మజాలమంతయు న శించినది. నీకు జన్మాంతరము లే దని పలుక నేభక్తివినయ వినమితగాత్రుండనయి యతనినుతించి తత్వజ్ఞాన ముపదే శింపుమని ప్రార్థింప న న్నతఁడు సమాదరించి యట్లు కా వించెను. పిమ్మట నతనిపాదపద్మములకు నమస్కరించి తదీ యానుమతిని దలదాల్చి భగవద్విరహము నతికష్టముచే నో ర్చి బదరికాశ్రమమునకు బోవుచు నిట్లు వచ్చితిని. భగవం తుండు నాకువలెనేమైత్రేయునకు దివ్యజ్ఞానముపదేశించి య వతారము చాలించియున్నాఁడు. ఇఁక యాదవపాండవులక్షే మోదంత మేమనిచెప్పుదును? పరమేశ్వరునిసంకల్పమునకుఁ బ్రతికూలముగా నెవ్వరు నిలువ నోపుదు రని యుద్ధవుండు పలుక విదురుండు తనబంధుమరణంబునకు దుఃఖించియు

జ్ఞానబలంబుల ధైర్యమునహించి యుద్ధవునితో" ఓయీ! నీవు భగవ దనుగ్రహపాత్రుఁడవు పరమపవిత్రుఁడవు. నీ నా భగవంతునివలన నుపదేశము గన్న దివ్యజ్ఞానము నా కొంత యుపదేశించి సన్నుద్ధరింపు మా యని ప్రార్థించెను. అందులకుద్ధవుండు "ఓవిదురా నేను దత్త్వజ్ఞానముపదేశించు నంతటి శక్తిగలవాఁడను గాను. మైత్రేయుఁడు మిక్కిలి మహానుభావుఁడు. తపశ్శాలి జితేంద్రియుఁడు తత్త్వజ్ఞాన ముపదేశించునపుడు భగవంతుఁడు సర్వదా తీర్థ సంచారము చేయుచు నడిగినవారికి జ్ఞాన ముపదేశింపు మని మైత్రేయు నకాజ్ఞాపించి యున్నాఁడు. నీ వతనిసన్నిధిని జేరిజ్ఞానంబు పడయుట యుత్తమంబని చెప్పి విదురుని వీడ్కొని యుద్ధవుండు బదరికావనంబు న కరిగెను. పిమ్మట విదురుం డుద్ధవుని పరమపుణ్యమున కాశ్చర్యము నొందుచు నతనిఁ గృతకృత్యునిగా భావించుచుఁ దీర్థసంచార మొనర్చు మైత్రేయునిసందర్శించి జ్ఞానోపదేశంబు నొంది తానును గృతార్థుఁడు గాఁ దలంచి పాదచారియై పోయిపోయి కొన్నిదినంబులకు హరిద్వారంబు చేరెను.



పండ్రెండవ ప్రకరణము.

విదురమైత్రేయసంవాదము.

విదురుఁడు పరమభక్తిసంపన్నుఁడు. నిర్మలహృదయుఁడు. పరుల కుపదేశింపఁ దానెంత సమర్థుఁడో పరులవలనఁ దా నుపదేశము నొందుటలోఁ గూడ నంతటి యభినివిష్టుఁ డనుటకు సందియము లేదు. ధర్మసంస్థాపనార్థము దేవతల కోర్కెఁ జొప్పున లీలామానుషవిగ్రహధారియైన శ్రీకృష్ణభగవానుఁడు తత్త్వజ్ఞాననిధానమును మహానుభావుఁ డగుమైత్రేయమహామునియందు నిక్షేపించి యవతారమును జాలించె నని విన్నప్పటినుండియు విదురుఁడు సంతతమును మనంబులో నెప్పు డామైత్రేయుని సందర్శింతు? ఇఁ కెప్పు డాతని వలనఁ బరమాత్మతత్త్వంబు నుపదేశంబు గాంతు నని తహతహపడుచు మైత్రేయాన్వేషణము దప్పఁ దదితరకార్యవిముఖుఁడై నిద్రాహారంబులు విడిచి రాత్రిందివములు విశ్రాంతిఁ జెందక పోయిపోయి యెక్కడో మైత్రేయునిఁ గాంచెను. అతఁ డట్లమ్మహామహుని సందర్శించుకొనఁగలిగినందులకుఁ దనయదృష్టము నెన్నుకొనుచు నతనికి నమస్కరించి తదీయ సౌశీల్యాదిసద్గుణంబుల కచ్చెరు వందుచు నిట్లనియె. "ఓమహాత్మా! లోక మంతయు సౌఖ్య మపేక్షించి శ్రౌతస్మార్తాదికర్మకలాప మాచరించు చున్నది. కాని తదాచరణమువలన సుఖము గాని దుఃఖోపశాంతిని గాని కాంచినట్లు లేదు. నీవు సర్వజ్ఞుండ వగు మహానుభావుఁడవు గాన నీకుఁ

దెలియని యంశము లుండవు ముందుగా మానవు లాచరిం పవలసినకర్మము లెవ్వియో వివరింపుము. ఓమహామునీ యా, దుఃఖమయ మైనసంసారసాగరంబునఁ బడి దరిగానక భగవ ద్భక్తివిదూరు లై యధర్మపరు లై కర్మానుగతంబు లగు శరీరంబులను దాల్చి యతిదుఃఖము లనుభవించుచు జచ్చు చుఁ బుట్టుచు నెప్పటి కయినను ముక్తి నొందజాలక పశుప్రా యు లయి వర్తించువారి నుద్ధరించుట కేకదా భవాదృశు లీ లోకంబున వర్తించు చున్నారు. కావున మావంటివారికి స దుత్తరము లిచ్చి రక్షింపుము. భగవంతుఁ డెట్లారాధించిన సంతోషించును? ఎట్లు పూజించిన నప్పరమేశ్వరుండు భక్తి నిర్మల మగుహృదయమున నెలకొని యుండును. ఏమిచేసిన చో భగవదనుగ్రహామునకుఁ బాత్రుఁ డై పురుషుఁడు దివ్య జ్ఞానము నొంద నర్హుఁ డగును? ఆపరమేశ్వరుఁడు బ్రహ్మాది రూపముల నొంది ప్రపంచము నేరీతి, సృష్టించును? ఎట్లు ప రిపాలించును? ఎట్లు లయము గావించును? ఒక్కఁ డగుప రమేశ్వరుఁడు నానారూపముల నెట్లు దాల్చు చున్నాఁడు? గోబ్రాహ్మణాదిసాధు జంతుసంరక్షణమున కై పరమేశ్వ రుఁడు మత్స్యాద్యవతారముల నెత్తి క్రీడించుచు నేయే కా ర్యము లాచరించెను? ఆలీలలను సవిస్తరముగా వర్ణింపుమా? వాని నెంత విన్నను నామనంబు తృప్తి చెంద నేర కున్నది. పరమేశ్వరునిలీలాదులను సర్వదా విను చున్నచో మానవుల హృదయములం దతఁడు నెలకొని వారిని సంసారదుఃఖవిము

ఖులనుగాఁ జేయు చున్నాఁడు? ఓమహాత్మా! సత్కథాగో ష్ఠినలన మానసము నిర్మల మగును? నిర్మలహృదయంబున సుక్షేత్రమునందువలె జ్ఞానబీజంబు లంకురించి వర్ధిల్లును. అం దువలన మానవులు క్రమముగాఁ బరమభక్తు లై సంసార విదూరు లై ముక్తిఁగాంచఁ గలుగుదురు? హరికథాశ్రవణ మువలన నిట్టిలాభ ముండఁగా వానిని విన నెవ్వఁడు కుతూ హాలపడఁడు? కావుననానాపుష్పజాతమునుండి మధుకరము మధువును గూర్చినట్లు నానాగ్రంథజాలమునుండియు సంసా రతారకము లగుహరికథలను గ్రోడీకరించి యుపదేశింపు మా? నీవు పరమాత్మతత్త్వము నుపదేశింతు వనియే నిన్ను వెదకికొనుచు నింతదూరము వచ్చితిని. దయయుంచి నా కీమహోపకార మొసర్పుమా? యని ప్రార్థించు చున్నవి దురుని గాంచి మైత్రేయుం డెంతయు సంతసించి యతని నుచితవిధముల సత్కరించి యి ట్లనియెను.

"ఓవిదురా? నీవు చేసినప్రసంగమున కానందించితిని. లోకహితార్థ మై నీ వడిగినప్రశ్నములు మిగులశ్లాఘనీయ ములుగదా? మఱియు నీవు నిర్మలహృదయుఁడవు. అశే షసుగుణసముపేతుఁడవు. నానావిధనీతిశాస్త్రపారగుఁడవు. విష్ణుభక్తుఁడవు. మాండవ్యునిశాపవశమున భూలోకమున నవతరించినధర్మపురుషుఁడవు కాని నీవు సామాన్యుఁడవా? నీవంటియుత్తమపురుషుఁ డిట్టిసత్ప్రసంగ మొనర్చుట వింత కాదు. ఓవిదురా! నీవువిష్ణుభక్తాగ్రేసరుఁడ వయి తదీయా

నుగ్రహంబునకుఁ బాత్రుఁడ వగు మహానుభావుఁడవు; ఓపు ణ్యాత్మా? నేను దైవికముగాఁ నిర్యాణకాలమునకు సరిగా నే నాకృష్ణ భగవానునిసన్నిధి కరిగితిని. ఆపరమేశ్వరుఁడు నన్నుఁ జేరఁ బిలిచి దివ్యజ్ఞాన ముపదేశించి లోకమందు విస్తరింపఁజేయు మని యాజ్ఞాపించి యందు ముఖ్యముగా విదురున కుపదేశింపు మని మఱిమఱి చెప్పెను. ఆహా! ఇంతకంటె నీకుఁగావలసిన దేమి? ఏమహాత్ముని యోగీంద్రులు యోగమార్గముల నతికష్టమునఁ గాంచ గల్గుదురో, యేపవిత్రమూర్తిపావననామాక్షరము లంత్యకాలమున నొకపరి నోటితో నుచ్చరించి మానవులు ముక్తిం జెందుచున్నారో యట్టిభగవంతుఁడు తననిర్యాణసమయమున నీపావననామాక్షరము లుచ్చరించి యున్నాఁడు? నీగుణగణనమును జేసి యున్నాఁడు. నీవంటిభాగ్యసంపన్నుఁడు మఱి లోకమునం దెవ్వఁ డున్నాఁడు? పరమేశ్వరునిపరమానుగ్రహంబునకుఁ బాత్ర మగునీజన్మము సార్థక మైన దని వేఱ చెప్ప వలయునా? నేను నిమిత్తమాత్రుఁడ నై యుపదేశించుటయే కాని నీకుఁ దెలియనియంశము లేమి కలవు? అయినను భగవంతుఁ డుపదేశించినతత్త్వమార్గమును జెప్పెద వినుము.

మైత్రేయుఁడు విదురునకుఁ దత్త్వ ముపదేశించుట.

ఓవిదురా! పరమేశ్వరుఁ డనంతశక్తులు గలవాఁడు. అచంచలుఁడు. అచ్యుతుఁడు. అవికారుఁడు. ఆకాశమువలె

నంతటను వ్యాపించి యున్నవాఁడు. అతఁ డవాప్తసమస్త కాముఁడు, జ్ఞానైకాకారుఁడు. జలము నంటిపెట్టుకొని యున్ననాఁచువలెఁ బరమాత్మ నెల్లకాలము నాశ్రయించుకొని మాయ యనుశక్తి యొకటి కలదు. దానికే ప్రకృతి యనియు నవిద్య యనియు పేళ్ళు గలవు. ఈప్రకృతి నానావిధరూపములుగాఁ బరిణమించు స్వభావము గలది. అది పరమేశ్వరున కాటవస్తువువంటిది. అతఁడు దానినిలోఁబఱచుకొని తత్సహాయమున విలాసార్థమై యీప్రపంచమును సృజించు చున్నాఁడు. అతఁడు సంకల్పించినమాత్రముననే ప్రపంచ ముత్పన్న మగు చున్నది. అతనివికల్పమాత్రముననే యది నశించు చున్నది. ఇట్లతఁడు సర్వదా ప్రకృతి సంబంధము గలవాఁ డయినను దదీయగుణదోషము లావంతయు నతనిఁ జెందవు. వక్రకాష్ఠమును దహించునగ్నికి నాశ్రయమునుబట్టి వక్రత్వము పయికి గానవచ్చు చున్నను నతనికి స్వభావసిద్ధముగా నట్టిదోషము లేదు. జలమందుఁ బ్రతిబింబించిన చంద్రునకు జాంచల్యాదిగుణములు ప్రతీయమానము లగు చున్నను వాస్తవముగా నాకాశగతచంద్రున కట్టివి లేవు. కాష్ఠగతదోషము లగ్నియందును, జలగతదోషములు వాస్తవికచంద్రునందును నారోపితము లగునట్లు మాయాగత గుణములు నిష్కళంకుఁ డగుపరమాత్మయం దారోపింపఁబడు చున్నవి. అవి కేవల మజ్ఞానజన్య మైనవి. సామాన్యులీసంబంధమును గ్రహింప నేరక

భ్రాంతి చెంది సంసారపతితు లై సుఖదుఃఖము లాత్మ కారోపించు చున్నారు. దేహమునే యాత్మనుగా భావించి దేహగతదోషము లాత్మ కారోపించు చున్నారు. ఆత్మ యెప్పుడు నొక్కటియె. ఘటాదిపదార్థములవలన మహా కాశము నానాత్వమును జెందునట్లు పరమాత్మ యస్మదా దిదేహములవలన ననేకత్వము నొందు చున్నాఁడు. ఘటా దిపదార్థములు నశింపఁగానే యాకాశ మంతయు నొకటి యయినవిధమున నస్మదాదిశరీరములు నశింపఁగానే మన యాత్మ లన్నియు నొక్కటి యగు చున్నది. ఉపాధివశమున నిట్టిభేదము గల్గు చున్నది. ఉపాధిగత మైనప్పుడే యాత్మ జీవసంజ్ఞను జెందు చున్నాఁడు. ఆజీవుఁ డజ్ఞానవశమునఁ దనస్వస్వరూపమును మఱచి జరామరణాదిదుఃఖములఁ దన యం దారోపించుకొని సంసారి యగు చున్నాఁడు. ఇట్లు సాంసారి యగుజీవునికి ముక్తియెట్లు గల్గునో వినుము. మాన వుఁడు తనకులాచారధర్మములను వదలక వర్తించుచుఁ దీర్థ యాత్ర లొనరింప వలయును. దానివలన సాధుసందర్శ నము లభించును. దానివలన సాధుజనమైత్రి సంభవించును. ఆమైత్రివలనఁ బాపకార్యపరాఙ్ముఖుఁ డగును. పాపవిము ఖునిచిత్తము క్రమముగా నిష్కళంక మగును. సారవత్తర మగుభూమియందు వలె నిర్మలచిత్తంబున జ్ఞానబీజంబులు మొలిచి వర్ధిల్లును. సుక్షేత్రమందలిసస్యము పెరిగి తృణా దుల నడఁగంటఁ జేయునట్లు నిష్కళంకచిత్తమున జ్ఞాన మం

కురించి క్రమముగా వర్ధిలి తక్కినదోషాదులనెల్ల నడచి వేయును. అట్టిజ్ఞానబలమునఁ బురుషుఁడు ప్రకృతి సంబంధమును దెలిసికొని తజ్జన్యదోషములనెల్లఁ బరిహరించుకొని తననిజరూపమును దెలిసికొన సమర్థుఁ డగు చున్నాఁడు. ఎప్పుడు జీవుఁడు తనరూపము నెఱిఁగి తా ననుభవించు చున్నసుఖదుఃఖాదులు ప్రకృతిజన్యము లని గ్రహించెనో యప్పుడే యతఁడు ముక్తుఁ డగును. కావున ముందుగాఁ బ్రకృతిపురుషవివేక మెఱుఁగ వలయును. అట్లయినచో బరిదృశ్యమానమగుప్రపంచమును, దేహమును బురస్కరించుకొని వచ్చిన పితృమాతృపుత్త్రాదిసంబంధములును, గేవలమజ్ఞానకల్పితము లని తెలిసికొని మానవుఁడు రాగద్వేషాదులవలనఁ గల్గినసుఖాసుఖములను బొరయక నిత్యసంతోషియై ముక్తిఁ జెందును." అని యిట్లు మైత్రేయుండు విదురున కధ్యాత్మతత్త్వమును, నానావిధధర్మములను నానావిధసృష్టివైచిత్ర్యమును, బ్రహ్మాండాదిపరిణామములను వివరించి చెప్పిన విని యతఁ డధికానందము చెంది మైత్రేయునకు నమస్కరించి యతనిగుణగణమును నుతించుచుఁ దన్నుఁ గృతార్థునిగా భావించుకొనియెను. అంతమైత్రేయుండు యథేచ్ఛంజనియె. విదురుండును నిండిన తటాకంబువలె జ్ఞాన పరిపూర్ణత్వమున మిక్కిలిప్రకాశించుచు మిగిలినదివ్యతీర్థములనుగూడ సేవించుకొని రాగద్వేషాదులు లేనివాఁడయినను దనకు జ్యేష్ఠభ్రాతయును బూజ్యుండును పుత్త్రి

శోకపీడితుఁడును, నేత్రవిహీనుఁడును వృద్ధుడును నగుధృతరాష్ట్రునిదుర్దశను మనంబునఁ దలఁచుకొని జాలిపడి జ్ఞానోపదేశంబుచేసి యతని నెట్లయినను సంసారవిముక్తునిఁ జేయవలె నన్నతలంపుతో హస్తినాపురంబున కరిగెను.

పదిమూఁడవప్రకరణము.

భారతయుద్ధము ముగిసెను. పదియెనిమిదక్షౌహిణుల సైన్యమును బదియెనిమిదిదినములలో మడిసెను. పాండవపక్షమున బంచపాండవులును గృష్ణసాత్యకులును మిగిలిరి. కౌరవులందుఁ గృతవర్మకృపాచార్యాశ్వత్థాములు మిగిలిరి. దుర్యోధనాదిపుత్రశతంబును సంహరింపఁబడెను. జరావస్థాపీడితుఁ డగుధృతరాష్ట్రున కంత్యకాలమున మహాఘోరమగుపుత్రశోకదవానలము చుట్టును దరికొనెను. దానిని జల్లార్పుకొన నతనికి శక్యమా? అందుచేత నయ్యంధరాజు ఱెక్కలు విఱిగినగరుడునిచందమున, తేజం బుడిగినదివాకరునితీరున, శోకాతిశయంబున నిస్తేజస్కుం డై పురపురఁ బొక్కుచుండెను. తాను రాజ్యలోభంబునఁ గుమారుని మందలింపక యుపేక్షించినందులకుఁ దగినట్టుగా నాఘోరదుఃఖము సంప్రాప్తించుటచే నతఁడు మిక్కిలిపశ్చాత్తాపపడఁ జొచ్చెను. ఇట్లనవరతము పరితపించుచు నిద్రాహారములు విడిచి యాపొందినదుఃఖంబుచందంబున ధృతరాష్ట్రు

డున్నసమయమున విదురుండు వచ్చి సందర్శించెను. నిస్తేజస్కుఁడయినరాజును జూచి విదురుఁడు నిశ్చేష్టితుఁడయి జ్ఞానపరిపూర్ణుండయ్యును నతనిదురవస్థకు నించుకవగచి యతనిదుఃఖ ముపశాంతి నొందింప నిట్లుపదేశించెను.

ఇట విదురునియుత్తమత్వమును గొంత వర్ణింపవలసియున్నది. లోకములో నుత్తములు తమవారపమార్గమునఁ జరించు చుండఁ జూచి మిగులవగతురు. వగచి వారికిఁ దగువిధములహితోపదేశముఁ జేయుదురు. చేసి యప్పటికిని వారు సన్మార్గగాములు గానిచో మున్ముందు వారికి రాఁగల యాపదలను దెలిపి భయము గొల్పుదురు. మీ రిట్లు వర్తింపక తీఱ దని శాసింతురు. అప్పటికిని వారు తమవర్తనమును దిద్దికొననిచో వా రట్లు చెడి నశించుట దైవసంకల్పిత మని నిశ్చయించి తమప్రయత్నమునుండి మరలుదురు. మఱియు నుత్తములు తమహితోపదేశంబును వినక చెడిపోయినబందుగులను గాంచి జాలిపడుదురు గాని వారామూర్ఖులను గోపింపరు. ద్వేషింపరు. నిందింపరు. విదురుఁడు మొదటనుండియుఁ బాండవవైర మనర్థదాయక మని వలదు, వల దని పలుతెఱంగులఁ జెప్పి బోధించెను. నిదర్శనపూర్వకముగాఁ గుటుంబకలహమువలని నష్టమును వెల్లడించెను. పెక్కునీతుల నుపదేశించెను. కుమారుని బోధించి సంధి కొడఁబడు మని యతండు తనసోదరుని నిర్బంధించెను. అప్పటికి నతఁడు సన్మార్గప్రవిష్టుఁడు కా నందులకుఁ గురు

కులనాశము దైవసంకల్పిత మని నిశ్చయించుకొని దుర్యోధనతిరస్కృతుఁ డయి తీర్థయాత్రాపరుఁ డయి వెడలి పోయెను. అట్లయ్యును దనమాట విననిరాజునందు గోపముంచక యిప్పు డతనికి సంప్రాప్త మయినయాపదకుఁ జాలిపడి వెనుకటివృత్తము నింతైనఁ దడవక యతని నించుకైనను నిందింపక శాంతమనస్కుఁడై తొంటివిధమున నతనికి హితోపదేశ మొనర్పఁ దొడఁగెను. ఇదియేకదా యుత్తమలక్షణము. ఇట్టిమహనీయగుణగరిష్ఠుఁ డగువిదురుఁడు దుఃఖోపశమనార్థము ధృతరాష్ట్రున కిట్లనియె.

ఓమహారాజ ! వృద్ధి హానిని సూచించును. ప్రియ మప్రియముగా మాఱును. పుట్టుక చావును దెలుపును. సంయోగము వియోగమునకుఁ గారణ మగును. ఇట్టివంటి పదార్థముల నైజము. దానిని దప్పింప నెవ్వారికిని సాధ్యంబు గాదు. అసాధ్య మగుదానికి వగవఁ బనిలేదు. యముఁడు శూరుని సంహరించును; భీరుని సంహరించును. మానవుని చాతుర్యము, బుద్ధిబలము దేహబలము, మొదలగునవి చావును దప్పింప లేవు. యుద్ధము చేసినఁ గాని మరణము రా దని తలంపకుము. పుట్టినవారి కెల్లను జావు తప్పదు. కాలము తీఱఁగానే యందఱును మరణింతురు. ఆగడువుకాలము నతిక్రమింప నెవ్వారికిని దరము గాదు. ఇట్టిదానికి నీవింతమనోదుఃఖము నొంద నేల ? ఓమానవేంద్రా! నీకుమారులు యుద్ధము చేసి వీరశయనంబు నొంది యింద్రునకతిథులై స్వర్గం

బున సుఖించుచున్నారు. గొప్పయజ్ఞము లొనరించినవారును, మహాదానము లొనర్చినవారును, విద్యాధికులైనవారును, తపోనియమసంపన్నులును, బొందఁదగినయుత్తమపదములను యుద్ధనిహతు లగువీరవరులుఁగూడఁ బొందుదురని పెద్దలు చెప్పుదురు. అట్లే నీకుమారు లుత్తమపదవి నొంది యుండఁగా విచారింపఁ బని యేమి? ఓసోదరా! ఈసంసారంబున మన కెందఱో తల్లు లయిరి. ఇం కెందఱో తండ్రులు గతించిరి. ఎందఱో సోదరులు మృతిజెందిరి. మఱెందఱో భార్యలు మడిసిరి. మఱెందఱోపుత్త్రులు నశించిరి. ఇట్లు చచ్చినవారిలో నెవ్వరికి దుఃఖింతువో చెప్పుము. యౌవనమును సౌందర్యమును, బ్రాణంబును, పదార్థసంచయములును నిత్యములు గావు. ఆయనిత్యవస్తువులకై వగచుట పండితలక్షణము గాదు. అట్టిండ విజ్ఞానసంపన్నుఁడ వగుచు నీ విందులకు వగచుట న్యాయమా! ఓరాజేంద్రా!

గీ. యౌవనంబును రూపంబు జీవితంబు
ద్రవ్యసంచయములు ననిత్యములు గావె
వీనిహానికి వగ విపశ్చితుఁ డగుట,
పండితులు వగ గూర్తు రె పాండవేంద్ర.

సంతతచింతవలన దుఃఖము దేఱ్కించును. దానివలన యుక్తాయుక్తవివేక మెడలి విహితకృత్యంబులలో నొక్కదానినైనను నొనర్ప సమర్థుండు కాఁడు. కావుననే యార్యులు చింతను దొలఁగించుకొని తజ్జన్య మగుసంతాపమును నడం

చికొందురు. ప్రియవస్తువియోగమువలనను, నప్రియసంభవమువలనను, బరిజ్ఞానరహితు లగునల్పబుద్ధులకు దుఃఖ మొదవునుగాని పండితులకుఁ గాదు.

క. ప్రియవస్తు వెడలుటయు న
ప్రియంబు వాటిల్లుటయుఁ బరిజ్ఞానవిని
ర్ణయహీను లైనయల్పా
శయులకు దుఃఖంబు జేయు జగతీనాథా.

కావునఁ బుత్త్రశోకజనితసంతాపమును జ్ఞానబలంబున నడంచుకొను మని పల్కినవిదురునిఁ గాంచి ధృతరాష్ట్రుం డిట్లనియె. “ఓవిదురా! నీసుభాషితంబులవలన నాదుఃఖంబు కొంతవఱకు డిందు పడియె. ప్రియవస్తువియోగంబునను, నప్రియసంభవంబునను, బండితులు దుఃఖంబు బొరయ రని పల్కితివి. వా రట్లగుటకుఁ గారణం బేదియో తెలియఁ జెప్పు” మనవుడు విదురుం డిట్లనియె. ఓమహీంద్రా! ఈ లోకం బంతయు నిస్సార మనిగ్రహించి పండితులు దానియం దాసక్తు లై యుండరు. అట్లాసక్తులు కానివారికి దుఃఖము లెట్లు గల్గునో యోజింపుము. ఆలోచింపఁ దనశరీరమే తనకెర వైనప్పుడు తక్కినవస్తువులనుగూర్చి వేఱ చెప్పవలయునా? ఇట్లు సకలవస్తువులు ననిత్యము లని గ్రహించి నబుధులకు ప్రియవస్తువియోగమువలన దుఃఖ మెట్లుదయించునో యాలోచింపుము. ఓరాజా! మన మొకయింటిని విడిచి వేఱొకయింటిని బొందినవిధమున, నొకవస్త్రమ్మును, విడిచి వే

యొకవస్త్రమును ధరించుతీరున నాత్మ కర్మాధీన మగునొక శరీరమును విడిచి వేఱొకశరీరము నొందును. ఆశరీర మెప్పుడును నశ్వర మైనదే కాని స్థిర మైనది కాదు. కులాలుండు ఘటమును జేయుట కై మృత్తికను సారె పై నిడును. అట్లిడినప్పుడే యొకవేళ మృత్తిక పగిలిపోవును. లేనిచో నామృత్తికను నేర్పుతోఁ బట్టలేక పోవుటచేఁ గాని, లేక సిద్ధమైనఘటమును బదిలముగా నొకచో నుంచలేకపోవుటచేఁ గాని, పగిలి పో వచ్చును. లేక ఘట మెండఁబెట్టినప్పుడు గాని, యావమం దిడునప్పుడు గాని జనులు వాడుకొనునప్పుడుగాని పగిలిపోయినఁ బోవచ్చును. అట్లే మనశరీరము పిండావస్థయందును, బ్రసూతియందును, బాల్యమందును, యౌవనమందును, కౌమారమునందును, వార్ధకమందును, కర్మానుగుణ మైననాశంబు నొందుట సహజంబు. మనశరీరమునకు నాశంబు నియత మైనను నేయవస్థయందది సంభవించునో నిర్ణయింపలేము. ఓరాజా! నీపుత్త్రాదులు తమతమసుకృతదుష్కృతములను బురస్కరించికొని శరీరంబులు విడిచి యుక్తస్థానంబులను జెంది యుండ వారికై వగవఁ బనియేమి? ప్రాజ్ఞులు వివేకబలంబున సంసారంబు దుఃఖబహుళం బని యెఱింగి తద్రూపగహనమును సులభముగాఁ దరించి శాశ్వతసుఖంబు నొందుదు" రని పలుక ధృతరాష్ట్రుండు విని కొంతయూఱటఁ జెంది విదురునిఁ గాంచి యిట్లనియె. "ఓవిదురా! నీసముచితోక్తులవలన నామనంబు కలంకరహి

త మగు చున్నది. ఈయాపద్దశయందు భవదీయవచనామృతసేచనంబు లేకున్న నాగతి యేమి కావలయునో చెప్పవలయునా? కావున దుఃఖసంతప్త మగునాచిత్తమునకు శాంతి యలవడునట్లు మఱికొంతప్రసంగింపుమా? సంసార మెట్లు దుఃఖబహుళమో, యది యెట్లు గహనతుల్యమో వివరించి నాదుఃఖమును జల్లార్పు మని యడుగ విదురుం డతనికిట్లనియె.

పదినాల్గవప్రకరణము.

జీవుఁడు సంసారదుఃఖబహుళత్వనిరూపణము దెల్పుట.

ఓరాజా! జీవాత్మ మొదట పిండాకారుఁడై తల్లిగర్భంబునఁ బడి యటఁ వర్ధిల్లుచుఁ గాలవశమున సకలావయవములు గలవాఁడయి గర్భనరక మనుభవించును. పిమ్మట నతఁడు ప్రసూతిమారుతమువలన నేలఁ బడును. అట్లు పడి యతఁడు గ్రహభూతాదులచే నానావిధబాధల నొందును. అంత శైశవము గతింప బాల్యావస్థ నొంది చపలత్వమున వర్తించుచు శుద్ధాశుద్ధవస్తువుల నెఱుఁగ జాలక జుగుప్సితకార్యముల నొనర్చుచు, బలువురచేఁ జీవాట్లు దినును. పిమ్మట యౌవన మంకురింపఁగానే జీవి విషయసుఖముల నపేక్షించి యింద్రియవశ్యుఁడై నానానింద్యకార్యము లొనరించుచుఁ బలుకష్టములకు లో నై సర్వదా దుఃఖ మనుభవించు

చుండును. అంతలో వార్ధక్యము పొడసూపును. అప్పు డతఁడు క్రొత్తరూపము నందును. ఇంద్రియపాటవము దఱుగుటచేఁ గన్నులు గానరావు. చెవులు శబ్దమును గ్రహింపనోపవు. శరీరము ముడుతలు వడి దుర్బల మై వడవడ వడంకును. కాలుసేతులు స్వాధీనములు గావు. ఇంతయేల యతఁడు సర్వకార్యములందు నసమర్థుఁ డై వర్తించును. జరాదుఃఖ మొకవంక నతనిఁ బీడించు చుండ భార్యాపుత్త్రాదు లొకవంక నిందించుచు మిక్కిలిసంతాపము గల్గింతురు. అంత నతఁడు విచారంబునకు నానారోగములకును గుఱి యై కాలక్రమమున మృత్యుపాశబద్ధుఁ డై శరీరము విడిచి పరలోకమున కరుగును. కావున జీవి పుట్టినది మొదలు మరణించువఱకుఁ గలసర్వావస్థలయందును దుఃఖమునుమాత్రమే యనుభవించు చున్నాఁడు. ఇట్లుండఁ గొందఱు దుర్మతులు లోభక్రోధాదులకు వశు లై సంసారమునందలిసుఖాభాసము నపేక్షించి యొకరినొకరువంచించుకొనియునిందించుకొనియు, బ్రహరించుకొనియుఁ జచ్చి ధర్మపథంబును దప్పి యమదూతలపా లయి నానావిధదుఃఖముల నందుదురు. కావున సంసారమునందుఁ బ్రాణికి సుఖ మెట్లు గల్గుచున్నదో యోజింపుము. అందువలననే దీనిని దుఃఖబహుళ మని పండితులు వాకొనిరి. కొంద ఱుత్తములు పండితులవలన సంసార తత్త్వమును దెలిసికొని దానియం దాస్థ మాని విమలస్వాంతు లై సన్మార్గంబున వర్తించుచు నిత్యానందస్వరూపు లయ్యెదరు.

ఓసోదరా! ఈయాశమును మనమునఁ బట్టించుకొని యని త్యవస్తువులనుగూర్చి దుఃఖము విడువుము. ఇఁక సంసారము గహనతుల్య మె ట్లయినదో వివరింతును. వినుము.

విదురుఁడు సంసారగహనంబు తెలుపఁ గెతింగించుట.

ఓమహారాజా! అతిసాంద్రంబును దుర్గమంబు నగునొక మహారణ్యము గలదు. ఒకపాంథుఁడు దానఁ బడిపోవు చుం డగా కరితురంగసింహశార్దూలశరభాదు లగుక్రూరమృగంబు లతనికి గోచరించెను. వానిని గాంచి యాబాటసారి మిగు ల భీతుఁడై మార్గాయాసమున వికలాంగుఁడై ధైర్యము వ దలి యెటుబోవను దోఁచక మట్టాడుచుండ నాతనికి దొంగ లగుం పొకటి తారసిల్లెను. అట్టియెడ వానియవస్థ యె ట్లుం డునో యోజింపుము. వానిశరీరము గడగడవడఁకు చుండె ను. అడుగులు తడబడుచుండెను. శరీరము గగుర్పాటు చెం దెను. నోట మాటరాకుండెను. వాని ప్రాణములు మీఁది కెగిరిపోయిన ట్ల య్యెను. వాఁడు నలుదిక్కులు పొడగాంచె ను. తనకు రక్షకస్థల మెక్కడ నైనను లభించు నేమో యు ని వెదకెను. కాని యేమియుఁ బ్రయోజనము లేక పోయె ను. ఏవంకఁ జూచినను నపార మగుమహారణ్యమును మృత్యు దాయకము లగుఘోరమృగములును గ్రూరహృదయు లగు చోరులును మాత్రమే గాన వచ్చు చుండిరి. అందుచే వాఁ డు పిడుగడఁచినట్లు చేష్టలు దక్కి నిలిచి పోయెను. ఆమ హారణ్యమున నెటు చూచినను దటుచుగా నొడ్డినయూరులు

గనఁబడు చుండెను. అంత భయంకరాకార యగునొకయు
విద వచ్చి యతనిని గాఁగిలించుకొనెను. వాఁడందుఁలకు
మఱింత భయము చెందు చుండఁ బంచశిరంబులును, బర్వ
తాకారంబులును నగుమత్తేభంగు లనేకంబులు వచ్చి య
చ్చట సంచరించు చుండెను. తత్ప్రదేశంబున నొక్కకూపం
బు గలదు. అది వల్లీవితానసంవృతం బై నిగూఢం బై
యుండెను. ఆబ్రాహ్మణుఁడు దానినిజం బెఱుంగక పోయి యం
దు గూలి తలక్రిం దై యొక్కబలుతీఁగెను బట్టుకొని వ్రే
లుచుఁ గొమ్మ నంటిపెట్టుకొని యున్నపనసపండువలె నుం
డెను. ఆకూపంబున భయంకరం బగుపన్నగం బొకటి యుం
డెను. అది నాలుక లార్చుచు నతనిఁ గవియు చుండెను. ఆ
నూతిదరి నొకమహావృక్షంబు గలదు. అది శాఖోపశాఖల
వర్ధిల్లి బహుపుష్పమయం బై యుండెను. నానావర్ణంబు లగు
మధుకరంబు లందు భ్రమించుచు మకరంద మాను చుం
డెను. ఈబాటసారి నూతినుండి పై నుండి రాలు చున్నతే
నెబిందువు లాస్వాదించుచు జీనమును నిలువబెట్టుకొను చుం
డెను. ఓరాజా! అట్టివిషమావస్థయం దుండియు నప్పురు
షుండు జీవితేచ్ఛను వదలఁడయ్యెను. వానికిఁ బ్రాణాధార
మగువృక్షము నున్మూలింపఁ దలంపుతో నాఱుతలలును,
బండ్రెండుకాళ్ళును, కృష్ణశబలవర్ణంబును గలమహాగజం బొ
కటి యరుదెంచె. సితాసితంబు లగుమూషికంబు లమ్మహీ
రుహంబున మూలంబును గొఱుకు చుండెను. ఒకవంక భీక

రమ్మృగంబులు వేఱొకవంక దొంగలపిండు మఱియొకవైపున బహుముఖవ్యాళము, నొక్కెడ నయ్యుగ్రకామినియు, మఱియొక్కెడఁ బంచశిరం బగుసామజంబును, భయము గొల్పుచుండినను, నూతిలో నాదారుణదర్వీకరంబు దందడిపెట్టుచుండినను మహాగజంబును మూషికంబులును తనకు నాధార మగువృక్షము నున్మూలింపఁ బాటుపడు చున్ననుఁ దన చిత్తంబు భయాతిరేకమునఁ జిందఱవందఱ లగు చున్ననుఁ నతఁడు జీవితాశ వదలఁ డయ్యెను. ఓమహీశా! సంసారబద్ధుఁ డగువాఁ డీబాటసారివంటివాఁ డని యూహింపుము. సంసారియు నిట్లే పలుబాములఁ గుందు చుండియు జీవితాశను విడువఁడు. ఈయంశమునే చక్కఁగా వివరించెదను. వినుము. ఆదుర్గమారణ్యమే సంసారగహనము. క్రూరమృగంబులును, దొంగలును రోగంబులు. ఆయుగ్రకామినియే జర. ఆపంచశిరస్కంబు లగుగజంబులే యింద్రియంబులు. ఆకూపంబున నున్నసర్పంబే యముఁడు. ఆబాటసారిపట్టుకొని యున్నలతయే జీవితాశ. ఆకూపతీరంబున నున్నమహీరుహంబే యాయువు. ఆమహీరుహమును గూల్పవచ్చుసామజమే సంవత్సరంబు. తదీయశిరంబు లాఱును షడృతువులు. తత్పాదంబులు పండ్రెండును మాసములు. తరుమూలమ్ము గొఱుకవచ్చినసితాసితమూషికంబులు, రాత్రిందివములు. మధుకరంబులే కామంబులు. ఆమధుధారలే కామరసంబులు. అమధుసంచయమే యాయువు. మానవులు దానియం

దాసక్తులై పలుపాట్లు పడుచుందురు. కావున నీసంసారము దుర్గమారణ్యమువలె మహాభయంకర మైనది. దీనిని దరింప సామాన్యుల కలవి కాదు. మఱియు నీసంసారమును జక్రముతోఁ బోల్తురు. చక్రము భ్రమించుచుఁ గ్రిందుమీఁదును, మీఁదుగ్రిందును నగుచందమున సంసారమున వర్తించువార లొకప్పుడు కష్టములు నొంది తదుత్తరక్షణముననే సుఖాభాసము నందుదురు. అట్లే యొకప్పు డున్నతులై వెంటనే యధములయి వర్తింతురు. సామాన్యముగా మానవు లందఱును సంసారపాశబద్ధులై విడువడనేరక క్లేశంబునందలి పుర్వువిధంబున ముక్తిమార్గంబు గానక యందే కుంది నశింతురు; సంసారచక్రపరిభ్రమణమ్మును నిలిపివేయుటకును, సంసారపాశములను ద్రుంచుటకును వివేకవంతులుమాత్రమే సమర్థు లగుదురు. తక్కినవా రట్లు కారు. కావునఁ బుత్త్రశోకమును విడిచి వర్తింపుమన విని ధృతరాష్ట్రుం డిట్లనియె. "ఓవిదురా! నీమన మతినిర్మల మైనది. నీచిత్తవృత్తి మిక్కిలిపవిత్ర మైనది. నీసుగుణములు సుజనవందనీయములు. నీహితవచనములకు మిగులసంతసించితిని. నామానసమునకు ధైర్య మలవడునట్టులింకను సదుపదేశ మొసరింపుము. దుఃఖసాగరమగ్నుండ నగుచు న్నుద్ధరింపు మన పలుకు విని విదురుం డతని కిట్లనియె. "ఓరాజేంద్రా! మన మింద్రియములకు వశవర్తుల మగుదుమేని దుస్తరపంకమును బోలువిషయప్రపంచమునఁ బడి మునుఁగుచుఁ దేలుచు నుందుము. అంత

కాలము క్రమముగా గతింప రోగంబులు జరయు నొకటఁ బ్రిశినాక్రమించి దుర్భరబాధలను గల్గించుచు శరీరపాటవమును, సౌందర్యమును, నశింపఁజేసి దుర్మరణముపాలు గావించును. ఓకారవేంద్రా! మనశరీరము రధమువంటిది. దానికి బలమే సారథి. ఇంద్రియంబులే యశ్వములు. దారుణతర మగుబుద్ధివ్యాపారములే వానికిఁ గళ్ళెపుఁదాళ్లు. వానితో నాగుఱ్ఱములను మరలింపక యథేష్టముగ నవి గొనిపోయి నవిధమునఁ బోయినచో మానవుఁడు సంసారబద్ధుఁ డగును.

"తేరుశరీరము దానికి
సారథి సత్వంబు తురగ-చయ మింద్రియముల్ ।
దారుణతరబుద్ధివ్యా
పారంబులు దనరు ఱనుపపగ్గము లధిపా ।"

ఓరాజా! కావున మానవుఁడు తనవివేకంబు పెంపునఁ నింద్రియాశ్వములను స్వేచ్ఛగాఁ బరువెత్తనీయక లోంగదీసికొని వానిని దనయిష్టముచొప్పునఁ ద్రిప్పుకొనఁగలిగినచో సంసారసంబంధు లగుసకలదుఃఖములును నిరసింప సమర్థుఁ డగును, అట్టిమహానుభావుఁడే యముని కధీనమైనదియు ననేకదుఃఖజనకంబును నగునీశరీరరధమును విమలవివేక మనెడియౌషధబలంబున నవియించి సుఖించును.

కం. యమునియధీనం బిది దుః
ఖము లనేకములు జేయఁగా నోపున్నృపో
త్తమయీరథ మవియింతురు
విమలవివేకౌషధమున వినుమార్యజనుల్.

మఱియు బుద్ధివ్యాపారంబు లనెడిపగ్గములను శీలం బను వెఱవుతో నలవరించి తద్రథవేగం బాహ్య లుడిపికొని జననమరణాదులవలనిభయంబునుజ్జగించి పరమసుఖంబు నొందుదురు. ఓరాజా! నీవును మదీయోపదేశములను మనంబునఁ బట్టించుకొని దుఃఖంబును దొలంగించుకొని శాంతచిత్తముతో యుద్ధంబునఁ గూలినపుత్త్రాదిజ్ఞాతుల కంతఱకును నుత్తరక్రియలు గావింపు మని బోధించెను.

ఆపత్సమయంబున దుఃఖభాజనం బగుమానసమును విమలముగావించి విజ్ఞానబీజంబు లంకురించున ట్లిట్టియుత్తమసదుపదేశమును విదురుఁడు దక్కఁ నింకెవ్వ రట్లుపదేశింపఁగలరు? ఇట్లు జ్ఞానబోధకము లగువాక్యపాశములచేఁ బంకబహుళం బగుసంసారాంధువునుండి ధృతరాష్ట్రు నుద్ధరింపఁ బ్రయత్నించి విదురుఁడు తనవిహితకృత్యమును నెఱవేర్చుకొనియె. కాని పుత్త్రశోకాతురుఁడును మలినమనస్కుఁడునునగు ధృతరాష్ట్రుండు తత్ఫలమంద నేరక విదురుండుతుది పల్కినపుత్త్రపరలోకక్రియావిషయం బగునమ్మాటకు దుఃఖంబు చెంద నప్పుడు వ్యాసుఁ డరుదెంచి దుఃఖోపశమనంబు గావించెను. విదురునియుపదేశంబు లెంతయు వైరాగ్యదాయకంబు లయినను తత్ఫల మంద లేక పోవుటచే ధృతరాష్ట్రుం డందులకుఁ దగినయధికారి కాఁ డని చెప్పవలసియున్నది. అయినను విదురుండు విసువు చెందక జ్ఞానోపదేశమును జేయుచునే యుండెను. ఏమయిన నతఁడు తుదదాక సోదరుని విడిచి యుండ లేదు.

విదురునియాశ్రమవాసము

ధర్మరాజు పట్టాభిషేక మైనపిమ్మట ధృతరాష్ట్రుఁడు పదునైదువత్సరంబులదనుక హస్తిపురియం దుండెను. విదురుఁడు సర్వసంగపరిత్యాగి యయ్యెను జ్ఞానపరిపూర్ణుఁడయ్యెను, పురనివాస మతనిఁ కనవసర మయ్యెను, విదురుఁడు ప్రారబ్ధకర్మమాత్రావశేషుఁ డగుటంజేసి సోదరుని సేవించుచు నచ్చటనే యుండెను. అతఁ డప్పుడు సర్వకాలములందును సోదరుని గొలుచుచు నతనికి హిత ముపదేశించుచునే యుండెను. మఱియు నతఁడు దానధర్మాదులకు వలసినంతధనమును ధర్మరాజుచే నాధృతరాష్ట్రుని కిప్పించి యతనిక సంతసము గొలుపుచుండెను. ఇదియే విదురుని సౌభ్రాత్రమును వెల్లడించుచున్నది.

అనంతరము ధృతరాష్ట్రుఁడు విదురునిహితోపదేశము వలనఁ గ్రమముగా విరక్తుఁ డై, పురంబున నుండ రోసి భార్యాసహితుఁ డై వనంబునకుఁ బోన సమకట్టెను. అప్పుడు విదురుఁడును సంజయుండును గుంతీదేవియు నాదంపతుల ననుసరించి పోయిరి. అటఁ బ్రత్యేకముగ నాశ్రమంబులు గల్పించికొని తపంబు చేయ నారంభించిరి. అందు విదురుఁడు నిశ్చలసమాధినిష్ఠుఁ డై మునీంద్రులు చూచి యచ్చెరు వందునట్లు తపం బొనరింప సాగెను.

ఆశ్రమవాసు లైనధృతరాష్ట్రాదులను జూచి పోవుట కై ధర్మరాజు తగుపరివారంబుతో వచ్చి యచ్చటివారినందఱను జూచి కుశలం బడిగి విదురుఁ డేడి యని యడుగ

వృద్ధరాజ ట్లనియె. కుమారా! మే మందఱమును దపం
బునకు సమర్థులమై యున్నాము. కాని మాలో విదురుఁ
డొనర్చుతపం బత్యద్భుతంబు అతఁడు మమ్ముఁ బాసి
యిచ్చటికి సమీపమునందే యాశ్రమము గల్పించుకొన్నాఁ
డు. అతనితపంబు జూచి మునీంద్రులుగూడ నచ్చెరు వందు
చున్నారు. ఆమహాత్ముఁ డప్పుడప్పుడు జలమును గాలిని
మాత్రమే యాహారముగాఁ గైకొనును. ఒకప్పు డవ్వియు
ను విసర్జించి గాఢనిష్ఠాపరవశుఁడై వర్తించును అతడు
స్వతంత్రుఁడై దైన్యరహితుఁడై శూన్యవిపినమున సంచరించు
చున్నాఁ డని నుడివెను. ధృతరాష్ట్రుఁడు పల్కినవచనము
లే విదురుని యద్వితీయ తపోయోగ నిష్ఠను వెల్లడించు
చున్నవి.

విదురుఁడు యోగబలమున దేహమును విడుచుట.

యుధిష్ఠిరుఁ డందుల కానందించుచు నతని సందర్శించు
తలంపుతో నుండ విదురుఁ డప్పుడే యతని కటఁ బ్రత్యక్షు
మయ్యెను. దిగంబరుండును జటీభూతకేశపాశుండును గాం
తారధూళిమలినాంగుండును నై వచ్చి యాశ్రమవాసులను
గాంచి మగిడి పోవుచుండ ధర్మరాజొక్కరుండును నతని
వెంబడించి చనియె. గుల్మాంతరితుం డగుచు నవ్విదురుండు
పోవంబోవ నప్పాండవాగ్రజుం డెలుఁగెత్తి "ఓవిదురా!
నిలువుము. నిలువుము. నేను ధర్మజుండను, నీసందర్శనార్థం
బు వచ్చితిని. నిలువు"మని ప్రార్థించుచుఁ బరువెత్తఁగా

నవ్విదురుండు వెనుదిరిగి ధర్మజునిఁ బొడఁగాంచి యొక్క వివిక్తప్రదేశంబున నొక్కపాదపంబుచెంత నిలువంబడియెను అంత ధర్మరాజతని సమీపించి కట్టెదుట నిలిచిన నతం డతని నర్ధనిమీలితనేత్రంబులతోఁ జూచి యూరకుండెను. అప్పుడు ధర్మజుఁ డతనిఁ జూచి "ఆర్యా! నేను ధర్మజుఁ డను నాయందు దయయుంచి నన్నుఁ జూడు" మని ప్రార్థించెను. విదురుఁ డప్పలుకులు విని గనుఱెప్ప లొకపరి నెరయించి యతనిని జూచి యుదాత్తయోగబలమును గైకొని కర్మశరీరమును విడిచి తేజోమయరూపంబున ధర్మరాజు శరీరంబునఁ బ్రవేశించె. ఆసమయమున ధర్మరాజు దేహంబు కాంతి బహుళమై మిక్కిలివర్ధిల్లి ప్రకాశింపఁ దొడఁగె. తదనంతర మయ్యుధిష్ఠిరుం డవ్విదురుని నిర్యాణమున కచ్చెరు వందుచుఁ దదీయశరీరంబున కగ్నికార్య మొనర్ప నెంచి యుండ "ఓ ధర్మరాజా! యతీశ్వరుఁ డగు విదురునిశరీరమునకగ్నికార్యం బొనర్పుట తగదు. నీ వాప్రయత్నము మానుము మాను మనెడివాక్కు వినఁబడ నతఁ డాశ్చర్యచకితుండై యటనుండి మరలి తనవారిం జేరి విదురునివింతచర్య వారలకందఱకు నెఱింగించెను.

ధర్మదేవతయపరావతార మగువిదురుండు తనసత్ప్రవర్తనముచేతను సద్గుణగణంబుచేతను జ్ఞానబలంబుచేతను, నీతివిశారదత్వమునందును, సుప్రసిద్ధుఁడై లోకమునకు నిదర్శనభూతుఁడై సర్వజనశ్లాఘాపాత్రుఁడై వర్తించెను.

మహామహుఁ డయినవిదురుఁడు గృహస్థాశ్రమమును గైకొన్నట్లు భారతమునం దెచ్చటను గానరాదు. అతఁడు యావజ్జీవమును బ్రహ్మచర్యనిష్ఠుఁ డై పితృసముఁ డగు సోదరునిఁ గొలిచి వర్తించెను.

సమాప్తము.

